ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-10-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 251, పేజీలు : 10+4 వెల : 6.50

ముగ్గురు ఆర్థిక వేత్తలకు నోబెల్ పురస్కారం 2లో
తెలంగాణకు మరో రూ. 700 కోట్ల పెట్టుబడి 6లో

## రాజకీయ కురువృద్ధుడు



# ములాయం ఇకలేరు

**దీర్ఘ అస్వస్థతతో ఆసుపత్రిలో మృతి**

**రాజకీయ ప్రయోగాలలో ఆరితేరిన దిట్ట.. యుపికి మూడుసార్లు ముఖ్యమంత్రి**

సమాజ్‌వాది పార్టీ అధినేతగా జాతీయ రాజకీయాల్లోనూ కీలక పాత్ర

బడుగువర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన నేత

**లక్నో, అక్టోబరు 10:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ ములాయం సింగ్ యాదవ్ కన్నుమూశారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గురుగావ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో వెంటనే ఆయనను ఐసియూకు తరలించారు. ఆయన ప్రాణాలను నిలపడానికి డాక్టర్లుశాయశక్తులా ప్రయత్నించారు. అత్యాధునిక వైద్య సేవలను అందించారు అయినప్పటికీ ఫలితం లేకపోయింది. సోమవారం ఉదయం ఆయన కన్నుమూశారు. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ములాయం సింగ్ యాదవ్. దీన్ని గమనించిన డాక్టర్లు హుటాహుటిన ఐసియూ నంబర్ 5కి తరలించారు. ఆంకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ నితిన్ సూద్, డాక్టర్ సుశీల కతారియా పర్యవేక్షణలో చికిత్స అందించారు. ములాయం సింగ్ యాదవ్‌ను ఐసియూలోకి తరలించినట్లు సమాచారం అందిన వెంటనే కుమారుడు, మాజీ ముఖ్యమంత్రి అఃలేష్ యాదవ్, కోడలు డింపుల్ యాదవ్, తమ్ముడు శివపాల్‌సింగ్ యాదవ్ హుటాహుటిన మేదాంత ఆసుపత్రికి చేరుకున్నారు. ములాయం సింగ్ యాదవ్‌కు ఇద్దరుభార్యలు.వారిద్దరూ మరణించారు. ≫2

# లిక్కర్ స్కాంలో అభిషేక్ అరెస్టు

**మూడు రోజుల సిబిఐ కస్టడీకి అప్పగింత**

**ప్రేం సాగర్‌రావు, శ్రీనివాసరావులకు ఇడి తాఖీదులు**

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** సంచలనం రేపిన దేశ రాజధాని ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి రాష్ట్రంలో పలువురు రాజకీయ నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగిన బోయిన్‌పల్లి అభిషేక్ రావు అలియాస్ అభిషేక్ రావును ఢిల్లీ సిబిఐ విభాగం సోమవారం అరెస్టు చేసింది. ఈ స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ఇప్పటికే అభిషేక్ రావును పలుమార్లు విచారించడం తెలిసిందే. తాజాగా అభిషేక్ రావు ఖాతాలో జమా అయిన 3.80 కోట్ల రూపాయల డబ్బుల విషయమై సిబిఐ అధికారులు ఆయన్ను సోమవారం ఉదయం హైదరాబాద్‌లో విచారించగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో వెంటనే అరె స్టు చేసి నేరుగా ఢిల్లీకి తీసుకెళ్లి అక్కడి సిబిఐ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం 3.80 కోట్ల రూపాయల డబ్బుల విషయంలో మరింతగా విచారించేందుకు ఆయన్ను మూడు రోజుల కస్టడీకి ఇవ్వాలని సిబిఐ అధికారులు కోర్టునుకోరగా న్యాయస్థానం అందుకు అంగీకరించింది. దీని తరువాత అభిషేక్ రావును ఢిల్లీ సిబిఐ అధికారులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించసాగారు. కాగా అంతకు ముందు సిబిఐ అధికారుల విచారణలో అభిషేక్ రావు పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు సమాచారం. తన ఖాతాలో జమాఅయిన 3.80కోట్ల రూపాయల నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని సిబిఐ అధికారులు ప్రశ్నించగా ఈ కేసులో ఇప్పటికే ఈడీ అధికారులు అరెస్టు చేసిన ఢిల్లీకి చెందిన బడా వ్యాపారి సమీర్ మహేంద్రు అనే మరో వ్యాపారి నుంచి అప్పుగా తీసుకున్నానని చెప్పినట్లు తెలిసింది. అయితే ఈ దీనికి సంబంధించి సరైన పత్రాలు కానీ ఆధారాలు కానీ అభిషేక్‌రావు సిబిఐకి చూపలేకపోయారు. సమీర్ మహేంద్రు ఇచ్చినట్లు చెబుతున్న 3.80 కోట్ల రూపాయలను అభిషేక్‌రావు తెలంగాణలోని పలుచోట్ల పలు వ్యాపారాలలో పెట్టుబడులుగా పెట్టినట్లు సిబిఐ గుర్తించింది. దీనికి సంబంధించిన వివరాలను కూడా సిబిఐ సేకరించిందని సమాచారం. ఇదిలావుండగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో దక్షిణాది రాష్ట్రాల తరపున ≫2



## ధనబలం, జనబలం మధ్యనే

# 'ఉప' పోరు

**మునుగోడు పార్టీ నేతలతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్**

**రాజగోపాల్ ఓ అట్టర్‌ఫ్లాప్ ఎమ్మెల్యే**

**కాంట్రాక్టుల కోసమే ఈ ఎన్నిక తెచ్చాడు: మంత్రి కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్10:** మునుగోడు ప్రజల ఆత్మగౌరవానికి, బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అహంకారానికి మధ్య జరుగుతున్న ఉప ఎన్నిక ఇది అని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. వేల కోట్ల రూపాయల అక్రమ కాంట్రాక్టులతో సంపాదించిన దనభలంతో జనాలను పట్టించుకోకుండా ఇన్నాళ్లుగా నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేసిన వ్యక్తి ఈరోజు ఉపఎన్నికలు తీసుకోచ్చారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున మునుగోడులో ప్రచారానికి వెళ్లిన నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి సోమవారంనాడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కాంట్రాక్టులతో రాజగోపాల్‌రెడ్డి సంపాదించిన ధన బలంకి, మునుగోడు ప్రజల జనబలంకి మధ్యనే పోటీ జరుగుతుందన్నారు. కాంట్రాక్టుల కోసం నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వ్యక్తి రాజగోపాల్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఒక అట్టర్ ఫ్లాప్ ఎమ్మెల్యే అని చెప్పారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి హామీలు,ప్రలోభాలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యాడని తెలిపారు. బిజెపికి రాజగోపాల్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు మునుగోడు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కేవలం రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టుల కోసం వచ్చిన ఎన్నిక ఇది అని, కేవలం ఒక వ్యక్తి ధన దాహం వలన వచ్చిన ఎన్నికని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మంత్రి కెటిఆర్ సూచించారు. ఈ నాలుగు ఏళ్ల కాలంలో తాను ప్రాతినిథ్యం వహిస్తున్న మునుగోడు నియోజకవర్గాన్ని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఆయన ఒక అట్టర్ ఫ్లాప్ ఎమ్మెల్యే అని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధిని ప్రజల కష్ట సుఖాలను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం తన కాంట్రాక్టుల గురించి మాత్రమే ఆలోచించే ఫక్తు రాజకీయ వ్యాపారి ≫2



## రాజస్థాన్‌లో ఘోర

# రోడ్డు ప్రమాదం

**తెలంగాణ సిఐడి చీఫ్ గోవింద్‌సింగ్‌కు గాయాలు**

**భార్య షీలాసింగ్ మృతి**

**తీవ్రంగా గాయపడిన డ్రైవర్**

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** రాజస్థాన్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో రాష్ట్ర సిఐడి విభాగం అధిపతి గోవింద్ సింగ్‌సతీమణి షీలాసింగ్ మరణించారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో గోవింద్‌సింగ్ ఆయన సతీమణి ప్రయాణిస్తున్న కారు బోల్తా పడింది. జైసల్మేర్ ≫2

## మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్

# నాగేశ్వరరావు డిస్మిస్

**నిందితుని భార్యపై అత్యాచారం చేసిన కేసు**

**సిటీ పోలీసు విభాగంలో 10 నెలల్లో 81 మంది బర్తరఫ్**



**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** వివాహితను తుపాకితో బెదిరించి అత్యాచారానికి పాల్పడడంతో పాటు ఆమెతో సహా భర్తను కిడ్నాప్ చేసిన కేసులో నిందితుడుగా వున్న మారెడ్‌పల్లి మాజీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావును పోలీసు ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశారు. ఈ మేరకు సిటీ కొత్వాల్ ఆనంద్ సోమవారం ఆదేశాలు జారీ చే శారు. దీంతో పాటు గడచిన పది నెలల వ్యవధిలో సిటీ పోలీసు విభాగంలో యూనీఫాం సిబ్బంది, నాన్ యూనీఫాం సిబ్బంది 81 మందిని వివిధ కారణాలతో ఉద్యోగాల నుంచి భర్తరప్ చేశారు. మారెడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన కోరట్ల నాగేశ్వరరావు అత్యాచారం కేసు గురించి అందరికి తెలిసిందే. గత జూలై నెలలో వనస్థలిపురంలో వుంటున్న ఓ వివాహిత ను తుపాకితో బెదిరించి అత్యాచారం చేసినట్లు స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదవడం విదితమే. అత్యాచారం తరువాత బాధిత మహిళను, ఆమె భర్తను తన కారులోనే కిడ్నాప్ చేసి తీసుకువెళుతుండగా పహాడి షరీఫ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ కారు ప్రమాదానికి గురవడం సంచలనం రేపింది. దీని తరువాత బాధిత మహిళ, ఆ మె భర్త తప్పించుకుని వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగుచూసింది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన వనస్థలిపురం పోలీసులు ఆ సమయంలో మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా వున్న నాగేశ్వరరావును విచారణ నిమిత్తం పిలవగా అప్పటికే ఆయన సాక్ష్యాలను నాశనం చేసినట్లు తేలింది. దీని తరువాత వన స్థలిపురం పోలీసులు నాగేశ్వరరావును అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసులో రెండునెలలకుపైగా జైల్లో వున్ననాగేశ్వరరావు ఇటీవలే బెయిలుపై విడుదల య్యారు. కాగా నాగేశ్వరరావు వ్యవహారాన్ని సిటీ కొత్వాల్ ఆనంద్ తీవ్రంగా పరిగణించారు. క్రమశిక్షణ కలిగిన పోలీసు శాఖలో ఇన్‌స్పెక్టర్ హోదాలో వున్న నాగేశ్వరరావు ఒక ≫7



# ములాయం ఇకలేరు



ములాయం సింగ్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న యుపి సిఎం యోగి తదితరులు

>> 2003లో ఆయన మొదటి భార్య మాలతీ దేవి కన్నుమూశారు. ఆ తర్వాత సాధన గుప్తాను వివాహనం చేసుకున్నారు. ఈ యేడాది జులైలో ఆమె తుదిశ్వాస విడిచారు. కాలేయ వ్యాధితో బాధపడిన సాధన గుప్తా ఇదే మేదాంత ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. కాగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌కు మూడుసార్లు ములాయం సింగ్ యాదవ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1989, 1993, 2003లో ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు. కేంద్రమంత్రిగా వేర్వేరు శాఖలకు ప్రాతినిథ్యాన్ని వహించారు. కుమారుడు అఃలేష్ యాదవ్ పూర్తిస్థాయిలో క్రియాశీలక రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత, ఆయన దూరమయ్యారు. అదే సమయంలో వయస్సు మీదపడడం, అనార్యోగం చుట్టుముట్టడంతో పూర్తిస్థాయిలో రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ములాయం సింగ్ మృతిపట్ల దేశవ్యాప్తంగా సంతాపాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. ములాయం సింగ్ యాదవ్‌తో వేర్వేరు సందర్భాల్లో కలిసి దిగిన కొన్ని పాత ఫొటోలను ప్రధాని మోడీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆయనతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే అమిత్ సా, గురుగావ్ మేదాంత ఆసుపత్రికి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కెసిఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అఃలేష్ యాదవ్, ఇతర కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రముఖ సోషలిస్టు నాయకుడు రామ్ మనోహర్ లోహియా, స్వాతంత్ర్య సమరయోధులు రాజ్ నారాయణ్ వంటి నేతల స్ఫూర్తితో ములాయం సింగ్ రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేశారని కెసిఆర్ అన్నారు.



ములాయం పార్థివ దేహాన్ని అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం



# రష్యా క్షిపణి దాడులతో దద్దరిల్లిన ఉక్రెయిన్

## కీలక నగరాలపై నిరంతర దాడులకు పుతిన్ ప్లాన్

## ఒకేసారి 75 క్షిపణులను ప్రయోగించిన రష్యాసైన్యం

**క్యీవ్, అక్టోబరు 10:** రష్యా, క్రిమియాలను కలిపే కీలకమైన వంతెనను ఉక్రెయిన్ పేల్చివేసిందన్న అక్కసుతో రష్యా ఏకకాలంలో భారీ క్షిపణులతో ఉక్రెయిన్ నగరాలపై దాడులు చేసింది. సుమారు 75కిపైగా క్షిపణులను సోమవారం ఉదయమే ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ వెల్లడించారు. క్యీవ్‌నగరాన్ని ఉదయం 8.15 గంటలకల్లా చుట్టుముట్టాయి. పేలుళ్లజరిగిన ప్రాంతానికి అనేక అంబులెన్సులు దూసుకుపోవడం కనిపించింది. ఉదయాన్నే కనీసం ఐదుసార్లు పేలుళ్ల జరిగాయని ఉక్రెయిన్‌ప్రకటించింది. షెవెచిన్‌కీవ్‌స్కీ జిల్లాలోనే ఈపేలుళ్ల ఎక్కువ సంభవించాయి. క్యీవ్‌రాజధాని నగరానికి ఈప్రాంతం ఎంతో కీలకమైనదని మేయర్ విటాలి క్లిట్చ్‌కోవ్ తెలిపారు. ఉక్రెయిన్ ప్రధాన నగరాలపౌరులందరూ షెల్టర్లలోకి వెళ్లిపోవాలని అధ్యక్షభవనం పిలుపునిచ్చింది. రష్యా దాడులు ప్రధానంగా ఉక్రెయిన్ ఇంధనవనరులను టార్గెట్‌చేసిందని జెలెన్‌స్కీ వెల్లడించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నట్లు కనిపించింది. జూఐన్26వ తేదీ రష్యా క్యీవ్‌నగరంపై దాడులుచేసింది. రష్యా క్రిమియాలను కలిపే వంతెనను పేల్చివేయడంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ ఈ ఘాతుక చర్య ఉక్రెయిన్ సీక్రెట్ సర్వీసుల విభాగమే చేసిందని ఆరోపించారు. క్రిమియా వంతెనపై బాంబులు ఈ సీక్రెట్ ఏజెంట్లపనులేనని పేర్కొన్నారు. ఈ వంతెనపేల్చివేతపై విచారణకమిటీని ఏర్పాటుచేసామని బాంబులు ఎవరువేసిందన్నది త్వరలోనే తేలుతుందని చెప్పారు. అలాగే మరింత ఉధృతంగా దాడులుచేసేందుకువీలుగా పుతిన్ భద్రతా మండలిని సైతం సమావేశపరిచారు. రష్యా భద్రతా మండలి శాశ్వత సభ్యులతో పుతిన్ మంగళవారం సమావేశం నిర్వహిస్తారని క్రెమ్లిన్‌ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. ఈ వంతెన పేల్చివేతకు ఉక్రెయిన్ అధ్యక్షుడు కానీ, అధికారులు కాని బాధ్యతవహిస్తూ ప్రకటనలుచేయలేదు. రెండురోజుల తర్వాత కొంతమేర రోడ్డు, రైలు ట్రాఫిక్‌ను పునరుద్ధరించామని, క్రిమియాపై దాడిచేసి 2014లోనే రష్యా ఆక్రమించుకున్న తర్వాత మొదటిసారిఈ కీలక వంతెనను పేల్చివేసారు. 19 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెన ఆక్రమించుకున్న క్రిమియాకు, రష్యాకు కీలకంగా ఉంటుంది. సోమవారం దాడులపై జెలెన్‌స్కీ స్పందించారు. బహుళ దాడులద్వారా అనేకమందిని పొట్టనపెట్టుకున్నారని, కొన్ని నెలల తర్వాత మొదటిసారి రాజధానినగరంపై రష్యా విరుచుకుపడిందని ఉక్రెయిన్ వాసులు పేర్కొంటున్నారు. వైమానిక దాడులు మారుమోగాయి. కొంతమంది చనిపోగా మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఉక్రెయిన్‌ను భూమండలంనుంచే చెరిపేసేందుకు రష్యాకుట్రలుచేస్తోందని పలువురు ఆరోపించారు. ముందురోజు జరిగిన



రష్యా క్షిపణి దాడిలో సుమారు 89 మందివరకూ తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలో 11 మంద ఇచిన్నారులు కూడా ఉన్నారని జెలెన్‌స్కీ కార్యాలయం ప్రకటించింది. సరిహద్దు భద్రతకోసం నియమించిన రష్యా ఎఫ్‌బిఎస్‌ఒక ప్రకటన విడుదలచేస్తూ ఉక్రెయిన్‌వైపునుంచే అనేకసార్లు దాడులు జరిగాయని, రష్యా సరిహద్దుప్రాంతం ఈ దాడుల తర్వాత రష్యాపరిధిలో మరింతపెరిగిందని అన్నారు. వందకుపైగా ఆయుధ దాడులు పశ్చిమ సరిహద్దుప్రాంతాలే లక్ష్యంగా జరిగాయని పేర్కొన్నారు. బెల్‌గోరోడ్, బ్రైయాన్స్క్, కుర్స్క్ ప్రాంతాల్లో నివాసభవనాలతోపాటు ప్రభుత్వ భవనాలపైనా దాడులు లెక్కకుమించిన సంఖ్యలోజరిగాయని తేల్చారు.

## వారం - వర్జ్యం

**11-10-2022 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
విదియ రా.12-53; అశ్విని సా.04-54
వర్జ్యం మ.12-51 ల 2-28
తిరిగి వర్జ్యం తె.2-48 ల 04-27
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా ఉండండి. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**వృషభం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి.

**మిథునం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రయాణ సూచన.

**కర్కాటకం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. చర్చలు వాయిదా.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**తుల:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృశ్చికం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**ధనుస్సు:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. సాహస నిర్ణయాలు అమలు.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. వాహన యోగం.

**కుంభం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగులకు బాధ్యతలు అదనం.

**మీనం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ఎదురు చూస్తున్న ఉద్యోగం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:10/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 338273
2nd Prize Rs.7000/- 34667
3rd Prize Rs.3500/-
07104 09621 16449 17158 18509
20400 22173 60482 62880 78083
4th Prize Rs.200/-
0864 1953 2055 2200 2764 2916 6184
6206 7657 9535
5th Prize Rs.100/-
0148 2370 2546 2688 3912 4009 4216
6353 7453 8656
6th Prize Rs.50/-
0147 1749 3162 4961 6561 8661 9438
0194 1860 3488 4963 6815 8721 9526
0204 1863 3596 5101 6916 8741 9559
0280 1888 3597 5118 7015 8937 9602
0469 2080 3651 5130 7068 8956 9730
0702 2223 3778 5163 7172 9052 9741
0760 2335 3924 5222 7200 9093 9749
0791 2443 4048 5660 7437 9151 9752
0854 2473 4062 5781 7475 9167 9776
0998 2617 4073 6059 7801 9225 9847
1124 2636 4186 6128 8067 9235
1348 2698 4426 6157 8072 9237
1546 2806 4447 6307 8304 9369
1582 2816 4576 6321 8525 9371
1646 2908 4769 6418 8630 9380

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 921759
2nd Prize Rs.7000/- 48132
3rd Prize Rs.3500/-
31665 51394 52290 56682 77133
86729 88896 90904 96474 98865
4th Prize Rs.200/-
0223 0424 2563 3191 3262 5339 7846
8513 9482 9991
5th Prize Rs.100/-
0599 1902 4757 5028 5935 5963 7097
7251 8036 9145
6th Prize Rs.50/-
0134 1551 2972 4556 5680 7129 8965
0191 1581 3034 4561 5739 7195 8994
0264 1782 3039 4615 5762 7348 9055
0357 2163 3137 4799 6006 7395 9154
0386 2194 3177 4803 6211 7713 9324
0416 2266 3537 4886 6269 8047 9340
0451 2332 3704 4943 6320 8111 9354
0454 2371 3742 5066 6419 8195 9421
0581 2378 3743 5267 6436 8224 9566
0652 2381 3811 5299 6702 8264 9690
0714 2393 3839 5410 6758 8309
0959 2598 3960 5415 6917 8398
1098 2693 4071 5454 6938 8512
1120 2733 4228 5553 6970 8543
1489 2945 4517 5646 7051 8955

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:10/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 782346
2nd Prize Rs.7000/- 15847
3rd Prize Rs.3500/-
00714 15929 23820 30839 36191
45305 48629 69374 69506 81444
4th Prize Rs.200/-
0300 1425 2337 3643 4360 4742 4901
5272 6628 8223
5th Prize Rs.100/-
1211 1259 1804 3989 4166 4895 5864
8394 8910 9386
6th Prize Rs.50/-
0125 1191 2520 4134 5774 7525 8888
0212 1326 2530 4254 5778 7763 9584
0229 1362 2948 4347 5784 7885 9625
0319 1535 2954 4513 5810 7892 9695
0347 1574 2960 4644 5835 7926 9752
0480 1726 3097 4700 6019 7990 9756
0556 1842 3173 4865 6208 8212 9815
0639 1969 3408 4889 6209 8215 9823
0658 1972 3518 5138 6362 8291 9844
0661 2096 3591 5375 6384 8464 9982
0726 2142 3620 5399 6815 8577
0874 2248 3670 5673 6848 8617
0881 2399 3912 5702 7185 8663
0931 2474 3937 5710 7214 8667
1006 2492 3982 5745 7312 8846

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 943825
2nd Prize Rs.7000/- 26478
3rd Prize Rs.3500/-
02473 16458 21413 31469 52134
59051 70121 87212 89042 93645
4th Prize Rs.200/-
0303 0464 1884 3330 5544 6187 6235
8382 9897 9991
5th Prize Rs.100/-
0176 1192 3073 3987 6106 6609 6862
7090 8028 8686
6th Prize Rs.50/-
0026 1467 3012 4514 5763 7126 8777
0065 1640 3022 4539 5930 7166 8987
0196 1647 3177 4679 5973 7250 8992
0231 1665 3485 4700 5982 7389 9253
0366 1917 3546 4710 6108 7808 9313
0717 1979 3689 4803 6109 7835 9385
0736 1995 3704 5021 6220 7880 9466
0766 2037 3801 5157 6368 7883 9725
0862 2139 3958 5244 6584 8000 9761
0869 2534 3997 5263 6606 8154 9936
0960 2626 4075 5305 6809 8240
0999 2724 4103 5320 6812 8270
1319 2883 4160 5460 6877 8328
1323 2899 4398 5689 7087 8508
1344 2974 4403 5738 7123 8516

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:10/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 813194
2nd Prize Rs.7000/- 93397
3rd Prize Rs.3500/-
04533 20200 38728 48585 58681
62854 72523 76464 97725 98161
4th Prize Rs.200/-
1878 2866 3110 4211 6417 7071 7185
7403 8008 8584
5th Prize Rs.100/-
0328 1043 1761 2260 2975 4646 6900
6923 6957 7740
6th Prize Rs.50/-
0028 1452 3228 4128 6079 7111 8593
0037 1681 3278 4254 6146 7286 8742
0312 1697 3355 4428 6167 7306 8798
0319 1734 3369 4429 6175 7505 8990
0391 1860 3398 4430 6246 7544 9052
0552 1927 3423 4443 6347 7608 9349
0631 2135 3427 4909 6404 7633 9420
0660 2146 3460 4916 6430 7658 9764
0784 2207 3606 4942 6497 7786 9850
1007 2557 3637 5241 6713 7954 9864
1092 2859 3669 5425 6886 8163
1126 2940 3828 5502 6972 8190
1241 3022 3836 5665 7041 8299
1259 3082 3892 5686 7047 8358
1392 3216 4094 5933 7087 8456

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 578147
2nd Prize Rs.7000/- 47334
3rd Prize Rs.3500/-
01626 13929 23023 31153 40033
40960 43176 90586 94249 96561
4th Prize Rs.200/-
0714 1291 1896 2391 3896 4132 7183
7747 8887 9281
5th Prize Rs.100/-
1201 1471 1813 3413 6857 6981 7262
7895 8611 9143
6th Prize Rs.50/-
0243 1914 3588 5313 6374 7347 8607
0248 1955 3631 5634 6508 7443 8814
0439 2149 3870 5769 6535 7501 9005
0530 2341 3907 5797 6584 7530 9049
0544 2447 4193 5800 6641 7604 9058
0778 2481 4194 5832 6643 7687 9114
1089 2636 4302 5835 6769 7759 9224
1366 2679 4335 5883 6795 7940 9302
1428 2707 4451 5944 6853 8035 9368
1447 2874 4535 6028 6896 8168 9694
1596 3028 4620 6029 7077 8292
1603 3169 4695 6146 7108 8333
1664 3201 4808 6219 7145 8438
1823 3206 4953 6301 7224 8575
1872 3447 5162 6336 7267 8599

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:10/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 245148
2nd Prize Rs.7000/- 69818
3rd Prize Rs.3500/-
00086 07708 27568 37850 38143
41769 67603 77651 78092 89786
4th Prize Rs.200/-
1403 1439 2277 4004 4161 4192 6004
8168 9220 9553
5th Prize Rs.100/-
0644 2919 4838 5200 5621 5735 7444
8567 8761 8938
6th Prize Rs.50/-
0054 1323 2743 3795 5436 6879 9413
0069 1610 2761 4038 5552 6891 9490
0073 1667 2903 4103 5573 6986 9639
0172 1696 2987 4244 5667 7090 9694
0243 2029 3017 4363 5732 7432 9735
0244 2131 3026 4374 5759 7726 9809
0361 2133 3039 4377 5978 7953 9822
0441 2145 3115 4398 6151 8201 9847
0753 2148 3205 4428 6464 8212 9888
0764 2253 3408 4672 6470 8337 9889
0978 2263 3509 4899 6577 8511
1200 2370 3620 5063 6733 8681
1234 2436 3638 5238 6798 8815
1286 2521 3734 5398 6830 9046
1301 2592 3756 5410 6877 9167

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 414903
2nd Prize Rs.7000/- 42541
3rd Prize Rs.3500/-
03841 27186 29909 30206 50297
50609 62352 63043 64885 84066
4th Prize Rs.200/-
0171 1266 3528 4013 4092 4923 5326
6098 6233 8993
5th Prize Rs.100/-
1712 3646 3729 5032 5173 5304 6300
6816 9142 9567
6th Prize Rs.50/-
0340 2007 3511 4741 6062 8001 9333
0418 2010 3703 4752 6063 8070 9383
0514 2141 3767 4833 6157 8149 9464
0565 2314 3877 4921 6172 8355 9667
0683 2574 3887 4933 6214 8416 9694
0718 2575 3894 5103 6800 8462 9710
0787 2619 3899 5223 7107 8486 9767
0845 2777 3929 5226 7408 8556 9826
0893 2985 4267 5588 7427 8569 9841
0942 3025 4375 5661 7478 8808 9938
1214 3064 4379 5681 7481 8896
1288 3092 4475 5718 7719 8943
1570 3104 4677 5761 7790 9026
1763 3264 4690 5949 7952 9038
1929 3421 4734 5987 7985 9207

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:10/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 434578
2nd Prize Rs.7000/- 32215
3rd Prize Rs.3500/-
33562 42792 44134 46674 55758
63724 71132 85708 87815 91031
4th Prize Rs.200/-
0811 1013 2547 3364 4049 5308 6134
6776 8788 9174
5th Prize Rs.100/-
0132 2031 4001 4533 4687 5739 6955
7643 9126 9368
6th Prize Rs.50/-
0589 2459 4390 5374 6603 7796 8970
0598 2551 4391 5571 6653 7820 8990
0657 2662 4513 5583 6948 7904 9028
0790 2693 4516 5693 6979 8084 9259
1191 2713 4643 5832 6996 8146 9395
1372 3023 4732 5988 7135 8147 9602
1404 3203 4857 6029 7177 8251 9703
1442 3217 4866 6163 7323 8265 9794
1453 3670 4881 6174 7367 8337 9859
1788 3851 4983 6295 7465 8440 9939
1845 3928 4998 6320 7588 8521
1905 3985 5072 6340 7651 8641
2032 4140 5142 6359 7658 8772
2347 4290 5249 6372 7660 8833
2444 4301 5357 6394 7744 8881

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 375211
2nd Prize Rs.7000/- 85831
3rd Prize Rs.3500/-
10363 27525 49323 49403 50823
59112 62026 66254 69182 89437
4th Prize Rs.200/-
1960 1962 2653 2953 3118 6764 7106
7175 7610 9347
5th Prize Rs.100/-
1041 2450 5289 5883 6897 7900 8244
8390 9014 9873
6th Prize Rs.50/-
0025 1257 2936 4062 5452 6846 8589
0098 1614 2959 4070 5571 6877 8776
0160 1787 2981 4082 5573 6926 8979
0245 1815 3019 4137 5661 7010 8990
0266 1970 3124 4337 5715 7082 9061
0314 2073 3142 4720 5810 7159 9353
0360 2099 3230 4724 5892 7165 9464
0396 2208 3235 4747 6111 7169 9522
0598 2421 3493 4816 6186 7303 9802
0618 2560 3519 4888 6453 7552 9836
0748 2689 3667 4951 6557 7588
1054 2732 3752 5002 6604 7790
1188 2789 3819 5208 6670 8384
1198 2906 3826 5212 6671 8486
1219 2910 3891 5306 6729 8491

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:10/10/22

DAY - SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 948994
2nd Prize Rs.7000/- 72147
3rd Prize Rs.3500/-
15242 26510 37416 48737 59113
59259 61422 72626 83233 94739
4th Prize Rs.200/-
1981 2478 3811 3903 4674 6180 7309
7919 8149 9227
5th Prize Rs.100/-
0960 1870 2981 3190 4726 5787 6210
6757 8645 9693
6th Prize Rs.50/-
0028 1174 2284 3558 5136 6792 8240
0048 1259 2505 3574 5146 6974 8309
0073 1292 2526 3646 5178 7009 8342
0107 1347 2641 3657 5337 7077 8842
0123 1476 2683 3819 5416 7079 8857
0222 1499 2927 4000 5547 7208 8936
0223 1530 3012 4140 5603 7234 9117
0286 1629 3175 4234 5741 7493 9206
0341 1798 3221 4485 5916 7530 9214
0421 1799 3252 4547 6088 7726 9515
0429 2035 3276 4690 6102 7762
0489 2054 3289 4846 6347 7922
0564 2221 3296 4890 6489 7945
0665 2223 3398 4892 6637 8122
0904 2240 3520 5114 6643 8231

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 558911
2nd Prize Rs.7000/- 71807
3rd Prize Rs.3500/-
14907 25586 36865 47230 58553
58765 69607 71354 82273 93108
4th Prize Rs.200/-
0510 2400 2415 6075 6892 8334 8343
9133 9216 9282
5th Prize Rs.100/-
1659 2125 3818 6474 7260 7958 8630
8634 8848 9814
6th Prize Rs.50/-
0243 2229 3229 4680 5752 6822 8095
0430 2537 3519 4887 5765 6852 8456
0568 2560 3767 4912 5863 6862 8488
0616 2720 3825 4917 6007 7080 8495
0883 2757 3881 4939 6122 7234 8951
0911 2801 3920 5115 6194 7253 9220
1026 2820 3993 5117 6210 7462 9300
1035 2912 4286 5195 6368 7474 9339
1479 2940 4438 5223 6476 7671 9669
1576 3034 4446 5348 6586 7732 9889
1589 3075 4497 5486 6640 7740
1703 3088 4620 5508 6701 7823
1795 3102 4633 5579 6736 7854
1903 3164 4656 5616 6756 7867
2136 3173 4669 5750 6818 8031



# ఎకనమిక్స్‌లో ముగ్గురికి నోబెల్

## ఆర్థిక సంక్షోభాలపై పరిశోధనలకు అత్యున్నత పురస్కారం

**స్టాక్‌హోం:** ఆర్థికశాస్త్రంలో ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతికి ముగ్గురిని ఎంపిక చేశారు. బ్యాంకులు, ఆర్థిక సంక్షోభాలపై పరిశోధనలకుగాను ప్రముఖ ఆర్థికవేత్తలు బెన్ షాలోమ్ బెర్నాంకే (అమెరికా), డగ్లస్ డబ్ల్యూ డైమండ్ (అమెరికా), ఫిలిప్ హెచ్.డైబ్‌విగ్ (అమెరికా)లను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ సోమవారం ప్రకటించింది. ఈ ముగ్గురు ఆర్థికవేత్తలు ఆర్థిక వ్యవస్థలపై, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభాల సమయంలో బ్యాంకుల పాత్రపై కీలక పరిశోధనలు జరిపారు. బ్యాంకుల పతనాన్ని నివారించడం ఎందుకు ముఖ్యం..? అనేది వారి పరిశోధనల్లో ప్రధానాంశం. బ్యాంకులు చేయాల్సిందేమిటి.? ఆర్థిక సంక్షోభాల ప్రభావం వాటిపై తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి..? లాంటి పలు అంశాలపై వీరు పరిశోధనలు జరిపారు. ఆధునిక బ్యాంకింగ్ వ్యవస్థలపై పరిశోధనలకు ఈ ముగ్గురు ఆర్థికవేత్తలు 1980ల్లోనే పునాదులు వేశారు. ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కోవడంలో వీరు తమ పరిశోధనల ద్వారా చేసిన విశ్లేషణలు ఆచరణాత్మకంగా ఉపయోగపడ్తాయని పలువురు చెబుతున్నారు. డిపాజిట్లు, ఇన్సూరెన్స్‌లు, రుణాల విషయంలో డైమండ్, డైబ్‌విగ్‌ల పరిశోధనలు బ్యాంకుల నిర్వహణలో ఎంతో ఉపయోగపడనున్నాయి. ఈ ముగ్గురి పరిశోధనలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాల్లో బ్యాంకులు మూసివేతకు గురి కాకుండా నివారించేందుకు ఉపయోగపడ్తాయని నోబెల్ ప్రైజ్ కమిటీ చైర్మన్ టోర్ ఎల్లింగ్‌సెన్ తెలిపారు. ఆర్థికశాస్త్రంలో గతేడాది కూడా ముగ్గురికి నోబెల్ బహమతిని అందజేశారు.

# ధనబలం, జనబలం మధ్యనే 'ఉప' పోరు

>> రాజగోపాల్‌రెడ్డి అని కెటిఆర్ విమర్శించారు. నియోజకవర్గ సమస్యలను వదిలేసి అసెంబ్లీలో కాంట్రాక్టర్ల బిల్లుల కోసం మాట్లాడారని, వేలకోట్లరూపాయల కాంట్రాక్టు కోసమే రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరారని కెటిఆర్ విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డి ధనదాహంతో ఈ ఉపఎన్నిక మునుగోడు ప్రజల మీద బలవంతంగా రుద్దబడిందన్నారు. కేవలం ఎన్నికల్లో గెలవడంకోసం అనేకహామీలు ఇచ్చివాటిలో ఏఒక్కదాన్ని నెరవేర్చకుండా చేతులెత్తేసిన రాజగోపాల్‌రెడ్డి, ఈ ఉప ఎన్నిక సందర్భంగా మరోసారి ప్రజలను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. బిజెపిఇచ్చిన వేలకోట్లరూపాయల కాంట్రాక్టు కమీషన్ పైసలతో బైకులు, కార్లతో పాటు ఇతర విలువైన వస్తువులను ఓటర్లకు రాజగోపాల్‌రెడ్డి పంచుతున్నారని కెటిఆర్ ఆరోపించారు.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

>> జిల్లాలోని మాతేశ్వరి తనోతారాయ్ దేవాలయాన్ని గోవింద్ సింగ్ దంపతులు దర్శించుకుని తిరిగి వస్తుండగా రాంఘర్ టానోట్ రహదారిపై వీరు ప్రయాణిస్తున్న మహేంద్ర కారు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ఘటన లో షీలా సింగ్ తీవ్రంగా గాయపడి ఘటనా స్థలంలోనే మరణించారు. గోవింద్ సింగ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ విజయేందర్ తో పాటు మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. కాగా దీనిపై సమాచారం అందుకున్న సమీపంలోని బిఎస్‌ఎఫ్ జవాన్లు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని గాయపడ్డ వారిని జిల్లా కేంద్రంలోని జవహర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలందిస్తున్నారు. కాగా గోవింద్ సింగ్ ఆరోగ్యం నిలకడగా వుందని వైద్యులు తెలిపారు. కాగా ఈ దుర్ఘటనపై రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ తమ సహచర సీనియర్ ఐపిఎస్ అధికారి గోవింద్ సింగ్ త్వరితగతిన కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 87

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్10:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసు లు మెల్లగా తగ్గుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 87 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,38,611 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంట లో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారిసంఖ్య 4111 వరకుచేరింది. ఒక్క రోజులో 9323మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,77,53,226 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,33,997 మంది కోలుకోగా సోమవారం 73 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 503కు చేరింది.

# నేడు హైదరాబాద్‌కు మణికం ఠాగూర్

## నెల రోజుల పాటు ఇక్కడే మకాం

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ మంగళవారం హైదరాబాద్‌ను రానున్నారు. నెలరోజుల పాటు రాష్ట్రంలో మకాం వేయనున్నారు. మునుగోడు ఉప ఎన్నికతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర నేపథ్యంలో నెల రోజుల పాటు ఇక్కడే ఉండనున్నారు మంగళవారం సాయంత్రం నగరానికి చేరుకోనున్నారు. మునుగోడు ఉప ఎన్నిక, భారత్‌జోడో యాత్ర ముగిసే వరకు రాష్ట్రంలో ఉండనున్నారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో పార్టీ పనితీరును పరిశీలించేందుకు ఠాగూర్ స్వయంగా మునుగోడులో పర్యటించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపారు.

# అభిషేక్ అరెస్టు

>> బోయిన్‌పల్లి అభిషేక్‌రావు, రామచంద్ర పిళ్లై లాబీయింగ్ చేసినట్లు సిబిఐ నిర్ధారణకు వచ్చినట్లుగా స మాచారం. ఈ క్రమంలోనే వీరికి భారీగా నగదు బదలాయింపు జరిగిందని సిబిఐ ఆధారాలు సేకరించినట్లు తెలిసింది. వాస్తవానికి గత జూన్ నెల 12వ తేదీన ఏర్పాటైన రాబిన్ డిస్టిలరీస్‌లో అభిషేక్‌రావు, అరుణ్ రామచంద్ర పిళ్లైలు డైరక్టర్లుగా వున్నారు. హైదరాబాద్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లో ఈ మేరకు నమోదు కూడా చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో హైదరాబాద్‌లో నమోదైన రాబిన్ డిస్టిలరీస్ పాత్ర ఎక్కువగా వుందని సిబిఐ మొదటి నుంచి ఆరోపిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే సిబిఐతో పా టు ఈడీ అధికారులు ఇప్పటికే పలుమార్లు అభిషేక్ రావుతో పాటు రామచంద్ర పిళ్లైని, వీరి అనుచరులు, సన్నిహితులను విచారించడం విదితమే. విచారణ సమయంలో పెద్ద ఎత్తున పత్రాలతో పాటు హార్డ్ డిస్క్‌లను, కంప్యూటర్లను కూడా జప్తు చేయడం సంచలనం రేపింది. ఈ గోల్‌మాల్‌లో ఢిల్లీకి చెందిన సమీర్ మహేంద్రు అనే బడా వ్యాపారిని కూడా విచారించారు. దీనిపై ఓవైపు విచారణ సాగుతుండగానే ఈడీ అధికారులు సమీర్ మహేంద్రును అరెస్టు చేయగా సిబిఐ అధికారులు అభిషేక్ రావును అరెస్టు చేశారు. వీరిద్దరిని ఈడీ, సిబిఐ అధికారులు వేరు వేరుగా విచారిస్తున్నారు. మరోవైపు ఈ కేసులో సోమవారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రేంసాగర్‌రావు, రియల్టర్ శ్రీనివాసరావులకు ఈడీ మరోసారి తాఖీదులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో విచారణకు రావాలని అందులో వుంది. కాగా ఈ కేసులో రాష్ట్రం నుంచి ఒకటి రెండు రోజుల్లో మరికొందరిని సిబిఐ లేదా ఈడీ అధికారులు అరెస్టు చేసే అవకాశాలున్నాయని సమాచారం. ఎవరిని అరెస్టు చేయాలనే దానిపై సిబిఐ, ఈడీ అధికారులు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని తెలిసింది.



వెంకటేశ్వర వైభవోత్సవాల ప్రచారరథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

# తరలివచ్చిన తిరుమలేశుడు!

## హైదరాబాద్‌లో నేటి నుండి

## శ్రీ వెంకటేశ్వర వైభవోత్సవాలు

**హైదరాబద్ (ధర్నాచౌక్), అక్టోబరు 10, ప్రభాతవార్త:** సాక్షాత్తూ తిరుమల వెంకటేశ్వం స్వామి మన నగరానికి తరలి రావటం మనందరి అదృష్టమని దేవాదాయ శాఖా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ స్టేడియంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన గోపూజా కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వెంకటేశ్వర వైభవోత్స వాల ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తిరుమల వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శించు కోలేని భక్తుల కోసం ఎన్టీఆర్ స్టేడియంలో వెంకటేశ్వర వైభవోత్స వాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. గతంలో ఈ ఉత్స వాలు ఇక్కడ నిర్వహించినప్పుడు సీఎం కేసీఆర్ ప్రారంభిం చారని గుర్తు చేశారు.

ప్రతిరోజూ పదివేల మంది భక్తులు దర్శించుకునేందుకు అనుకూలంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారని, మంగళవారం ఉదయం సుప్రభాత సేవ మొదలు తిరుపతిలో స్వామికి జరిగే సేవా కార్యక్రమాలన్నీ కూడా ఇక్కడ జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఉచిత దర్శనంతో పాటు ఉచిత ప్రసాద వితరణ ఉటుందని, ఈ వైభవోత్స వాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముప్ప వరపు హర్షవర్ధనన, బి.సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క గుజరాత్‌కే రూ.80వేల కోట్లా?

## ఇది మోడీ దుర్నీతి: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** ప్రధాని నరేంద్రమోడీపై రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయనపల్లి వినోద్‌కుమార్ ధ్వజమెత్తారు.ఆరు నెలల కాలంలో సుమారు రూ.80వేల కోట్ల దేశ సంపదను ఒక్క గుజరాత్ రాష్ట్రానికే తరలించారని, మోడీ విధానాలు కోపరెటివ్ ఫెడరలిజం స్ఫూర్తికి తూట్లు పొడిచే విధంగా ఉన్నాయని వినోద్‌కుమార్ మండిపడారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. భారత దేశం అంటే ఒక్క గుజరాత్ రాష్ట్రమే అన్న విధంగా ప్రధాని వ్యవహరిస్తున్నారని,ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టు వంటిదని పేర్కొన్నారు. ఇదే నా... మీ కోపరేటీవ్ ఫెడరలిజం నీతి? అని వినోద్ ప్రశ్నించారు. దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే... కేవలం ఒక్క గుజరాత్ రాష్ట్రానికే వేలాది కోట్ల రూపాయలు తరలించడం ఎంత వరకు సమంజసం అని వినోద్ కుమార్ ప్రధాని మోడీని సూటిగా ప్రశ్నించారు. వచ్చే డిసెంబర్ నెలలో గుజరాత్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో దేశ సంపదను ఒక్క గుజరాత్ రాష్ట్రానికే తరలించడం ఎంత వరకు సబబు అని వినోద్‌కుమార్ అడిగారు.

**స్వశక్తితో తెలంగాణ ముందుకు దూసుకెళ్తోంది**

కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోయినప్పటికీ... నరేంద్రమోడీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఇవ్వకపోయినప్పటికీ... తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో స్వశక్తితో ముందుకు దూసుకెళ్తుందని వినోద్‌కుమార్ తెలిపారు. బిజెపి సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోయినా... తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోరుగా సాగుతు న్నాయని వినోద్‌కుమార్ చెప్పారు.

# ఐఎస్ఐ ఉగ్రవాదులను కస్టడీకి ఇవ్వండి

## నాంపల్లి కోర్టులో సిట్ పోలీసుల పిటిషన్ దాఖలు


**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** దసరా పండగ సందర్భంగా జంట నగరాలలో వరుస బాంబు పేలుళ్లకు కుట్ర పన్నిన కేసులో అరెస్టయిన జాహెద్, సమీయు ద్దీన్, మజాన్‌లను పది రోజుల కస్టడీకి ఇవ్వాలని సిట్ పోలీసులు నాంపల్లి కోర్టులో సోమవారం నాడు పిటిషన్ దాఖలు చేశారు. వీరికి పాకిస్తాన్‌లో తలదాచుకున్న నలు గురు హైదరాబాద్ ఉగ్రవాదులతో పాటు ఆ దేశానికి చెందిన ఐఎస్ఐ తీవ్రవాబ దులతో సంబంధాలున్నాయని, ఈ క్రమంలో ముగ్గురిని మరింతగా విచారించేంకు కస్టడీకి ఇ వ్వాలని పోలీసులు కోరారు. దీనిపై కోర్టులో పోలీసుల తరపు న్యాయవాదులు తమ వాదనలను న్యాయమూర్తికి వినిపించారు. కాగా ఈ కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది.

# బెయిల్ నిబంధనల సడలింపునకు నో

## బళ్లారిలో నెల రోజులుండేందుకు

## గాలి జనార్ధన్‌రెడ్డికి అనుమతి : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** గనుల అక్రమ తవ్వకాల కేసులో తన బెయిల్ నిబంధనలు సడలించాలన్న కర్నాటక మాజీమంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి



పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. బళ్లారిలో నెల రోజులు (నవంబర్ 6 వరకు) ఉండేందుకు గాలి జనార్ధన్‌రెడ్డికి అనుమతి ఇచ్చింది. మరోవైపు ఈ కేసులో ట్రయల్ మొదలుపెట్టాలని హైద రాబాద్‌లోని సిబిఐ కోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. నవంబర్ 9 నుంచి రోజువారీ విచారణ చేపట్టి ఆరు నెలల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారీలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం ఈ ఆదేశాలిచ్చింది.

తన కుమార్తె బ్రాహ్మణి ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చారని, ఆ సందర్భంగా సిజేరియన్ ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం ఆమె బళ్లారిలో ఉంటున్నారని, కుమార్తె వద్దకు వెళ్లేందుకు తన బెయిల్ షరతులను సడలించాలని గాలి జనార్ధన్‌రెడ్డి పెట్టుకున్న పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. మైనింగ్ స్కాం కేసులో విచారణ ఎదుర్కొంటున్న జనార్ధన్‌రెడ్డికి 2009లో షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది. కర్నాటకలోని బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కడప జిల్లాలకు గాలి జనార్ధన్‌రెడ్డి వెళ్లొద్దని సుప్రీంకోర్టు షరతులు విధించింది. దాంతో, తన కూతురిని చూడటానికి బెయిల్ షరతులను సడలించాలని జనార్ధన్‌రెడ్డి మరోసారి కోర్టును ఆశ్రయించగా ఈ తీర్పు ఇచ్చింది.

# లక్షలాది ఎకరాల్లో పంటలు వర్షార్పణం

- దెబ్బతిన్న చేలు.. నేలకొరిగిన వరి కంకులు
- నీటిలో నానుతున్న మిర్చి
- తడిసి నల్లగా మారుతున్న పత్తి
- అన్నదాతకు ఈ సీజనులో మారోసారి కష్టకాలం



**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** వర్షాలు, వరదలు అన్నదాతలను వెంటాడుతున్నాయి. ఇప్పటికే ఇటీవల కాలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ, కుండపోత వర్షాలతో పెద్ద ఎత్తున పంటలను నష్టపోయిన రైతులు మళ్లీ ఇప్పుడు అవే కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఉపరితల ద్రోణి, ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి, పత్తి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతింటున్నాయి. రాష్ట్రంలోని కరీంనగర్, నల్లగొండ, ఆదిలాబాద్, రంగారెడ్డి, వరంగల్, నారాయణ్‌పేట్, వికారాబాద్, ఆసిఫాబాద్, సూర్యాపేట్, ఖమ్మం తదితర జిల్లాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా లక్షలాది ఎకరాల్లోని వివిధ పంటలు నీటిపాలయ్యాయని అంచనా. ప్రస్తుత వర్షాలతో వివిధ ప్రాంతాల్లో ప్రధానంగా వరి పంట నేలకొరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో యాసంగిలో పెద్దగా ఆసక్తి చూపని రైతులు ఈ వానాకాలం సీజనులో పెద్ద ఎత్తున వరి పంటను సాగు చేశారు. చేతికంది వచ్చే సమయంలో వర్షాలు కురియడంతో వరి చేలు నేలకొరిగాయి. ఇందువల్ల వరి గింజలు నీటిలో నాని నాణ్యత దెబ్బతింటుందని పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఇప్పటి వరకూ వరి పంటకు ఎకరానికి 35 నుండి 40 వేల రూపాయలను ఖర్చు చేయగా, వర్షాలతో చేలు దెబ్బతిని పెట్టుబడి కూడా వస్తుందో రాదోనన్న ఆందోళన రైతాంగంలో వ్యక్తమవుతోంది. అలాగే పత్తి చేను కాత దశ నుండి పత్తి వచ్చే దశలో ఉండగా, ఈ వానాల ప్రభావంతో నిర్మల్, నిజామాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, వరంగల్, భూపాలపల్లి, మహబూబాబాద్, కొత్తగూడెం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, వనపర్తి నిజామాబాద్ తదితర జిల్లాల్లో పత్తి పంట దెబ్బతింది. ఇప్పటికే దూది వచ్చిన ప్రాంతాల్లో భారీ వానలకు తడిసి పత్తి నల్లగా మారుతోందని ఆందోళన చెందుతున్నారు. అలాగే ఈ వర్షాలతో మొక్కజొన్న తడిసిపోయాయి. ఎకరానికి 20 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెడితే అది కూడా రాని పరిస్థితి నెలకొందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వరి పంట వరద ముంపునకు గురయ్యాయి. నేలకొరిగిన పంటను కాపాడుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం కనిపించడం లేదని, ధాన్యం నాణ్యత దెబ్బతింటోందని రైతులు వాపోతున్నారు. పంట నష్టపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఆదిలాబాద్ జిల్లాలో కోతకు వచ్చిన సోయా పంటను చేలల్లోనే వదిలేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో నూర్పిడి చేసిన తర్వాత సోయాబీన్ తడిసిపోయాయి. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి, తలకొండపల్లి, కేశంపేట్ తదితర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వరద నీరు పంట చేలల్లోకి చేరింది. పత్తి తీసే దశకు రాగా, ఈ వానలకు తడిసి ముద్దయింది. వికారాబాద్ జిల్లాలో చేతికి అందివచ్చిన మొక్కజొన్న నీటిపాలైంది. కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలో వర్షాల కారణంగా మిర్చి పంటను చీడపీడలు ఆశించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో వేలాది ఎకరాల్లోని వరి పంట నేలకొరిగింది. ఈ జిల్లాల్లో దాదాపు 5 వేల ఎకరాల్లో పత్తి, 500 ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతినట్లు అంచనా వేస్తున్నారు. భారీ వర్షాలకు నారాయణపేట్ జిల్లాలో 6 వేల ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది. సూర్యాపేట్ జిల్లాలో వరి చేలు నీట మునిగాయి. పత్తి చెట్లు నుండి పూత రాలిపోయింది. ఖమ్మం జిల్లాలో 10 వేల ఎకరాల్లో పత్తికి నష్టం వాటిల్లింది.

# గొప్ప పరిశోధనలతో మహిళా శాస్త్రవేత్తలు ముందుకురావాలి

**హైదదరాబాద్ (తార్నాక), అక్టోబరు 10 ప్రభాతవార్త:** గొప్ప పరిశోధనలతో మానవాళి జీవన ప్రమాణాలను పెంచేందుకు మహిళ శాస్త్రవేత్తలు ముందుకురావాలని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరాజన్ పేర్కొన్నారు. తార్నాకలోని ఐఐసీటీ ఆడిటోరియంలో నేషనల్ అకాడమి ఆఫ్ సైన్స్ ఇండియా(నాసి) హైదరాబాద్ చాప్టర్), అకాడమీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్(ఏఎస్‌టీసీ) సంయుక్తంగా నిర్వహించిన మహిళా శాస్త్రవేత్తల సదస్సుకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజర య్యారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరాజన్ మాట్లాడుతూ పరిశోధన రంగం,సైన్స్‌లో మహిళలు ముందుకు వస్తే అద్భుతాలు సాధించే అవకాశం ఉందన్నారు. సైన్స్‌పై విధ్యార్థినిలు ఫోకస్ పెట్టాలని సూచించారు.ఈ దిశగా ఉపాధ్యాయులు, తల్లి,తండ్రులు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. విధ్యార్థినులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. వారు ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు సాధన చేయాలన్నారు. కరోనా పాండమిక్ సమయంలో వైద్యులు, శాస్త్రవేత్తల కృషి ఎంతో గొప్పదన్నారు. 150 దేశాలకు వాక్సిన్లను ఎగుమతి చేసిన ఘనత మన దేశానిది అన్నారు. అన్ని రంగాల్లోమహిళలు మరింత చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఆయా రంగాల్లో విజేతలుగా నిలిచిన మహిళలను ఒకే వేదికపైకి తీసుకు వచ్చిన కాంక్లేవ్ నిర్వాహకులను గవర్నర్ అభినందించారు. సిఎస్ఐఆర్ మొదటి మహిళా డైరెక్టర్ జనరల్ డా.ఎన్. కలైసెల్వి, డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ డా. టెస్సీ థామస్, సుమా వరుగీస్ వంటి ప్రముఖ శాస్త్రవేత్తలను ఘనంగా సన్మానించారు. అదేవిదంగా సైన్స్ రంగంలో విశేషంగా కృషి చేసిన ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ విభాగం అధ్యాపకురాలు ప్రొ. మాధవిని గవర్నర్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఐసీటీ



డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నేషనల్ అకాడమి ఆఫ్ సైనెసెస్ ఇండియా లోకల్ చాప్టర్, అండ్ ఏఎస్‌టీసీ చైర్మన్ డా. సిహెచ్. మోహన్‌రావు, ఎస్ఏసీ కన్వీనర్ సి.ఎల్. నర్సింహ్మారావు, సీసీఎంబీ డైరెక్టర్ వినయ్ కుమార్ నందికూరి తో పాటు పలువురు, పరిశోదక విధ్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతాంగానికి సబ్సిడీపై కేంద్ర ట్రాక్టర్లు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** వ్యవసాయంలో కూలీ ఖర్చులు భారీగా పెరిగిపోయాయి. ఈ ఖర్చులను తగ్గించేందుకు కేంద్రం యాత్రీకరణను ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తగా పీఎం కిసాన్ ట్రాక్టర్ యోజన పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పథకం కింద వ్యవసాయ యంత్రాల కొనుగోలుపై సబ్సిడీని అందిస్తోంది. విత్తు నాటిన దగ్గర నుండి మార్కెట్‌కు తీసుకెళ్లేంత వరకూ పంటలకు సంబంధించి అన్ని పనులకు రైతులు ఇటీవల కాలంలో అధికంగా ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రాక్టర్ల కొనుగోలుపై కూడా సబ్సిడీని ఇవ్వనుంది. పీఎం కిసాన్ ట్రాక్టర్ యోజన కింద ఈ సబ్సిడీని సమకూర్చుతున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

ట్రాక్టర్లను కొనుగోలు చేయలేని సన్న, చిన్న, మధ్యతరగతి వర్గాలకు చెందిన రైతులు ఎద్దులపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. ఇటువంటి రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ట్రాక్టర్ యోజన పథకాన్ని తాజాగా తీసుకొచ్చింది. ఈ పథకం కింద తక్కువ ధరలకు రైతులకు ట్రాక్టర్లను అందిస్తోంది. ఏ కంపెనీ ట్రాక్టరు అయినా రైతులకు సగం ధరకే కొనుగోలు చేసే వెసులుబాటును కల్పించింది. మిగిలిన సగం సొమ్మును కేంద్రం సబ్సిడీగా సమకూర్చుతుంది. ఇందుకు 20 నుండి 50 శాతం వరకూ సబ్సిడీ ఇవ్వనుంది. ఈ పథకం కింద ట్రాక్టరును పొందాలంటే రైతులు సొంతంగా వ్యవసాయ భూమి కలిగి ఉండాలి. భూమి పాస్ బుక్, బ్యాంక్ ఖాతా పాస్ బుక్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, పాస్ పోర్టు సైజు ఫొటోను సమర్పించాల్సిఉంటుంది. ఈ వివరాలతో సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుం దని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

# ములాయం మృతికి సిఎం కెసిఆర్ సంతాపం

## నేడు అంత్యక్రియలకు హాజరుకానున్న ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం ఉత్తరప్రదేశ్‌కు వెళ్లనున్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలకు హాజరుకానున్నారు. ములాయం పార్థివ దేహానికి కెసిఆర్ నివాళులు అర్పించనున్నారు. ఈ విషయాన్ని సిఎంవో కార్యాలయం వెల్లడించింది. అనారోగ్య సమస్యలతో సోమవారం ఉదయం కన్నుమూసిన ములాయం సింగ్ అంత్యక్రియలను అక్టోబర్ 11న ఆయన స్వగ్రామం సాయ్‌ఫాయ్‌లో అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ములాయంసింగ్ యాదవ్ మృతిపట్ల సిఎం కెసిఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు మూడుసార్లు సిఎంగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన ములాయం... తన జీవితకాలం పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేశారని కెసిఆర్ కొనియాడారు.

**మంత్రి కెటిఆర్**

సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకులు,యుపీ మాజీ సిఎం ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకంట్ల తారక రామారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతితో రాజకీయాల్లో ఒక శకం ముగిసిందన్నారు.

**ములాయం మృతికి టిఆర్ఎస్ మంత్రుల సంతాపం**

అదే విధంగా మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇంద్ర కరణ్‌రెడ్డి, గంగుల కమాకర్, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ తది తరులు ములాయం మృతికి సంతాపం తెలిపారు.

**దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింది: తలసాని**

నా తండ్రి సమానుడైన ములాయంసింగ్ యాదవ్ మృతి వార్త ఎంతో కలచి వేసిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ములాయం మూడుసార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి ఎనలేని సేవలు అందించారు. బగుడు,బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ములాయం మృతితో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పో యిందని పేర్కొన్నారు. ములాయం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సూనుభూతి తెలియజేశారు.

# పార్టీ నిబంధనలను ఉల్లంఘించలేదు

## షోకాజ్ నోటీసుకు రాజాసింగ్ వివరణ

## రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తేసే అవకాశం?

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తాను పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని, పార్టీ నిబంధనలను ఉల్లంఘించలేదని బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. పార్టీ అధిష్ఠానం జారీ చేసిన షోకాజు నోటీసులపై వివరణ ఇచ్చారు. రాజాసింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ ఆగస్టు 23న బిజెపి హెచ్చరించింది. వివాదాస్పద వ్యాఖ్యలపై 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులు జారీచేసింది. జైల్లో ఉండడంతో షోకాజ్ నోటీసుపై వివరణ గడువు ఇవ్వాల్సిందిగా గతంలో రాజాసింగ్ కోరారు. తాజాగా అధిష్టానానికి వివరణ ఇచ్చారు. ఈ మేరకు పార్టీ అధిష్టానానికి లేఖ రాశారు. బిజెపి నియమాలను తాను ఉల్లంఘించలేదంటూ లేఖ రాసారు. ఈ మేరకు పార్టీ అధిష్టానానికి లేఖ రాసారు. ఎంఐఎం, టిఆర్ఎస్ కుట్రపూరితంగా నాపై 100 కేసులు పెట్టాయన్నారు. మునావర్ ఫారూఖీ హిందూదేవుళ్లను కించపరిచే విషయాన్నే తానే ప్రస్తావించానే తప్ప ఏ మతాన్ని, ఇతర దేవుళ్లను కించపరలేదు. హిందువులను రెచ్చగొట్టేందుకు మునావర్ ఫారూకీ షోను హైదరాబాద్‌లో ఏర్పాటుచేశారని లేఖలో పేర్కొన్నారు. టిఆర్ఎస్, ఎంఐఎం దురాగతాలపై అలుపెరగని పోరాటంచేస్తున్నారనన్నారు. ఎంఐఎం విధానాలను ప్రశ్నిస్తే ముస్లింలను తిడు తున్నట్లు వక్రీకరిస్తున్నారని, తనపై వందకుపైగా తప్పుడుకేసులు పెట్టార న్నారు. మునావర్ ఫారూఖీ షో రోజు తనతో పాటు 500మంది బిజెపి కార్యకర్తలను అరెస్టు చేశారన్నారు. పార్టీలో కొనసాగుతూ బిజెపికి,దేశానికి సేవ చేసే అవకాశం ఇవ్వాలని పార్టీ డిసిప్లినరీ కమిటీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. కాగా రాజాసింగ్ సస్పెన్షన్‌ను ఎత్తే వేసి అవకాశం ఉన్నట్లు సమాచారం.

# నేటి నుంచి ఎంసెట్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్

## 12న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 13 వరకు ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్-2022 ఇంజనీరింగ్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి (మంగళవారం) నుంచి ప్రారంభం కానుంది. వాస్తవంగా సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ సెప్టెంబర్ 28 నుంచి ప్రారంభం కావల్సి ఉన్నప్పటికీ వాయిదా వేసి నేటి నుంచి ప్రారంభించనున్నారు. అక్టోబర్ 11, 12 తేదిల్లో విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అక్టోబర్ 12న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. అక్టోబర్ 12, 13 తేదిల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. అక్టోబర్ 16న సీట్ల కేటాయింపు చేస్తారు. అక్టోబర్ 16 నుంచి 18 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

# లెవీ సేకరణ గడువును కేంద్రం పొడిగించేనా?

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వానాకాలం సీజనుకు సంబంధించిన ధాన్యం సేకరణ గడువు పొడిగింపుపై సందిగ్ధం నెలకొంది. 2021-22 సంవత్సరంలోని వానాకాలం మిల్లింగ్ గడువు సెప్టెంబరు నెలాఖరుతో ముగిసింది. ఈ గడువు ముగిసి పది రోజులు అవుతున్నా దాన్ని పొడిగిస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. దీంతో గత వానాకాలం కస్టమ్ మిల్లింగ్ రైస్ సేకరణ నిలిచిపోయింది. కాగా గత ఏడాది వానాకాలంలో ధాన్యాన్ని మిల్లింగ్ చేసి 47.04 లక్షల టన్నుల మేర బియ్యాన్ని సేకరించేందుకు కేంద్రం అంగీకరించింది. ఈ గడువు ఈ ఏడాది ఏప్రిల్ నెలాఖరుతో ముగిసింది. అయితే ఇంకా 19.20 లక్షల టన్నుల బియ్యం పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఈ గడవును పలు దఫాలుగా కేంద్రం పొడిగించింది. ఇందులో భాగంగా చివరి సారిగా సెప్టెంబరు నెలాఖరు వరకూ గడువును పొడిగించినా లెవీ బియ్యాన్ని సరఫరా చేయకపోవడంతో కేంద్రం అసంతృప్తితో ఉంది.

## రాహుల్‌గాంధీ రాజకీయాల కోసం

# పాదయాత్ర చేయడం లేదు

## మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాజకీయాల కోసం పాదయాత్ర చేయడం లేదని మాజీ ఎంపి మల్లు రవి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర 23వ తేది ఉదయం 8గంటలకు కృష్ణనదిపై దాటి తెలంగాణలోకి ప్రవేశిస్తుందన్నారు. 24,25 తేదీలలో విశ్రాంతి ఉంటుందని,26వ తేదిన తిరిగి యాత్ర ప్రారంభమవుతుందన్నారు. 26వ తేది నుంచి మక్తల్, దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్, శంషాబాద్, హైదరాబాద్‌లలో యాత్రకొనసాగుతుందన్నారు. ఎక్కడెక్కడ యాత్ర కొనసాగుతుంది, ఎక్కడెక్కడ సమావేశాలు ఉంటాయనేది త్వరలోనే పూర్తిసమాచారం తెలుపుతామన్నారు. ఈ యాత్రంలో నారాయణపేట, మక్తల్, దేవరకద్ర, మహబూబ్‌నగర్. జడ్చర్ల, షాద్‌నగర్, రాజేంద్రనగర్ తదితర అసెంబ్లీలో నియోజకవర్గాలలో కొనసాగుతుందన్నారు. ఒక్క రోజు ఒక్కో పార్లమెంటు నియోజకవర్గం ప్రజల వెంట నడుస్తారన్నారు. ఈ రోజు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనేందుకు ముందుకొచ్చాయన్నారు. మహాత్మగాంధీ దండియాత్ర చేసినప్పుడు ఎలా జనం తరలి వచ్చారో అలాగే ఇప్పుడు ఉందన్నారు. రాహుల్‌గాంధీ రాజకీయాల కోసం పాదయాత్ర చేయడం లేదు. ప్రజల కోసం చేస్తున్నారు. ప్రజా హక్కులను పాలకులు హరిస్తున్నారు. ప్రభుత్వ వ్యవస్థలు ప్రజల కోసం పనిచేయడం లేదన్నారు. స్వాతంత్ర్య ముందు దేశం ఎలాగో ఉందో అలాగే ఇప్పుడు ఉందన్నారు. దేశంలో ప్రజలు నిరాశ, నిస్పృహాలతో ఉన్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు జరుగుతున్నాయని, దేశంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ ఒకే రకంగా పాలన సాగిస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులతో దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్‌గాంధీ యాత్ర చేస్తున్నారన్నారు. ప్రజలంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

మక్తల్ నుంచి హైదరాబాద్ వరకు జరిగే యాత్రకు నన్ను ఇంచార్జ్‌గా రేవంత్‌రెడ్డి నియమించారని, మంగళవారం నియోజకవర్గాల వారీగా సమావేశాలు జరుపుతామని, 15వ తేదిన అన్ని నియోజకవర్గాల సమావేశంలో రేవంత్‌రెడ్డి నిర్వహిస్తామన్నారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| **E142200226-** Transportation of Coal from Indaram Khani OCP (IK OCP) to SRP CHP and SRP OCP, on weight basis for a period of 2 Years - 13.10.2022- 15:00 Hrs. |
| **E012200223-** Procurement of Low Height and Extra Low height SDLs for use in various Under Ground Mines of SCCL- 24.10.2022- 17:00 Hrs. |
| **E112200263-** Drilling, Excavation, Loading, Transportation, Dumping, Spreading & Levelling Etc., Of 413.215 Lbcm of In-Situ Ob (Which Includes 2.133 Lbcm Of Top Soil, 8.861 Lbcm Of Sub Soil, 375.686 Lbcm of Hard Ob & 26.535 Lbcm Of Coal) With Conventional Equipment And Additional Works Viz., 1000 Shovel Hours, 95,000 Rmt of Drilling At Venkatesh Khani Coal Mine, Kothagudem Area During A Period of 36 Months- 26.10.2022- 15:00 Hrs. **General Manager (Material Procurement)** |

PR/2022-23/MP/CVL/17
**Sd/- Chief Llaison Officer & P.R.O.The Singareni Collieries Co.Ltd.**
**Singareni Bhavan, Red Hills, Hyderabad-500 004, T.S., India.**
**DIPR.No. 7609-PP/CL/Advt/1/2022-23. Dt: 10.10.2022**

వార్త

మంచి పుస్తకాలు చదవడం అంటే గత శతాబ్దాలకు చెందిన గొప్ప వ్యక్తులతో సంభాషించినట్లే.

-రీన్ డెస్కార్టెస్

# అమ్మభాషకు అన్యాయం చేయొద్దు


కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుందంటారు. తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. ఇది ఎవరో చేస్తున్నది కాదు. తెలుగు ప్రజలకు ప్రతినిధులుగా చెప్పుకుంటున్న కొందరు నేతల నిరాదరణకు గురై తెలుగుతల్లి పడుతున్న వేదన ఇది. తెలుగురాష్ట్రాల్లో తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టం అవు తుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకే తికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులీడవచ్చు. అందుకు అను కూలమైన అవసరమైన భాషలు నేర్చుకో వచ్చు. అన్యభాష లను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపైన అభిమానం పెంచుకోవడం తప్పు కాదు. మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరోభాషకు అగ్రతాంబూలం ఇవ్వడం ఏ మాత్రం సమంజసంకాదు. మమ్మీడాడీ చదువులు ఆరం భమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతు న్నది. తెలుగు బోధించే పాఠశాలలు దాదాపు కనుమరు గయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తెలుగు మాట్లాడే వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో స్పష్టంగా చెప్పేంత పరిజ్ఞానం లేకపోయినా, వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషిగా భావించే దురదృష్టపురోజులు దాపురించాయి. అలాని తెలుగుకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో రెండు అధికారభాషా సంఘాలున్నాయి. అవి నామ మాత్రంగా మిగిలిపోతున్నాయి. కనీసం ప్రభుత్వ కార్యా లయాల్లో తెలుగును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలైనా కట్టబెట్టలేదు. అలంకార ప్రాయమైనవనే చెప్పొచ్చు. మరోకపక్క పొరుగు రాష్ట్రాల్లో మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తూ ఉన్నత విద్యాబోధనలో కూడా ఆయా భాషల్లో చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దేశంలో తొలిసారిగా వచ్చేవిద్యాసం వత్సరం నుంచి ఎంబిబిఎస్ కోర్సును హిందీమాధ్యమం లో అందించేందుకు దాదాపు రంగం సిద్ధమైంది. గత ఏడాది నుంచి బిటెక్ ఆయా ప్రాంతీయ భాషల్లో ప్రారం భించారు. ఇప్పుడు ఎంబిబిఎస్‌కు సంబంధించి మధ్య ప్రదేశ్ రాష్ట్రరాజధానిలోని భోపాల్‌లోని గాంధీ మెడికల్ కళాశాల, చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బిలాస్‌పూర్‌లోని అటల్‌బిహారీ వాజ్‌పేయ్ విశ్వవిద్యాలయం దీనిని అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించాయి. ఈనెల పదహారున భోపాల్‌లో జరిగే కార్యక్రమంలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆవిష్కరించ బోతున్నారు. ఇక హిందీ ప్రాంతీయ భాషలకు సంబంధించి హోం మంత్రి నేతృత్వంలో అధికారభాష పార్లమెంటరీ కమిటీ తాజాగా కీలక ప్రతిపాదనలు చేసింది. ఐఐటి లాంటి ఉన్నత సాంకేతిక,సాంకేతికేతర విద్యాసంస్థల్లో బోధన మాధ్యమంగా ఇంగ్లీష్‌ను క్రమంగా తప్పించాలని సూచిం చింది. హిందీమాట్లాడే రాష్ట్రాల్లో హిందీలో, మిగిలిన రాష్ట్రాల్లో ఆయా స్థానికభాషల్లో బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మొత్తం మీద అన్నిరాష్ట్రాల్లోనూ ఇంగ్లీషుకంటే స్థానికభాషలకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వా లని కమిటీ సిఫారసుచేసింది. అంతేకాదు న్యాయస్థానా ల్లో తీర్పును ఆయా మాతృభాషల్లోకి అనువదించి ఆ సమాచారాన్ని వెబ్‌సైట్‌లద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఆంగ్లంలో వెలువడుతున్న సుప్రీంకోర్టు తీర్పు సంక్లిష్టంగా సామాన్యులకు అర్థంకాని విధంగా ఉం టున్నాయని ఈ విషయం ఎందరో పెద్దలు తమ దృష్టికి తీసుకువచ్చారని, కీలక తీర్పులను కొన్నింటిని ప్రాంతీయ భాషల్లోకి అనువదించి ఇప్పటికే వెబ్‌సైట్‌లో పెడుతు న్నట్లు ఆయన వివరించారు. ప్రపంచంలోని అధిక శాతం అభివృద్ధి చెందినదేశాల్లో ఇంగ్లీషుపూర్తిగా కనుమరుగైంది. ఫ్రాన్స్, జపాన్, జర్మనీ, రష్యా, స్పెయిన్ వంటి దేశాలన్నీ తమ భాషల్లోనే వైద్యవిద్య వరకు అభ్యసిస్తున్నారు. సాంకేతికంగా శాస్త్రపరంగా పుస్తకాలన్నీ తమ భాషలోనే అభివృద్ధిచేసుకున్నారు. ఇంగ్లీషు రాకపోవడం వారి అభి వృద్ధికి ఎంతమాత్రం ఆటంకం కావడంలేదు. ఇలా ప్రపంచ వ్యాప్తంగా స్థానికభాషలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుంటే తెలుగు రాష్ట్రాల్లో తెలుగుపట్ల అంత శ్రద్ధచూపడం లేదనే విమర్శలువెల్లువెత్తుతున్నాయి. ఇందువల్ల ప్రజలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నా యి. గతంలో పోలీసు అకాడమీ చేసిన సర్వేలో విస్తు పోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతగా ఇంగ్లీషులో ప్రావీణ్యంలేని కిందిస్థాయి పోలీసు ఉద్యోగు లు తయారు చేస్తున్న అభియోగపత్రాల్లో అనేక పొర పాట్లు దొర్లుతున్నట్లు బయటపడింది. ఆంగ్లభాష అంతగా రాని ఈ అభియోగపత్రాలు తయారుచేయడం వల్లతాము చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా చెప్ప లేకపోతున్నారు. బాధితులు చెప్పిన్న విషయాలను తర్జుమా చేయడంలో ముఖ్యాంశాలను ప్రస్తావించలేకపోతున్నారు. న్యాయస్థానం ముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరి గినదానికి, చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడాఉండడంతో బాధి తులు, సాక్షులు తడబడుతున్నారు. ఎన్నో కేసులు వీగిపోతు న్నాయి. ఒక్క పోలీసుశాఖలోనే కాదు ఇలాంటి వైఫల్యాలు అన్నిశాఖల్లో కోకొల్లలు. ఇప్పటికైనా పాలకులు తెలుగుకు అన్యాయం చేయడం ఏమాత్రం సమంజసంకాదు.

ధనవంతులు తమ సంపదను సులభంగా దాచుకోగలరు. కానీ పేదవారు మాత్రం ఎంత ప్రయత్నించినా తమ పేదరికాన్ని దాచుకోలేరు.



కాల్టన్

పొదుపును నాటితే స్వేచ్ఛ అనే బంగారు పంట పండించవచ్చు. పొదుపే పెద్ద సంపాదన.



సెనెకా

# ప్రజావాక్కు

## బీచ్‌లలో భద్రత కల్పించాలి

కోస్తాతీరం వెంబడి సముద్రబీచ్‌లు ప్రాణాంతకాలుగా మారడం కలచివేస్తుంది. పండుగలు, సెలవురోజుల్లో సముద్ర స్నానాలకు యాత్రికులు ముఖ్యంగా విద్యార్థులు, యువకులు, మహిళలు వస్తుంటారు. వీరు రక్షణనిబంధనలు పాటించక సముద్ర అలల ధాటికి మృత్యువాతపడి కుటుంబాలలో విషాదాన్ని నింపుతు న్నారు. మద్యంసేవించి సముద్రాల్లోఈతకు వెళ్లకూడదు. తీరం వెంబడి ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటుచేయాలి. తీరం వెంబడి నిర్దిష్ట ప్రదేశం దాటి ఎవరూ లోపలికి వెళ్లకుండా పోలీ సుసిబ్బంది రోప్‌కట్టి, జెండాలు పాతిముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలి. మెరైన్ పోలీస్‌స్టేషన్లు పటిష్టం చేయడం, ప్రత్యేక బోట్లతో ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం, తీర ప్రాంతం లో 24గంటలు ప్రత్యేక పోలీసు నిఘా ద్వారా యాత్రికులకు ప్రాణ రక్షణ కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## యాత్రల సమయం

దేశంలో సార్వత్రిక ఎన్నికలుదగ్గర పడుతుండడంతో రాజకీయ పార్టీలు నాయకుల హడావిడి అంతా ఇంతా కాదు. పార్టీలు ప్రజాప్రతినిధులు ముఖ్యంగా వివిధ రకాల యాత్రలపై దృష్టిని పెడుతున్నాయి. అందులో భాగంగానే వందల కిలోమీటర్ల పాదయాత్రలు, బస్సుయాత్రలు, జోడో యాత్రలతో ప్రజలకు చేరువై పార్టీలుతమ మేనిఫెస్టోలను ప్రజలముందు ఉంచు తున్నారు. అలాగే ప్రతిపక్షాల వైఫల్యాలను ప్రజల ముందు ఉంచి ప్రజల మద్దతు కోరుతున్నారు. అలాగే అధికార పార్టీలు తాము చేసిన అభివృద్ధిగురించి ప్రజల వద్దకు వెళుతున్నారు. ఏదిఏమైనా ఇప్పుడు నడుస్తున్నది యాత్రల టైం.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

## పోలీసు వ్యవస్థ పటిష్టం కావాలి!

గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో హత్యలు, అత్యా చారాలు, అసాంఘికకార్యక్రమాలు యధేచ్ఛగా జరిగిపోతున్నా యి. జాతీయ గణాంకాలు కూడా రాష్ట్రం నేరాల్లో మొదటి స్థానంలో ఉంది. ఇందుకు ముఖ్యకారణం పోలీసు సిబ్బంది పెరగకపోవడం. గత నాలుగుసంవత్సరాలుగా సిబ్బంది నియా మకాలు నోచుకోలేదు. పదవీ విరమణ, కొవిడ్ మరణాలు తది తర కారణాలతో ఉన్న సిబ్బంది సంఖ్య కూడా తగ్గిపోయింది. మరోవైపు నేరస్తులను పట్టుకోవడానికి సిసికెమెరాలు తగినన్ని ఏర్పాటుచేయలేదు. ఉన్నవి పనిచేయవు. గంజాయి వంటి మత్తు పదార్థాలు పల్లెలకుకూడా చేరుతున్నాయంటే మన పోలీసు వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## అడకత్తెరలో పోక చెక్కలు

ప్రభుత్వంలో వివిధ శాఖలలో ఉద్యోగస్తులు తమ ఉద్యోగంతో పనులలో తలమునకలై ఉంటారు. వారి నియమాలననుసరించి వారికర్తవ్యాన్ని నెరవేర్చుతుంటారు. ఇంతవరకు బాగానే ఉంది. కానిరాజకీయ ప్రమేయం, ఒత్తిడులవలన కొన్ని శాఖలలో ఇబ్బం దులెదురవుతుంటాయి. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అధికారంలో ఉన్నవారు ప్రస్తుత పనులు వారి కనుకూలంగా చేయకపోతే వారి ఆగ్రహానికి గుర వుతూ, కష్టాల పాలవకతప్పదు. అలాచేస్తే ప్రతిపక్షం వారు మేము అధికారం లోకొస్తే అంతు చూస్తామని వార్నింగులకు గురికాక తప్పదు. అందుకే చాలా మంది ఉద్యోగులు రకరకాల వ్యాధులతో హఠా న్మరణాలు చెందుతున్నారు. ఒత్తిడిని తట్టుకోలేని కొందరు వి.ఆర్.ఎస్ తీసుకొని బతుకునీడుస్తున్నారు. కోరి కొంతమంది కండూతితో తెగించి చేయాలనే చేస్తుంటారు. అట్టివారితోనే సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి. మొత్తం మీద ఉద్యోగులు అడకత్తెరలో పోక చెక్కలే కదా!

-డా. దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## పోలీస్ రిక్రూట్మెంట్‌లో న్యాయం చేయాలి

పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చేపట్టిన వేలాది ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రిలిమ్స్ అర్హత పరీక్షలో ఓసియేతరులకు కట్ ఆఫ్ మార్కులుతగ్గించిన ప్రభుత్వంఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అభ్యర్థు లను విస్మరించి వివక్షచూపడం సరికాదని తక్షణమే ఈడబ్ల్యూ ఎస్అభ్యర్థులకు కట్‌ఆఫ్ మార్కులుతగ్గించి న్యాయం చేయాలి. ఇటీవల తెలంగాణ పోలీసురిక్రూట్మెంట్ బోర్డు నిర్వహిస్తున్న పోలీసుఉద్యోగాలనియామకాల్లో పోస్టులభర్తీకి నిర్వహించే ప్రిలి మినరీ అర్హత పరీక్షలో రిజర్వేషన్లు గల ఓసియేతరులైన అభ్య ర్థులకు కట్‌ఆఫ్‌మార్కులుగా నిర్ణయించినప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్‌గల ఓసిసామాజికవర్గాల పేదలకు ప్రిలిమి నరీ అర్హత పరీక్షలో కట్‌ఆఫ్ మార్కులు తగ్గించకుండా నోటిఫికేషన్ జారీ చేయడంలో దాదాపు 30వేల మంది మెయిన్ పరీక్ష రాసే అర్హత కోల్పోయి నష్టపోతారు.

-కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రోడ్డు మరమ్మతులు చేపట్టండి

పుండు మీదకారం చల్లిన చందంగా అసలే పాడైపోయిన రోడ్లు భారీ వర్షాలకు మరింతగా పాడైపోయాయి. గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణీకు లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుప్రయాణాలు చేయ డానికి భయపడుతున్నారు. తక్షణమే ప్రభుత్వంస్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడగలరు.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బాలికల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి

**వరకట్న సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది. బాలికలు చదువుకోవడానికి అనువైన పూర్తిస్థాయి వాతావరణం ఇంకా ఏర్పడలేదు. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి విద్య ఏదోలా పూర్తి చేసినా, కళాశాల విద్య ఆడపిల్లలకు గగన కుసుమంలా మారింది. ఆర్థికఅవాంతరాలు దాటి చదువుకోవాలన్నా ఆడపిల్లలను భయాందోళనలకు గురిచేసే అనేక సంఘటనలు నేటి వ్యవస్థలో కొనసాగుతున్నాయి. ఇకనైనా ఈ అనైతిక స్వప్నజగత్తులో జీవించడం మాని, మానసిక వికాసంతో, వ్యక్తిత్వ వికాసంతో అభివృద్ధికిబాటలు వేసుకోవాలి. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి. బాలికా విద్యకు అన్నిఅడ్డంకులు తొలగిపోవాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచవ్యాప్తంగా నేటికీ 60 మిలియన్ల మందికిపైగా బాలికలు విద్యావకాశాలకు దూరంగా ఉన్నారు. 5-14 సంవత్సరాల మధ్య గల బాలికల్లో అధికశాతం మంది ఇంటి పనులకే పరిమితమైపోతున్నారు. చిన్న వయసులోనే లైంగిక హింసకు, వేధింపులకు బలైపోతున్నారు. తినడానికి సరైన తిండి లేక, ఆర్థిక స్థితిగతులు సరిగా లేక అనారోగ్య సమస్యలకు గుర వుతున్నారు. పాకిస్థాన్‌కు చెందిన మలాల యూజఫ్ జాయ్ అనే బాలిక ఉగ్రవాదుల బెదిరింపులకు సైతం లొంగక పాక్‌లో బాలికల విద్య కోసం విశేషంగా కృషిచేసి బాల్య దశలోనే నోబుల్ బహు మతి పొంది చరిత్రకెక్కిన విషయం గమనార్హం. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల ఏలుబడిలో బాలికలు అనేక అరాచకాలకు బలైపోతున్నారు. అమెరికా నిష్క్రమణతో అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల దమననీతి పునరావృతమైనది. అఫ్ఘానిస్థాన్‌లో మహిళలపట్ల కొనసాగుతున్న హింసను అరికట్టడంలో ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సమాజం ఘోరవైఫల్యం చెందడం ఆందోళనకరం. విద్య, వైద్య ఆరోగ్య సంబంధిత విషయాల్లో అడుగడుగునా బాలికల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టి బాలికలపట్ల సానుకూల దృక్పథం ప్రదర్శించడానికి ప్రతియేటా అక్టోబరు 11వ తేదీన అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుగుతున్నది. తల్లిదండ్రుల, పెద్దల సహకారంతో బాలికలు నిర్మాణాత్మక పంథాలో పయనించడానికి, సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా జీవించడానికి వివిధ రకాల దోపిడీల నుండి కాపాడడానికి, ఇతరులతో సమానంగా మరింత ఉన్నతంగా జీవించడానికి తగిన ఏర్పాట్లు చేయడం, ఈ విషయంలో బాలికలకు అవగాహన కలిగించడం బాలికా దినోత్సవ ప్రధాన లక్ష్యం. ఇప్పటికే వివిధ రకాల పథకాల ద్వారా బాలికల స్థితిగతులను మెరుగుపరచడం జరుగుతున్నది. కొన్నిదేశాలు మినహా దాదాపు ప్రపంచవ్యాప్తంగా బాలికావిద్యకు అనుకూలత లభిస్తున్నది. అయినప్పటికీ ఇంకా స్త్రీ అక్షరాస్యత మెరుగుపడలేదు. సమాజంలో బాలికలకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, లింగ సమానత్వం సాధించడంలో మరింత కృషి జరగాలి. బాలురతోపాటు బాలికలకు కూడా సమాన విద్యాసదుపాయాలను అందించడంతో కొంత వరకు బాలికల పరిస్థితుల్లో మార్పువచ్చింది. ఇటీవల భారత ప్రభుత్వం ఆడపిల్లల వివాహ వయోపరిమితిని 18-21 సంవత్సరాలకు పెంచడం జరిగింది. దీనివలనవారు వివాహాల చెర నుండి విముక్తి పొంది ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగ అవకాశాలు పొందడానికి వీలు కలుగుతుంది. ఏదిఏమైనప్పటికీ బాలికల తల్లిదండ్రుల్లోను, సమాజంలోను బాలికల అభివృద్ధిపట్ల సరైన అవగాహన కలగాలి. లేకపోతే ఎన్నిచట్టాలు తెచ్చినా, ఎన్ని సంస్కరణలు చేపట్టినా ఫలితం శూన్యం. సమానత్వం జన్మతః ప్రాప్తించిన సహజ సిద్ధమైన ప్రాథమిక హక్కు. ఇది ఎవరూ కాదనలేని సత్యం. అయితే సమాజం ఏర్పాటు చేసుకున్న కట్టుబాట్లు, నియమ నిబంధనలు కుల, మతపరమైన విశ్వాసాలు, అనాదిగా పాటిస్తున్నఆచార వ్యవహారాలు, ఆధిపత్య భావజాలం వంటి అంశాలు లింగ వివక్షతకు బీజం వేశాయి. స్త్రీ పురుషుల్లో నెలకొన్న సహజ సిద్ధమైన మానసిక, శారీరక పరిణామాలను ఆసరాగా తీసుకుని, ఆధిపత్యం చెలాయించాలనే ఆరాటం తలెత్తడం, నాటి కాలంలో నెలకొన్న సామాజిక రుగ్మతలు, కట్టుకథలు స్త్రీని మానసికంగా హింసించి, అబలగా చిత్రీకరించి, కేవలం వంటింటికే పరిమితం చేసేందుకు దోహదపడ్డాయి. మూఢవిశ్వాసాలు, నిరక్షరాస్యత ఆడపిల్లల పాలిట శాపంలా తయారైన నేపథ్యంలో భారతదేశంలోని



నేడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం

పలువురు సంఘసంస్కర్తలు తమ ఉద్యమాల ద్వారా, ప్రసంగాల ద్వారా, రచనల ద్వారాస్త్రీ స్వేచ్ఛకు ఊపిరిపోయడానికి శత విధాలా ప్రయత్నించి, కొంతమేరకు సఫలీకృతులైనారు. బెంగాల్‌కు చెందిన రాజా రామ్మోహన్ రాయ్ సతీసహగమన దురాచారంపై పోరాడి, వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. బాలికల విద్య కోసం విశేషకృషి చేశాడు. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ స్త్రీల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి విశేష కృషి చేశాడు. బహుభార్యత్వానికి వ్యతిరేకంగా, వితంతువివాహాలకు, బాలికల విద్యకు అనుకూలంగా ఉద్యమించాడు. జ్యోతిరావు ఫూలే, సావిత్రిభాయ్ ఫూలే 19వ శతాబ్దంలో బాలికల విద్య కోసం నిర్విరామ కృషి చేయడం జరిగింది. స్వామి వివేకానంద శిష్యురాలు సోదరి నివేదిత వివేకానంద ప్రేరణతో ఐర్లాండ్ నుంచి భారతదేశానికి వచ్చిబాలికల విద్య కోసం ఎంతగానో పాటుపడింది. గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం ద్వారా సామాజిక పరివర్తనకు ప్రయత్నించాడు. కందుకూరి వీరేశలింగం స్త్రీ విద్య కోసం, చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి, వితంతువులుగా మారిన బాలికల కోసం వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. తెలుగు సాహిత్యంద్వారా చలం ఆడవారి పట్ల సానుకూలవైఖరి ప్రదర్శించాడు. ఆర్యసమాజ స్థాపకుడుస్వామి దయానంద సరస్వతి కూడా స్త్రీవిద్య కోసం విశేషకృషి సల్పాడు. సరోజినీ నాయుడు ఒక స్త్రీవాది. ఆడవారి కోసం అహర్నిశలూ కృషి చేసి, నాటి కాలంలోనే మహిళల ఓటుహక్కు కోసం పోరాడిన వనితగా పేరుగాంచింది. ఇలా ఎంతోమంది మహనీయులు, సంఘసంస్కర్తలు అణగద్రొక్కబడుతున్న ఆడజాతికి పురుషులతో పాటు అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించడా నికి ఇతోధిక సహాయం చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పట్లో ఎన్టీరామారావు ప్రభుత్వం మహిళలకు తండ్రి ఆస్తిలోసమాన వాటా కల్పించింది. మహిళలకు రిజర్వేషన్ల విషయంలోను, సమాజంలో వారికి తగిన గౌరవం కల్పించడంలోను ఎన్టీరామారావు చూపిన చొరవ అభినందనీయం. పెరిగిన అక్షరాస్యతవలన ఉన్నత చదువుల వలన ఆడవారిని గౌరవించేసంస్కృతి కూడా పెరిగింది. అయినప్పటికీ ఇంకా పలుచోట్ల అర్థంలేని చాంధస భావాలు బాలికలను విద్యావకాశాలకు, అభివృద్ధికి దూరం చేయడం సిగ్గు చేటు. సుమారు 13 సంవత్సరాల నుండి 20సంవత్సరాలలోపు వయసును యవ్వనం లేదా యుక్తవయసు అంటారు. మానసిక పరిపక్వత రానిదశలో బాలికలపై పలురకాల హింస కొనసాగుతు న్నది. విద్యకు దూరం చేస్తూ, బాల్యవివాహాలు చేస్తూ బరువు దించుకుంటున్నామనే అపోహలో మనమున్నాం. ఆధునిక కాలంలో కూడా పాతకాలపు భావజాలం కొనసాగడం అవాంఛనీయం. గతంలో సమాజంలో అక్షరాస్యత లేక, మంచి చెడుల విచక్షణ తెలియక మూర్ఖంగా ప్రవర్తించే పరిస్థితులుండేవి. ఈ కారణంగానే కేవలం మూడు నాలుగేళ్ల వయసులోనే బాలికలకు వయసుడిగిన వారితో మనువు జరిపించి, భర్తపోయిన తర్వాత జీవితాంతం వితంతువుగా బతకమని ఆదేశించేవారు. ఒకవైపు కన్యాశుల్కం, మరోవైపు బాలికలపై లైంగిక హింస, బాల్యవివాహాలు ఒకటేమిటి ఎన్నో దురాచారాలకు బాలికలను బలితీసుకునే నాటికాలం నాటిపరిస్థితులువర్తమానంలో పెద్దగా అగుపించకపోయినా ఇంకా పలురుగ్మతలు ఆడపిల్లల వికాసానికి ప్రతిబంధకాలుగా తయారైనాయి. వరకట్న సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది. బాలికలు చదువుకోవడానికి అనువైన పూర్తి స్థాయి వాతావరణం ఇంకా ఏర్పడలేదు. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి విద్య ఏదోలా పూర్తి చేసినా, కళాశాల విద్య ఆడపిల్లలకు గగన కుసుమంలా మారింది. ఆర్థికఅవాంతరాలు దాటి, చదువుకోవాలన్నా ఆడపిల్లలను భయాందోళనలకు గురిచేసేఅనేక సంఘటనలు నేటి వ్యవస్థలో కొనసాగుతున్నాయి. ఇకనైనా ఈ అనైతిక స్వప్నజగత్తులో జీవించడం మాని, మానసిక వికాసంతో, వ్యక్తిత్వ వికాసంతో అభివృద్ధికిబాటలు వేసుకోవాలి. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి. బాలికా విద్యకు అన్నిఅడ్డంకులు తొలగిపోవాలి. ప్రపంచంతో పలు దేశాలు ఈనాటికీ బాలికలను కట్టుబానిసలుగా, ఆటబొమ్మలుగా చూస్తూ మానవత్వానికి ఘోరీ కడుతున్నారు. ఈ అనాగరిక, అమానుష పైశాచిక పర్వానికి స్వస్తి వాక్యంపలకాలి. ●

# విశ్రాంత బొగ్గు కార్మికుల జీవితాల్లో వెలుగునింపేదెవరు?

ఆళవందార్ వేణు మాధవ్

బాహ్య ప్రపంచానికి సంబంధం లేకుండా బొగ్గుపొరల్లోకి చొచ్చుకొని వెళ్లి ప్రకృతికి విరుద్ధంగా రాత్రనక, పగలనక కష్టపడి ఆటుసంస్థకు లాభాలు ఆర్జించేందుకు, ఇటు ప్రపంచానికి వెలుగు నింపేందుకు కృషి చేసిన సింగరేణి కార్మికుని బాధలు ఎన్నో ఉన్నాయి. పనిచేసిన కాలంలో యాజమాన్యం ఇచ్చే ప్రోత్సాహకాలు, బహుమతులు, బోనస్, ఉచిత నివాసం, ఉచిత కరెంట్, గ్యాస్ లాంటివి అనుభవించడంలో కార్మికుల పోరాటాలు ఎన్నో ఉన్నాయి. ఆనాడు గొప్ప జీతాలతో అనుభవించిన బొగ్గువిశ్రాంత కార్మికుల జీవితాల్లో చీకట్లు ముసురుకొని ఉన్నాయి. నేటి ధరలకు అనుగుణంగా పెన్షన్ పెరగకపోవడంతో ఎంతోమంది తీవ్ర అగచాట్లకు గురికావడం జరుగుతుంది. 1998లో ప్రవేశపెట్టిన కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం ప్రకారం కార్మికుడు దిగిపోయిన చివరి నెలలోని బేసిక్, కరవుభత్యంలో 25 శాతంను పెన్షన్‌గా నిర్ణయిస్తారు. ఇట్టి పెన్షన్ నిధిని కేంద్రబొగ్గు మంత్రిత్వశాఖ ఆధీనంలో ఉన్న కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ సభ్యులు పర్యవేక్షిస్తూ ఉంటారు. ఈ ట్రస్ట్‌బోర్డులో కార్మిక సంఘ ప్రతినిధులు కూడా ఉంటారు. 24 సంవత్సరాల క్రితం దిగిపోయిన కార్మికులకు వారి వేతనాలను బట్టి నిర్ణయించిన కనీసం పెన్షన్ 350 రూపాయలను ఇంతవరకు పెంచకపోవడం అమానుషం. ఇప్పటికీ మూడు వందలు, ఐదువందల రూపాయల పెన్షన్ తీసుకునేవారు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చెల్లించే వృద్ధాప్య పెన్షన్2,016 రూపాయల కన్నా తక్కువ పెన్షన్ లభించడం ఆశ్చర్యకరం. బొగ్గుపెన్షన్ తీసుకునేవారు ఆసరా పెన్షన్‌కు అర్హులుకారు. చాలా మంది దిగిపోయిన కార్మికులు వారి వారసులు, కుటుంబ సభ్యులు ఆలనా, పాలన సరిగా లేకపోవడం, కొంత మంది సెక్యూరిటీ గార్డులుగా, పండ్లు, కూరగాయల అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సర్వీస్‌లో ఉన్నప్పుడు దర్జాగా బతికిన వీరిని చూస్తే జాలి కలగకమానదు. పదవీ విరమణ పొందినప్పుడు లభించిన ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యూటీ సొమ్మును పిల్లల చదువులకు, వివాహాలకు హారతికర్పూరంలాగా కరిగిపోయాయి, కరిగిపోతున్నాయి. చేతిలో చిల్లిగవ్వలేకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారు. చాలీచాలని పెన్షన్‌తోపాటు అధిక వయోభారం వల్ల జబ్బులకు యాజమాన్యం జారీ చేసిన మెడికల్ కార్డ్ ద్వారా లభించే ఎనిమిది లక్షల రూపాయల బీమా నేటి వైద్య ఖర్చులకు ఏమాత్రం సరిపోవు. సింగరేణి ఏరియా ఆస్పత్రికి వెళ్లితే అక్కడ కూడా విశ్రాంత ఉద్యోగుల త్యాగాలను మరిచి వారివద్ద నుండి వైద్యఖర్చులు వసూలు చేయడం కడు శోషనీయం. కనీసం పెన్షన్ పెంచాలని, నేటి ధరలకు అనుగుణంగా కరవు భత్యంతో కూడిన పెన్షన్ పెంచాలని కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం 1998 ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమీక్షించి పెన్షన్ నిబంధనలను బొగ్గు సంస్థ యాజమాన్యాలు మరవడం బాధాకరం. చీకటి సూర్యులుగా జీవించిన వీరి జీవితాల్లో వెలుగు నింపేదెవరు? ●

# సర్వేలు ముందస్తు హెచ్చరికలా?

రమాప్రసాద్ ఆదిభట్ల

రెండువేల ఇరవై నాలుగులో జరగబోయే ఎన్నికల్లోఆంధ్రప్రదేశ్‌లో, ఏ రాజకీయ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ పార్టీ భవితవ్యం ఎలా ఉంటుంది? అనే అంశంమీద, తొందరపడిన సర్వే కోయిలలు, చాలా ముందుగానే కూతలు కూస్తున్నాయి. ఫలితంగా తరుచుగా ఏదోఒక సర్వే వస్తుండటం వింటున్నాం చూస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న రాజకీయ వాతావరణాన్ని, పరిస్థితులను నిశితంగా పరిశీలన చేస్తే సర్వేలు ఎక్కువగా జరగడానికి కారణాలు ఇట్టే మనకు అవగతమవుతాయి. ఎన్నికలముందు వివిధ సంస్థలు సర్వేలు చేయడం పరిపాటే. పోలింగ్ అయ్యేముందు వరకు క్రమం తప్పని కాలపరిమితి (టైమ్ ఇంటర్వెల్)తో ఓపీనియన్ పోల్స్, మూడ్ ఆఫ్ ది పీపుల్ సర్వేలు చేయడం రివాజే. అలాగే ఎన్నికల హడావుడి మొదలయ్యాక, ప్రీపోల్ సర్వేలు జరగడం పరిపాటే. పోలింగు నాడు ఓటు వేసిన తర్వాత, ఓటర్ నాడి పట్టుకునేందుకు ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడమూ ఎప్పటి నుంచో ఉన్నదే. పోలింగ్ అన్ని చోట్లా పూర్తయిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ మీడియాలో ప్రసారం కావటమూ, నిపుణుల అభిప్రాయాలు, వివిధ కోణాలలో చర్చోపచర్చలు ప్రసారం చేయడం కూడా మనం చూస్తున్నాం. కౌంటింగుకు ముందే ప్రజానాడిని పట్టుకునే ప్రయత్నంలో భాగమే ఈ సర్వేల ముఖ్యోద్దేశం. సర్వేలలో దేశ, రాష్ట్ర ప్రజల ఆలోచనాసరళి స్థూలంగా ప్రతిఫలిస్తుందని నిపుణులు భావిస్తారు. అయితే సర్వేలు నిర్వహించేసంస్థల, వ్యక్తుల సామర్థ్యం, నేపథ్యం, నిజాయితీ, సాధికారత, విశ్వసనీయత అనే అంశాలు సర్వే అంచనాలను ప్రభావితం చేస్తాయనే విషయాన్ని ఇక్కడ మనం గుర్తించాలి. సర్వేచేసే వ్యక్తులు, సంస్థలు, శాస్త్రీయ పద్ధతిలో నిష్పక్షపాతంగా, ఏవిధమైన ప్రలోభాలకూ లోనుకాకుండా, నిష్పాక్షికంగా నిర్దేశిత శాస్త్రీయ పద్ధతిలో సర్వేలు చేయాలి. ఆ రకంగా చేసిన సర్వేల అంచనాలు, ఫలితాలతో కొంచెం అటు ఇటుగా సరిపోయి ప్రజల మన్ననలు అందుకుంటాయి. సర్వే అంచనాలు ఫలితాలతో ఇంచుమించు సరిపోయే సందర్భాలు గతంలో అనేకం ఉన్నాయి. అదే సమయంలో అందుకు భిన్నంగా రాజకీయ పార్టీలకు తొత్తులుగా మారిన సంస్థలు, వ్యక్తులు చేసిన సర్వేలు, ఫలితాలు వచ్చినరోజున ప్రజల ముందు బొక్కబోర్లాపడి, అభాసుపాలైన సందర్భాలు కూడా గతంలో ఉన్నాయి. అలాంటి బోగస్ సర్వేలు ఇటు రాజకీయ పార్టీలకు, అటు అమాయకులు ఎందరో కోట్లాది రూపాయలు బెట్టింగుల రూపంలో కోల్పోయి, చేతులు బాగా కాల్చుకోవడానికి కారణమై, తీవ్రమైన నష్టాన్ని కలిగించాయి. ఫలితంగా సర్వేలు చేసిన సంస్థలు, గతంలో వారికున్న ఇమేజ్ కోల్పోయి, అమాంతం కుప్పకూలిపోయి, ఆ సంస్థలు కనుమరుగు కావడమూ మనకు ఎరుకే. ఆ సంస్థలకు సంబంధించిన పేరుపొందిన వ్యక్తులు, నాయకులు రాజకీయ సన్యాసం తీసుకొని తెరమరుగు కావటం కూడా మనకు తెలిసిన విషయమే. నిజానికి ప్రజల మూడ్ ఎలా ఉందో తెలుసుకోవాలనే ఆసక్తి, రాజకీయాలంటే ఇష్టం ఉన్న అందరికీ ఉంటుంది. పర్యవసానంగా సర్వేలు చేయాలనే తలంపు సర్వే సంస్థలకు కలగడమూ సహజ పరిణామమే. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్టుండి సర్వేల జోరెందుకు పెరిగిందో ఆలోచించాల్సిన అంశం. సర్వేలలో ముఖ్యమంత్రి జగన్‌కు అమాంతం అంతలా వ్యతిరేకత ఎందుకు పెరిగిపోయిందో అనేదీ ఆలోచించవలసిన విషయమే. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని కొంచెం ఆలోచన చేద్దాం. అన్ని దృక్కోణాలలో




కారణాలను కారకులను పరిశీలిద్దాం. రాజకీయ పార్టీల స్పాన్సర్డ్ సర్వేలు, ముందస్తు ఒప్పందపు సర్వేల ద్వారా వైకాపాలో అలజడి సృష్టించేందుకు చేసిన సర్వేలైనా కావొచ్చు. కాకపోతే ప్రజల్లో వైకాపా బాగా మసకబారిపోయిందనే భావన వైకాపా పార్టీలో కలిగించి, ఆ పార్టీలో అసంతృప్తిని రేకెత్తించి, పార్టీని అస్తవ్యస్త పరిస్థితులలోనికి నెట్టాలనే కొందరి రాజకీయ ఆలోచన కావొచ్చు. అదే సమయంలో జగన్ గ్రాఫ్‌బాగా తగ్గిపోయిందనే పాయింటుని, ప్రజలలోనికి బలంగా తీసుకుపోయి, ప్రజల్లో వైకాపాను మసకబారేలా చేయాలనే, రాజకీయపార్టీల అనైతిక రహస్య పొలిటికల్ ఎత్తుగడ కావొచ్చు. మరేదైనా అవవచ్చు. లేకపోతే ప్రజల్లో స్వల్ప కాలంలోనే వచ్చిన వ్యతిరేకతను ప్రతిబింబించే, నిజమైన ప్రజాభిప్రాయమైనా అవొచ్చు ఆ సర్వేలు. అయితే సర్వేలను ప్రజలు వ్యతిరేక భావనతో పరిగణించడానికి, ఈ విధంగా అనుమానించడానికి కారణాలు లేకపోలేదు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యద్భుతమైన రీతిలో 175అసెంబ్లీ స్థానాలకు 151 స్థానాలు గెలుచుకుని చారిత్రక విజయాన్ని వైకాపా మూటకట్టుకుంది. తర్వాత జరిగిన పంచాయతీ, మునిసిపల్, స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఎనభై శాతానికిపైగా ఓట్ షేర్ వైకాపా పొందింది. అదే దామాషాలో అత్యధిక స్థానాలను వైకాపా తన ఖాతాలో వేసుకుంది. తిరుపతి పార్లమెంట్, బద్వేలు, ఆత్మకూరు అసెంబ్లీలకు జరిగిన ఉప ఎన్నికలలో కూడా అత్యధిక మెజారిటీని వైకాపా సంపాదించుకుంది. అలాగే ఇదే సమయంలో ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా డైరెక్ట్ బ్యాంకు ట్రాన్స్ఫర్ ద్వారా మెజారిటీ ప్రజలకు అంటే ఎనభై శాతంపైగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌గ్రాఫ్ అమాంతం అంతలా పడిపోయే పరిస్థితులు/ మార్పులు కొత్తగా ఏమొచ్చాయి? అని ప్రజలు భావించే అవకాశమూ ఉంది. ప్రజలకు వచ్చే ఈ రకమైన ఆలోచనే, సర్వేలను అదోరకంగా ఏదోలా అనుకునేందుకు ఆస్కారం ఉంది. అయితే ఇదమిత్థంగా ఇదేనని ఈ సర్వేలగురించి ఏమీ చెప్పలేనిస్థితి. సానుకూలంగా గానీ ప్రతికూలంగా గానీ ఏమీ చెప్పలేని పరిస్థితి. కొంచెం లోతుగా ఆలోచన చేస్తే, సర్వేలను ప్రభావితం చేసే అంశాలు చాలా ఉంటాయి. తీసుకున్న సేంపిల్ సైజు, తీసుకున్న సేంపుల్ సంఖ్య, సంబంధించిన ప్రశ్నల తీరు, పరిగణనలోనికి తీసుకున్న వర్గాలు, సర్వే చేసిన సమయం, సర్వే ప్రత్యక్షంగా చేసేరా? ఫోనులో చేసేరా? శాస్త్రీయ పద్ధతిన సర్వే జరిగిందా, లేదా ఇత్యాధి తదనంతర విశ్లేషణా విధానం, ప్రాసెస్ ఎలా జరిగింది. సర్వే విశ్లేషణకు అవలంబించిన శాస్త్రీయ మోడల్ సూత్రాలు, సర్వే ఫలితాలు అంచనాలు వేయడంలో కీలక పాత్రను పోషిస్తాయి. అదేవిధంగా ప్రాథమిక అంశాలైన సేంపుల్ నిర్వహించే ఉద్యోగుల చిత్తశుద్ధి విశ్లేషకుల సామర్థ్యం, వారి అవగాహన, మొత్తం అంశాల సమన్వయం, ఎన్నికలకు మిగిలి ఉన్న సమయం, నిర్వాహకుల సాధికారత, నిజాయితీ, విశ్వసనీయత, వగైరా ఎన్నోఅంశాలు సర్వే అంచనాలు వేయడంలో ప్రభావితం చేస్తాయి. కాబట్టి సర్వే అంచనాలు వాస్తవ పరిస్థితిన ప్రతిబింబిస్తాయి అని కానీ, ప్రతిబింబించవు అని కానీ ఇతమిద్ధంగా ఖచ్చితంగా చెప్పలేం. అలా అని ఆషామాషీగా కూడా తీసుకోలేం. సర్వేలను తీసిపారేయలేం. ఏతావాతా సర్వే అంచనాలను ముందస్తు సూచికలుగా, హెచ్చరికలుగా రాజకీయ పార్టీలు భావించాలి. అవసరమైన తగుజాగ్రత్తలు తీసుకోవాలి. లోపాలను సవరించుకునే విజ్ఞత పార్టీలకుఉండాలి. స్వీయ నియంత్రణలో ఆత్మావలోకనం చేసుకోవాలి. సరైన దిశలో పార్టీని పటిష్టం చేసుకోవాలి. పార్టీశ్రేణులకు సరైన దిశానిర్దేశం చేయగలగాలి. ప్రజల మనసులను గెలుచుకునే దిశగా రాజకీయపార్టీలు తమ దృక్పథాన్ని మార్చుకోవాలి. తదనుగుణంగా ప్రజల అభిమానాన్ని రాజకీయ పార్టీలు మార్చుకునేందుకు ఈ సర్వేలను ప్రాతిపదికగా పార్టీలు భావించాలి. అన్ని రకాలైన ముందస్తు జాగ్రత్తలతో, ప్రణాళికలతో ముందుకు సాగవలసిన అవసరం అగత్యం అన్ని రాజకీయ పార్టీలకు ఎంతైనా అవసరం. ●



స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీతో...

## మలుపుతిప్పిన కుస్తీపోటీ!



**లక్నో, అక్టోబరు 10:** ఉత్తరప్రదేశ్ రాజకీయాలను తన కంటిచూపుతో శాసించిన సమాజ్‌వాదినేత ములాయంసింగ్ ఉన్నత విద్యతోపాటుక్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనేవారు. ఆగ్రా వర్సిటీనుంచి పాలిటిక్స్‌లో ఎంఎ చేసిన యాదవ్ ప్రముఖ సోషలిస్టునాయకుడు రామ్‌మనోహర్‌లోహియా సిద్ధాంతాలకు ప్రభావితులయ్యారు. ఆయన పర్యవేక్షణలోని ఉద్యమంలో భాగం అయి జైలుకు కూడా వెళ్లారు. అప్పటినుంచి ములాయం సింగ్ తక్కువ కాలంలోనే తిరుగులేని నేతగా ఎదిగారు. స్వతహాగా మంచి మల్లయోదుడు అయిన ములాయంసింగ్ ఒక కుస్తీపోటీ ఆయన జీవితాన్ని మలుపుతిప్పింది. జశ్వంత్‌నగర్‌లోజరిగిన రెజ్లింగ్‌మ్యాచ్‌లో సత్తా చాటిన ములాయం యునైటెడ్ సోషలిస్టుపార్టీనేత నాథూసింగ్‌ను ఆకర్షించారు. ములాయంను రాజకీయాలకు ఆయనే పరిచయంచేసారు. 1967 అసెంబ్లీ ఎన్నికల్లో నాథూసింగ్‌ములాయంకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. అప్పటినుంచి పదిసార్లు ఎమ్మెల్యేగాను, ఏడుసార్లు ఎంపిగా కూడా ఎన్నికయ్యారు. 1989లో మొదటిసారియుపి సిఎం అయిన ఆయన మూడు సార్లు యుపి సిఎంగాపనిచేసారు. ఒకపర్యాయం కేంద్ర రక్షణమంత్రిగా కూడా పనిచేసారు. పార్టీప్రతిష్టపెంచేందుకే ఆయన నిరంతరం తహతహలాడేవారు. తన రాజకీయ చతురతతో ప్రత్యర్థులకు చెక్‌పెట్టడం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య. అయితే కుటుంబంలో వచ్చిన వివాదాలు ఆయన్ను తీవ్రంగా కృంగదీశాయి. ఒకరకంగా ఆయన స్థాపించిన పార్టీయే ఆయన్ను రాజకీయాలకు దూరంచేసింది. 2012లో కొడుకు అఖిలేష్ యుపి సిఎం పగ్గాలుచేపట్టాక ములాయం కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. అఖిలేస్ ములాయం వర్గాలుగా చీలిక వచ్చింది. అఖిలేష్‌వర్గానికి ములాయం బంధువు ఎస్పీ జాతీయ ప్రధానకార్యదర్శి రామ్‌గోపాల్‌యాదవ్‌వర్గం మద్దతు ఉంది. ములాయం వర్గానికి ఆయన సోదరుడు శివ్‌పాల్ యాదవ్ మిత్రుడు అమర్‌సింగ్‌లు అండగా నిలిచారు. తర్వాతపార్టీలో ఎన్నో మార్పులుచేర్పులు, తగాదాలు వచ్చాయి. క్రమంగా పార్టీ అఖిలేష్ సమాజ్‌వాదీ పార్టీకి కొత్త జాతీయ అధ్యక్షుడయ్యారు. పార్టీతోపాటు యుపిలోనూ ములాయం పట్టుకోల్పోయారు.



కలాంతో..



మన్మోహన్‌తో..



జయలలితతో..



సోనియాగాంధీతో..

# యుపి నేతాజీ ఇకలేరు



## మోడీతో ఎంతో స్నేహం

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నాయకురాలిగా ఇందిరాగాంధీ తెరపైకి వచ్చిన సందర్భంలో తనను వ్యతిరేకించేవారిని అణచి వేయాలని చూశారన్న విమర్శలున్నాయి. ఆమె దేశ ప్రధానిగా తన స్థానాన్ని సుస్థిర పరచుకునే క్రమంలో 1975లో దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి(ఎమర్జెన్సీ) విధించారు. ఆ సమయంలో ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం విధించారు. దాంతో, ఆ సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ఉన్న ప్రస్తుత ప్రధాని మోడీ అజ్ఞాతంలోకి వెళ్లారు. విద్యార్థి నాయకుడిగా, ఆ తర్వాత జనసంఘ్(నేటి బిజెపికి పునాది) యువనేతగా ఉన్న వెంకయ్యనాయుడు జైలుకు వెళ్లారు. మరోవైపు లోక్‌నాయక్ జయప్రకాశ్‌నారాయణ పిలుపుమేరకు ప్రజాస్వామిక ఉద్యమంలో భాగస్వాములైన ఆనాటి యువ నేతలు ములాయంసింగ్‌యాదవ్, జైపాల్‌రెడ్డిలాంటివారు కూడా జైలు జీవితం గడిపారరు. ఎమర్జెన్సీ కాలాన్ని ఆనాటి ప్రతిపక్ష పార్టీలన్నీ( అప్పటి అధికార కాంగ్రెస్, దానికి మద్దతుదారుగా వ్యవహరించిన సిపిఐ మినహా) చీకటిరోజులుగా అభివర్ణిస్తాయి. ఆ సమయంలో ములాయం 19 నెలలపాటు జైలు జీవితం గడిపారు. ఆ చీకటి రోజుల జ్ఞాపకాలే ప్రధాని మోడీని, ములాయంకు సన్నిహితం చేశాయని చెప్పవచ్చు.. ప్రస్తుత రాజకీయ చిత్రపటంలో తమ రెండు పార్టీలు యుపిలో వైరి పక్షాలుగా ఉన్నప్పటికీ ములాయం మరణం పట్ల ప్రధాని మోడీ ఎంతో ఆత్మీయంగా స్పందించినతీరుకు ఆనాటి జ్ఞాపకాలే కారణమై ఉంటాయి.



## సంపదలోనూ దిట్ట

**లక్నో, అక్టోబరు 10:** ఉత్తరప్రదేశ్ రాజకీయాలకేకాకుండా దేశవ్యాప్త రాజకీయాల్లోకూడా తనదైన ముద్రవేసుకున్న ములాయం సింగ్ యాదవ్ తన కుటుంబానికి రాజకీయ వారసత్వాన్నేకాకుండా మంచి గుర్తింపును, అంతులేని సంపదను కూడా అందించారు. ములాయంసింగ్‌యాదవ్‌కు కోట్లాదిరూపాయల ఆస్తులున్నాయి అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్(ఎడిఆర్)నివేదికప్రకారం 2019 నాటికిములాయంసింగ్ యాదవ్ ఆస్తుల విలువ 20 కోట్లరూపాయలకంటే ఎక్కువ.అచయితే ఆయనకు ఆస్తులేకాదు రెండుకోట్ల అప్పుకూడా ఉంది. మొత్తంగా ఆస్తుల విలువ 20,56,04, 593 రూపాయలుకాగా ఆయనకు రెండుకోట్లకుపైగా రుణం ఉంది. ఆ అప్పును తన కొడుకు అఖిలేష్ యాదవ్దగ్గరనుంచే తీసుకున్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో చూపించారు. 2017:18లో ఆయన దాఖలుచేసిన అఫిడవిట్‌ప్రకారం ఆయన ఆదాయం 32,02,615 రూపాయలు. ఆయన భార్య సాధనా యాదవ్ వార్షికాదాయం రూ.25,.61 లక్షలు. ములాయం సింగ్‌యాదవ్ దగ్గర స్థిర,చర ఆస్తులు 16.75 కోట్లకుపైగా ఉన్నాయి. ఇక బ్యాంకులు ఎన్‌బిఎఫ్‌సిల్లో రూ.40,13,928 రూపాయల డిపాజిట్లు ఉన్నాయి. ఆయన పేరుమీత రూ.9,52,298 విలువైన ఎల్‌ఐసి, ఇతర బీమాపాలసీలున్నాయి.

## 1996లోనే ప్రధాని అవకాశం

**న్యూఢిల్లీ:** సుదీర్ఘ రాజకీయ చరిత్రతో నేతాజీగా పేరుగాంచిన ములాయం సింగ్ యాదవ్‌కు ఓసారి ప్రధానమంత్రి అయ్యే అవకాశం కూడా వచ్చింది. కానీ, కొందరు నేతలు అభ్యంతరం చెప్పడంతో వచ్చిన అవకాశం చేజారింది. అందుకు సంబంధించిన ఘటన 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగింది. ఆ ఎన్నికల్లో అధికారం చేపట్టడానికి ఎవరికీ తగినంత మెజార్టీ రాలేదు. బిజెపికి 161, కాంగ్రెస్‌కు 141 సీట్లు వచ్చాయి. అతిపెద్ద పార్టీ నేతగా ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి సీనియర్ నేత అటల్‌బిహారీ వాజ్‌పేయికి రాష్ట్రపతి నుంచి ఆహ్వానం వచ్చింది. వాజ్‌పేయి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, ఆయన ప్రభుత్వం లోక్‌సభలో బలనిరూపణ చేసుకోలేని స్థితిలో 13 రోజులకే కుప్పకూలింది. 1989లోనూ దాదాపు అలాంటి పరిస్థితే తలెత్తింది. ఆ సమయంలో విపి సింగ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. విపి సింగ్ ప్రభుత్వం 11 నెలలకే కూలిపోయింది. ఆ ఘటనతో విపి సింగ్ పట్ల దేశవ్యాప్తంగా ఓబిసిల్లో సానుభూతి పవనాలు వీచాయి. ఆ నేపథ్యంలో 1996లోనూ కాంగ్రేసేతర పక్షాల చూపంతా విపి సింగ్‌పై పడింది. దాంతో, అందరి చూపూ ములాయంసింగ్ యాదవ్‌వైపు మళ్లింది. ఆ సమయంలో ప్రధాని పదవి కోసం లాలూప్రసాద్‌యాతవ్ కూడా ఆశపడ్డారు. అయితే, అప్పటికే లాలూపై బీహార్‌లో దాణా కుంభకోణం వెలుగు చూడటంతో ఆయణ్ని ప్రధాని రేస్ నుంచి తప్పించారు. దాంతో, ములాయంకు దాదాపు లైన్ క్లియరైంది. తగిన నేతను ఎంపిక చేసే బాధ్యతను సిపిఐ(ఎం) సీనియర్ నేత హారికిషన్‌సింగ్ సూర్జిత్‌కు అప్పగించారు. ములాయంవిషయంలో పార్టీలను సూర్జిత్ ఒప్పించగలిగారు. కాగా, ఈ ప్రతిపాదనను లాలూతోపాటు శరద్‌యాదవ్ వ్యతిరేకించారు. దాంతో, ములాయంకు ప్రధాని అయ్యే అవకాశం చేజారింది.

## పేద రైతు కుటుంబంలో పుట్టి..

సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్, దాదాపు40 రోజులకుపైగా గురుగావ్‌లోని మేదాంత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆరు దశాబ్దాలకుపైగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో మూడు పర్యాయాలు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఏడుసార్లు ఎంపీగా, పది సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి కేంద్రమంత్రిగానూ సేవలందించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. రాజకీయ మల్లయోధుడిగా పేరొందిన ములాయం సింగ్ యాదవ్ నవంబర్ 22, 1939లో యుపిలోని ఇటావా జిల్లా సైఫయి గ్రామంలో ఓ పేద రైతు కుటుంబంలో పుట్టారు. ఆగ్రా వర్సిటీ పరిధిలోని బీఆర్ కళాశాల నుంచి పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రీ అందుకున్నారు. అనంతరం కర్హెల్‌లో లెక్చరర్‌గానూ పనిచేశారు. రెజ్లింగ్ పట్ల ఎంతో మక్కువ ప్రదర్శించే ములాయం, అనంతరం రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి రాజకీయమల్లయోధిడిగా ఎదిగారు. ములాయం మొదట మాలతిదేవిని వివాహమాడారు. వారికి 1973లో అఖిలేష్ జన్మించారు. 2003లో మాలతీ దేవి కన్నుమూయగా అనంతరం సాధనా యాదవ్‌ను పెళ్లి చేసుకున్నారు. ఇటీవల సాధన యాదవ్ కూడా కన్నుమూశారు. మొదటి భార్య కుమారుడు అఖిలేష్ యాదవ్ కాగా, రెండో భార్య సాధనా యాదవ్‌కు ప్రతీక్ యాదవ్ ఉన్నారు. ప్రతీక్ యాదవ్ సతీమణి అపర్ణా యాదవ్ ఇటీవల ఉత్తరప్రదేశ్ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు.

**లక్నో, అక్టోబరు 10:** సమాజ్ వాదీ పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రేమతో నేతాజీగా పిలుచుకునే ములాయం 1960లలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. అనంతరం దేశంలో తిరుగులేని ప్రజా నాయకుడిగా ఎదిగారు. 1967 లో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో కాలుపెట్టారు. ఆ తర్వాత రాజకీయాల్లో తన జైత్రయాత్రను కొనసాగించారు. 1996 లో తొలిసారిలోక్‌సభకు ఎన్నికైన ఆయన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో 1996 నుంచి 1998 మధ్య దేశ రక్షణశాఖ మంత్రిగా సేవలందించారు. అనంతరం మూడు పర్యాయాలు సిఎంగా పనిచేశారు. 1989 నుంచి 1991 వరకు తొలిసారి సిఎంగా కొనసాగగా, 1993 నుంచి 1995 వరకు, చివరగా 2003 నుంచి 2007 వరకు యుపి సిఎంగా సేవలందించారు. దేశంలో ప్రభుత్వాల ఏర్పాటులో గానీ, అధికార కూటమికి వ్యతిరేకంగా విపక్షాలను ఏకం చేయడంలో గానీ ములాయం నిర్మాణాత్మక పాత్ర పోషించారు.



**19 నెలలు నిర్బంధంలో..**

సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర్ లోహియా సిద్ధాంతాలకు ఆకర్షితుడైన ములాయం చిన్న వయసులోనే రాజకీయాల వైపు ఆసక్తి కనబరిచారు. సర్వశ్రీ మధు లిమాయే, రామ్ సేవక్ యాదవ్, కర్పూరి ఠాకూర్, జనేశ్వర్ మిశ్రా, రాజ్ నారాయణ్ వంటి వ్యక్తులతో పరిచయం తర్వాత 15 యేళ్ల వయసులోనే రాజకీయాల్లో చేరారు. మాజీ ప్రధానులు చౌదరి చరణ్ సింగ్, విపి సింగ్, చంద్రశేఖర్ పనితీరుతో ప్రేరణ పొందారు. కార్మికులు, రైతులు, వెనకబడిన వర్గాలు, మైనార్టీలు, విద్యార్థుల సంక్షేమం, హక్కుల రక్షణ కోరుతూ ములాయం అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. విద్యార్థి దశలో 1962 నుంచి 1963 వరకు ఇటావా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన సమయంలో అరెస్టయి జైలుకు వెళ్లిన ములాయం, 19నెలల పాటు నిర్బంధంలో ఉన్నార. 1977లో తొలిసారి మంత్రి అయ్యారు. సహకార, పశుసంవర్ధకశాఖ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత 1980లో లోక్‌దళ్ పార్టీ అధ్యక్షుడిగా అయ్యారు. ఈ పార్టీ తర్వాత జనతాదళ్‌లో భాగమైంది. 1982లో ఉత్తరప్రదేశ్ శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా ఎన్నికైన ఆయన, 1985 వరకూ ఆ పదవిలో కొనసాగారు. లోక్‌దళ్ పార్టీలో చీలిక ఏర్పడిన తర్వాత క్రాంతికారి మోర్చా పార్టీనిస్థాపించారు. ఆ తర్వాత 199లో కేంద్రంలోని విపి సింగ్ ప్రభుత్వం పడిపోవడంతో చంద్రశేఖర్ సారథ్యంలోని జనతాదళ్ పార్టీలో ములాయం చేరారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో యుపి ముఖ్యమంత్రిగా కొనసాగారు. తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో 1991లో కాంగ్రెస్ తన మద్దతును ఉపసంహరించుకుంది. దీంతో యుపి అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ములాయం సింగ్ పార్టీపై బిజెపి గెలిచింది. తర్వాత 1992లో ములాయం సింగ్ సమాజ్ వాదీ పార్టీని స్థాపించారు. 1993లో జరిగిన ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీతో పొత్తుపెట్టుకొని గెలిచారు. దీంతో కాంగ్రెస్, జనతాదళ్ మద్దతుతో రెండోసారి ముఖ్యమంత్రిగా ములాయం ఆశీనులయ్యారు. మిత్ర పక్షాలతో విభేదాలు రావడం వల్ల 1995లో ఆయన ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోయారు. ఇక 2002లో బిజెపితో కలిసి మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2003లో బిజెపి తన మద్దతు ఉపసంహరించుకోవడంతో ఆ ప్రభుత్వం పడిపోయింది. దీంతో రాజకీయ వ్యూహ పరిణతి ఉన్న ములాయం రెబల్ ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు.



స్వర్గీయ ప్రధాని పివి నరసింహారావుతో..

## ఒడిదుడుకుల వైవాహిక జీవితం



**లక్నో, అక్టోబరు 10:** యుపి మాజీ సిఎం ములాయంసింగ్ యాదవ్ వ్యక్తిగత జీవితంలో కూడా అనేక ఒడిదొడుకులు చవిచూసారు. యాదవ్ రెండుసార్లు వివాహంచేసుకున్నారు. మొదటి భార్య మాల్తీదేవి బతికుండగానే సాధన గుప్తాతో సహజీవనంచేసారు. మాల్తీదేవి కొంతకాలం అనారోగ్యంతో బాధపడి 2003లో మరణించారు. సమాజ్‌వాదిపార్టీ చీఫ్ యుపి మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్ వీరికి ఏకైక కుమారుడు. ములాయం 2007లో తన ఆదాయానికి సంబంధించి సుప్రీంకోర్టులో అఫిడవిట్‌దాఖలుచేసారు. అందులోనే ఆయన తన రెండోభార్య సాధానగుప్తా తొలిసారి వెలుగులోకి వచ్చింది. అఫిడవిట్‌లోప్రతీక్‌యాదవ్ వారి కుమారుడని ములాయంసింగ్ అన్నారు. ప్రతీక్ యాదవ్ సాధనా గుప్తాకు తన మొదటిభర్తకు పుట్టిన బిడ్డ. ప్రతీక్‌పుట్టిన రెండేళ్లకే సాధన చంద్రప్రకాష్ విడిపోయారు. విడాకుల తర్వాత గుప్తాకు ములాయంతో పరిచయం ఏర్పడింది. ములాయం తల్లి మూర్తిదేవి అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో సాధనగుప్తా అమెను చూసుకునేవారు. మూర్తిదేవికి ఒక నర్సు తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వబోతే సాధనా అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ములాయంసింగ్ సాధన అంటే ఇష్టపడ్డారు. 2003లో తన భార్య మాల్తీదేవి మరణించిన తర్వాతనే ములాయంసింగ్ తనభార్య సాధనకు భార్యహోదా కల్పించారు. తర్వాత కాలంలో సాధనగుప్తా తన కుమారుడుప్రతీక్‌కూడా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రతీక్‌భార్య అపర్ణాయాదవ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసారు.





# గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

## 9 జిల్లాల్లో త్వరలో ప్రారంభం

## 133 మంది మిడ్‌వైఫరీ నర్సులకు పోస్టింగ్స్

### వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9 జిల్లాల్లో గర్భిణీలకు త్వరలోనే న్యూట్రిషన్ కిట్స్‌ను పంపిణీ చేయనున్నట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలి వరీలు పెరగాలని.. సీ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. శిక్షణను పూర్తి చేసుకున్న 133 మంది మిడ్ వైఫరీ నర్సులకు పోస్టింగ్ ఇవ్వనున్నట్టు చెప్పారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్స్, ఏఎన్ఎం, ఆశాల పనితీరుపై నెలవారీ నిర్వహించే సమీక్షను మంత్రి హరీష్ రావు సోమవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావుతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 9 జిల్లాల్లో రక్తహీనత, పోషకాహార లోపం ఉన్న గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్‌ను అందజేయనున్నట్టు మంత్రి హారీష్‌రావు తెలిపారు. త్వరలో 56 టిఫ్పా స్కాన్ మిషన్లు అందుబాటులోకి రానున్నాయని.. వాటి ద్వారా గర్భిణీలకు అవసరమైన స్కానింగ్‌లను చేయాలన్నారు. స్కానింగ్‌ల కోసం బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డెలివరీ తేదిని ముందే గుర్తించి 104 వాహనంలో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయించాలన్నారు. రాష్ట్రంలో 6 జిల్లాల్లో అత్యధికంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో 45 శాతం డెలివరీలు జరిగాయన్నారు. నిజామాబాద్, సూర్యాపేట, హన్మకొండ, జగిత్యాల, కరీంనగర్, మంచిర్యాల జిల్లాల్లోని ప్రైవేటు ఆసుపత్రుల్లో డెలివరీలు జరిగిన సబ్ సెంటర్లు 399 వరకు ఉన్నాయన్నారు. ఈ సబ్‌సెంటర్లలో ఎందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో డెలివరీలు ఎక్కువగా జరిగాయో పరిశీలించి.. వచ్చే నెలలో అలా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. మెదక్, ములుగు జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 80 శాతం జరిగినప్పుడు మిగిలిన జిల్లాల్లో ఎందుకు జరగడం లేదనేది పరిశీలించాలని.. జిల్లా అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే 100కు 100 శాతం డెలివరీలు జరిగేలా చూడాలని మంత్రి సూచించారు. గత నెలలో రాష్ట్రంలో 57.99 శాతం సీ సెక్షన్ ఆపరేషన్లు జరిగాయని.. రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాల్లో అత్యధికంగా సీ సెక్షన్ ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. హన్మకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల్లో అత్యధికంగా జరుగుతున్న సీ సెక్షన్ ఆపరేషన్లను అరికట్టాలన్నారు. తల్లి, బిడ్డలకు ప్రమాదమని వైద్యులు నిర్ధారిస్తే తప్ప సీ సెక్షన్ ఆపరేషన్లు జరగకుండా, నార్మల్ డెలివరీ చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మిడ్ వైఫరీ నర్సులు 133 మంది 18 నెలల శిక్షణను పూర్తి చేసుకుని విధుల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వారికి త్వరలోనే పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్టు మంత్రి హరీష్ రావు తెలిపారు.

డెలివరీ అనంతరం తల్లి, బిడ్డలను 104 అమ్మఒడి వాహనంలో జాగ్రత్తగా ఇంటి దగ్గర దింపాలన్నారు. బిడ్డపుట్టిన తర్వాత ఇమ్యునైజేషన్ క్యాలెండర్ ప్రకారం తప్పకుండా టీకాలు, వ్యాక్సిన్‌లు అందేలా చూడాలన్నారు. రాష్ట్రంలో వర్షాలు బాగా కురిసిన నేపథ్యంలో చెరువులు, కుంటలు, బావులు, గుంతల్లో నీరు చేరి దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని.. వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని.. అటువంటి వాటిని నివారించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. టీ డయాగ్నసిస్ కేంద్రాలకు 6 పీహెచ్‌సీలు అత్యల్పంగా శాంపిల్స్ పంపిస్తున్నాయని.. వాటిపై జిల్లా వైద్యాధికారులు, పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్‌కు నివేదిక ఇవ్వాలన్నారు.

# మూడో క్వార్టర్‌లో రూ.8,578 కోట్ల అప్పు సేకరణ

### 2022-23లో గత నెల వరకూ 20 కోట్లు సేకరణ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు నుండి డిసెంబరు నెల వరకూ మూడో క్వార్టరుకు సంబంధించి బహిరంగ మార్కెట్‌లో 8,578 కోట్ల రూపాయల మేర అప్పులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. బాండ్లను వేలం వేయడం ద్వారా ఈ మొత్తాన్ని సమకూర్చుకోనుంది. ఈ మేరకు వీటికి సంబంధించిన వివరాలను రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పించింది. వీటి వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఈ నెల 3వ తేదీన ఇప్పటికే 2,500 కోట్ల రూపాయల మేర అప్పు సేకరించగా, ఇదే నెల 11వ తేదీన 500 కోట్ల రూపాయలు, 25వ తేదీన 500 కోట్ల రూపాయలు, నవంబరు నెల 1వ తేదీన 1,500 కోట్ల రూపాయలు, ఇదే నెల 15వ తేదీన 1,000 కోట్ల రూపాయలు, 29వ తేదీన 500 కోట్ల రూపాయలు, డిసెంబరు నెల 6వ తేదీన 1,500 కోట్ల రూపాయలు, ఇదే నెల 13వ తేదీన 578 కోట్ల రూపాయల మేర బాండ్ల వేలం ద్వారా బహిరంగ మార్కెట్‌లో ఈ అప్పులను తీసుకోనున్నట్లు తెలిపింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు కార్టర్ల కాలానికి అంటే ఏప్రిల్ నుండి సెప్టెంబరు నెల వరకూ తెలంగాణ ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో 20 వేల కోట్ల రూపాయల చొప్పున అప్పులు చేసింది.

# రాజగోపాల్‌రెడ్డి ఆస్తుల విలువ రూ.222.67 కోట్లు

### మునుగోడు ఉప ఎన్నిక.. 11 నామినేషన్లు దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** నల్లగొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నది. సోమవారం 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి మూడు సెట్లు,కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. మిగతా నామినేషన్లను స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేయగా, ఇప్పటి వరకు 17 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మునుగోడు ఉప ఎన్నికల కోసం ఈనెల 7న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. ఈనెల 14తో నామినేషన్ల దాఖలుకు గడువు ముగియనున్నది. నవంబర్ 3న ఎన్నికలకు పోలింగ్ జరుగనుండగా... 6న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాజగోపాల్‌రెడ్డి నామినేషన్‌లో భాగంగా ఆయన తన ఆస్తుల వివరాలను అఫిడవిట్ రూపంలో జత చేశారు. ఈ అఫిడవిట్ ప్రకారం కోమటిరెడ్డి ఆస్తుల విలువ రూ.222.67 కోట్లుగా తేలింది. కోమటిరెడ్డి తనకు రూ.61.5 కోట్లు అప్పులుగా ఉన్నట్లుగా కూడా వెల్లడించారు.

# మోడీ కేవలం గుజారాత్‌కే ప్రధాని

### మంత్రి కెటిఆర్ సెటైర్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు ట్విట్టర్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ట్విట్టర్ వేదికగా బిజెపిపై మండిపడ్డారు. గుజరాత్‌కు కేటాయించిన నిధులపై వచ్చిన ఒక కథనాన్ని ట్విట్టర్‌లో పోస్టు చేశారు. తనదైన శైలిలో సెటైర్ వేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గుజరాత్‌కు, గుజరాత్ కోసం గుజరాత్ ప్రధానిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇది ప్రజాస్వామ్యమా లేక మోడి స్వామ్యమా అంటూ కెటిఆర్ ప్రశ్నించారు. గుజరాత్ కోసం చేసిన ప్రకటనలు తాయిలాలు కావా అంటూ ట్విట్టర్‌లో నిలదీశారు.

# కామన్ పిజి ఎంట్రన్స్ కౌన్సెలింగ్ 15 వరకు పొడిగింపు

### 18 వరకు ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)- 2022 కౌన్సెలింగ్ ప్రక్రియ 15 వరకు కొనసాగనుంది. సీపీజీఈటీలో అర్హత సాధించిన అభ్యర్థులు సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 10 వరకు సర్టిఫికెట్ల ఆన్‌లైన్ వెరిఫికేషన్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సీపీజీఈటీ-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి సెప్టెంబర్ 27న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదట ప్రకటించినట్టుగా నేటితో రిజిస్ట్రేషన్ పూర్తికానున్న నేపథ్యంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 15 వరకు పొడిగించారు. అక్టోబర్ 18న వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అభ్యర్థులు తమ వివరాలను పరిశీలించుకొని తప్పులను సరిచేసుకొని ఎడిట్ చేసుకోవడానికి అక్టోబర్ 18న అవకాశం కల్పించారు. అక్టోబర్ 19 నుంచి 21 వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్ కోసం అక్టోబర్ 22న అవకామిచ్చారు. అక్టోబర్ 26న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన అభ్యర్థులు అక్టోబర్ 31 వరకు ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయడానికి అవకాశం కల్పించారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, జేఎన్‌టీయూ, తెలంగాణ మహిళా యూనివర్సిటీ కలిపి మొత్తం 8 యూనివర్సిటీల్లో పీజీ, ఇంటిగ్రేటెడ్, పీజీ డిప్లమా కోర్సులు కలిపి 50 పీజీ సబ్జెక్టుల్లో ప్రవేశాల కోసం సీపీజీ ఈటీ-2022ను నిర్వహించారు. రాష్ట్రంలో 8 యూనివర్సిటీల్లో కలిపి 45,003 పీజీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# కాంగ్రెస్‌తో లబ్ధిపొంది వెన్నుపోటు పొడిచిన పార్టీ మజ్లిస్: నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌తో లబ్ది పొంది వెన్నుపోటు పొడిచిన పార్టీ మజ్లీస్ అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ బిజెపి ఎదుగుతుందని మజ్లీస్ నాయకుడు ఎంపి అసదుద్దిన్ ఓవైసి కాంగ్రెస్‌ను హెచ్చరించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో అప్రమత్తంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రయత్నం ఒకరిని అడ్డుకోవాలని కాదని, దేశంలో ప్రజాస్వామ్యం, మత సామరస్యాన్ని రక్షించి ప్రజల్లో సోదరభావం పెంచడానికే అన్నారు. మతతత్వ పార్టీఅయిన ఎంఐఎం తన ఎదుగుదలకు అర్రులు చాస్తూ మరో మతతత్వా పార్టీ బిజెపి ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. ఉత్తర భారతదేశంలోని బిహార్, మహారాష్ట్ర రాష్ట్రాలలో కాంగ్రెస్‌ను బలహీన పరచడానికి ఎన్నికల్లో పోటీచేసి బిజెపికి బి టీంగా పని చేసిన చరిత్ర మజ్లీస్‌ది అన్నారు. దేశంలో జాతీయ స్థాయి బిజెపినిఎదుర్కొనే సత్తా ఉన్నపార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని తెలిసి కూడా మజ్లీస్, టిఆర్ఎస్‌తో ఎందుకు చేతులు కలిపినట్లు, ఏమి సాధించినట్లు అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ బిఆర్ఎస్ ప్రకటించిన మరుక్షణమే మద్దతు ప్రకటించిన అసద్,జాతీయ స్థాయిలో బిజెపిని ఎదుర్కొనే సత్తా టిఆర్ఎస్‌కు ఉందని నమ్ముతున్నాడా? అన్నారు. చిత్తశుద్ధి ఉంటే మజ్లీస్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలి అన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బ తీయడానికి కాంగ్రెస్ నాయకులపై ఈడి, సిబిఐ దాడులు చేస్తున్న బిజెపి ప్రభుత్వం, టిఆర్ఎస్, మజ్లీస్ నాయకులపై కన్నెత్తి చూడకపోవడం లోపాయికారి ఒప్పందానికి నిదర్శనం కాదా అన్నారు.

# భూబాధితులకు న్యాయం కోసం పోరాటం

### టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:** గిర్మాపూర్ రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం స్పష్టం చేశారు. త్రి బుల్ ఆర్ (ఆర్ఆర్ఆర్)లో భూములు కోల్పోతున్న రైతుతో కలిసి గిర్మాపూర్ నుండి సంగారెడ్డి వరకు సోమవారం ఆర్ఆర్ఆర్ పాదయాత్రగా వచ్చి సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యాక్రమంలో కలెక్టర్ శరత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం పెంచుకోవడానికి అలైన్మెంట్ మార్చి రైతులకు నష్టం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో మా జిల్లా, మా ఓట్లు అనే సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు భూములు కోల్పోతున్న రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు.

# పోషకాహార భద్రతే ప్రధాన లక్ష్యం

- మిల్లెట్స్ అంతర్జాతీయ సంవత్సరంగా 2023
- ఇక్రిశాట్ పాలక మండలి తీర్మానం

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ఆహారం, పోషకాహార భద్రతే ప్రధాన లక్ష్యంగా ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ద సెమీ ఎరిడ్ ట్రాఫిక్స్ (అంతర్జాతీయ సగటు శుష్క ఉష్ణ మండల పంటల పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్) పనిచేయాలని నిర్ణయించింది. మిల్లెట్స్ 2023 అంతర్జాతీయ సంవత్సరంగా జరుపుకునేందుకు ఐక్యరాజ్యసమితి సిద్ధమవుతుండగా, ఇందులో ఇతర జాతీయ భాగస్వామ్యులతో కలసి పనిచేయాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ కార్యాలయంలో సోమవారం 103వ పాలకమండలి సమావేశం జరి గింది. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా పోషకాహారం నిమిత్తం చిరుధాన్యాల ప్రాముఖ్యతను ప్రపంచ దృష్టికి తీసుకెళ్ల నుంది. ఆఫ్రికా, ఆసియా లోని ఉష్ణమండల ప్రాంతాల్లో గ్రామీణ పేదల జీవి తాలను, వారి జీవనోపాధిని మెరుగుపరచే పరిశోధనల ఆవశ్యకతను గుర్చి ప్రస్తావిం చారు. ఉష్ణమండల పొడి భూము లకు అనువైన, వాతావరణ మార్పు లను తట్టుకునేలా మినుములు, జొన్న, చిక్కుళ్ల వంటి పంటలకు ప్రాధాన్యత కల్పించ నుంది.



ప్రస్తుత, భవిష్యత్‌లో ఎదురైన క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తీర్మానించింది. ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన ఛైర్మన్ నప్రొఫెసర్ పింగళి ప్రభు, వైస్ ఛైర్మన్ డాక్టర్ హిమాన్షు పథక్, డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వీలిన్ హగ్స్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తోపాటు, ప్రొఫెసర్ యాయేకెనెగస్సా మా, డాక్టర్ యిల్మాకెబెడే, ఫోలాషాడే ఒగుండే, కాధీరేడ్, డాక్టర్ లారీటో లెఫ్సన్, డాక్టర్ రెజిన్ అండర్సన్, డాక్టర్ జిమ్ గ్రాడ్‌ఫ్రే, బోర్డ్ అబ్జర్వర్ డాక్టర్ బోనీ మెక్లాఫెర్టీ పాల్గొన్నారు.

# మునుగోడులో ఓటు అడిగే హక్కు బిజెపికి లేదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలో ఓటు అడిగే హక్కు బీజేపీకి లేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర క్యాదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణ పట్ల కడుపునిండా ద్వేషం, హృదయం నిండా ద్రోహం ఉన్న ప్రధాని నరేంద్రమోడీకి మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీకి ఓటు వేయమని అడిగే హక్కు లేదన్నారు. తలుపులు, కిటికీలు మూసివేసి, పెప్పర్ స్ప్రేతో ఆంధ్రప్రదేశ పునర్విభజన చట్టాన్ని చేశారని.. తల్లిబిడ్డలను విడదీశారని అవహేళన చేసే పద్ధతిలో నరేంద్ర మోడీ వ్యాఖ్యలు తెలంగాణ పట్ల ఆయనకున్న ద్వేషానికి అద్ధ పడుతుందన్నారు. తెలంగాణ పట్ల ఉన్న వివక్ష వల్లనే విభజన చట్టంలోని ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. అటువంటి బీజేపీ నేడు మునుగోడులో ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతుందని కూనంనేని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పలేమని తెలంగాణ బిడ్డయిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారని.. ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఎలాంటి సహాయం అందించని బీజేపీ ఏ ముఖం పెట్టుకొని మునుగోడులో ఓట్లు అడుగుతుందన్నారు. వేల కోట్ల రూపాయలకు అమ్ముడుపోయిన రాజగోపాల్‌రెడ్డి నోటిని అదుపులో పెట్టుకో వాలని కూనంనేని హెచ్చరించారు. కమ్యూనిస్టుల చరిత్ర రాజగోపాల్‌రెడ్డికి తెలియదన్నారు. రాజగోపాల్‌రెడ్డి లాంటి దొరలను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని సాంబశివరావు గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఓట్లతో గెలిచినప్పుడు కమ్యూనిస్టులు దేవుళ్లని.. ఇప్పుడు ఎలా కమ్యూ నిస్టులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. రూ. 24వేల కోట్లకు అమ్ముడుపోయిన రాజ గోపాల్‌రెడ్డి సిగ్గు లేకుండా కమ్యూనిస్టులపై తప్పుడు ప్రచారం చేస్తు న్నారని అన్నారు. డబ్బు, అధికారం కోసం రోజుకొకపార్టీ మార్చే రాజ గోపాల్‌రెడ్డి లాంటి వారు అధికారం, పదవులు ఉన్నా లేకున్నా అంకిత భావంతో పనిచేసే కమ్యూనిస్టు పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కమ్యూనిస్టులతో పెట్టుకొన్న వారు ఎవరూ మిగలరని.. మాటలను అదుపులో పెట్టుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు.


**యుటిఎఫ్ నాయకుడు నాగటి నారాయణ మృతికి సంతాపం**

యూటీఎఫ్ నాయకులు నాగటి నారాయణ మృతిపట్ల సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన మృతి వామపక్ష పార్టీలకు తీరని లోటన్నారు. నారాయణ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# హెచ్‌సిఎ అధ్యక్షుడు అజారుద్దీన్‌పై చర్యలు తీసుకోండి

- సిపి మహేశ్‌భగవత్‌కు మాజీ ప్రెసిడెంట్ వినోద్ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై పోలీసులుకు మరో ఫిర్యాదు అందింది. హెచ్‌సిఏ మాజీ అధ్యక్షుడు జి.వినోద్, హెచ్‌సిఏ మాజీ సెక్రటరీ శేషు నారాయణ, చిట్టి శ్రీధర్ కలిసి అధ్యక్షుడు అజారుద్దీన్‌పై రాచకొండ సిపికి పిర్యాదు చేశారు. సెప్టెంబర్ 26వరకు హెచ్‌ఎసిఏ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్ గడువు ముగిసిందని.. అయినప్పటికీ తప్పుడు డాక్యుమెంట్స్‌ను సృష్టించి బిసిసిఐని, ఐసి కమిటీని తప్పుదోవ పట్టించే విధంగా ఆజా రుద్దీన్ వ్యవహరించారని వారు ఆరోపించారు. పదవీకాలంపై ఎవరినీ సంప్రదిం చకుండా ఆయనకు ఆయనే గడువు పొడిగించుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారని ఫిర్యాదులో పొందుపరచారు. ఈనెల 18న బిసిసిఐ జనరల్ బాడీ మీటింగ్‌కు హాజరు అయ్యేందుకు అజారుద్దీన్ తన పదవి సమయాన్ని పొడిగించుకన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై క్రిమినల్ కేసు కింద చర్యలు తీసుకోవాలని సిపిని కోరారు.



సిపి మహేష్‌భగవత్‌కు ఫిర్యాదు చేస్తున్న వినోద్, శేషునారాయణ, శ్రీధర్ తదితరులు

# జనానికి తెలిసిపోయిన బిజెపి, టిఆర్ఎస్‌ల చీకటి దోస్తీ

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** బిజెపి మంత్రాలతో చింతకాయలు రాలవు, టిఆర్ఎస్ తంత్రాలతో ప్రజల సమస్యలు తీరవని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు రెండు చీకటి దోస్తీ అని ప్రజలకు అర్థమైందన్నారు. ఈ గజకర్ణగోకర్ణ టక్కుటమార డ్రామాలు మాని పరిపాలన, ప్రజాసమస్యలపై దృష్టిసారిస్తే మంచిదన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.

**మద్యంతో ప్రలోభపెడుతున్న మంత్రి: పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**

రాష్ట్రంలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో మంత్రి మల్లారెడ్డి మద్యంతో కార్యకర్తలతను ప్రలోభ పెడుతున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆరో పించారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ మద్యంతో కార్యకర్తలను ప్రలోభ పెడుతు న్నారన్నారు. మంత్రిగా కొనసాగేందుకు ఆయన అనర్హుడు అన్నారు. బిజెపి డబ్బును నమ్ముకుని ఎన్నికలకు పోతుందన్నారు. టిఆర్ఎస్ లిక్కర్‌ని నమ్ముకుని ఎన్నికలకు పోతుందన్నారు. ఓటర్లు, కార్యకర్తలను నమ్ముకుని కాంగ్రెస్ ఎన్నికలకు వెళ్తుందన్నారు. డాన్సులు, మల్లారెడ్డి మద్యం సీసాల మల్లారెడ్డిగా మారిపోయాడన్నారు. కేబినెట్ అంతా మద్యబానిసలు, పేకాట బానిసలుగా మారిపోయారన్నారు.



# పత్తి కొనుగోలుకు సన్నద్ధం

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి





**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి కొనుగోళ్లకు సన్నద్ధం అవుతున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లలో జిన్నింగ్ మిల్లులు భాగస్వామలు కావాలన్నారు. ఇప్పటికే 313 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేస్తామని, అలాగే 121 మార్కెట్ యార్డులో సిసిఐ కొనుగోలు కేంద్రాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు తదితర వాటితో పాటు, అవసరమైన సిబ్బందిని మార్కెటింగ్ శాఖ నియమించాలని తెలిపారు. కొనుగోళ్ల పరిశీలించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పత్తి నాణ్యత పరిశీలనకు ల్యాబ్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగైందన్నారు.

# భారత్ జోడో యాత్రకు ప్రతి ఒక్కరు కలిసి రావాలి

### పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** దేశాన్ని కులం, మతం పేరుతో విడదీస్తున్నారని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి అన్నారు. సోమవారం తెలంగాణలో సాగే రాహుల్ పాదయాత్రలో అన్ని ప్రజా సంఘాలు, ఎన్‌జిఓలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో భారత్ జోడో యాత్ర సక్సెస్ చేయడానికి ప్రతి ఒక్కరు కలిసి రావాలన్నారు. రాహుల్‌తో యోగేందర్‌యాదవ్ పాల్గొంటున్నారన్నారు. సివిల్ సొసైటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారని, రాహుల్‌గాంధీ పాదయాత్రకు రాష్ట్రంలో మద్దతు ఇవ్వడానికి ముందుకొచ్చారన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉండడటానికి రాహుల్‌గాంధీ యాత్ర చేస్తున్నారన్నారు. సామాజిక వేత్త యోగేందర్ యాదవ్ మాట్లాడుతూ విభజన పేరుతో కొన్ని పార్టీలు రాజకీయం చేస్తున్నాయన్నారు. రాహుల్‌గాంధీ దేశాన్ని యూనిటీగా ఉంచడానికి యాత్రచేస్తున్నారన్నారు.

# తెలంగాణకు మరో రూ.700కోట్ల పెట్టుబడి

### హైదరాబాద్‌లో జంతువుల వ్యాక్సిన్ తయారీ కేంద్రానికి ఇండియన్ ఇమ్యునోలాజిలాక్స్ లిమిటెడ్

### పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌తో సంస్థ ఎండి ఆనంద్‌కుమార్ భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మరో భారీ పెట్టుబడికి హైదరాబాద్ జినోమ్ వ్యాలీ వేదికైంది. రూ.700కోట్ల రూపాయలతో జంతు వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్(ఐఐఎల్) ప్రకటించింది. పశువులకు వచ్చే ఫుట్ అండ్ మౌత్ డిసీజ్‌తో పాటు ఇతర పశువ్యాధులకు సంబంధించిన టీకాలను ఈ కేంద్రంలో ఉత్పత్తి చేయనున్నారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే ఈ కేంద్రంలో750 మందికి ఉపాధి దొరుకుతుంది. జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు అనుబంధ సంస్థ అయిన ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్(ఐఐఎల్) ప్రపంచంలోని అతిపెద్ద ఎఫ్‌ఎండి వ్యాక్సిన్ తయారీదారులలో ఒకటి.అత్యాధునిక సౌకర్యాలతో బయో సెఫ్టీ లెవల్ మూడు ప్రమాణాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. గచ్చిబౌలిలో ప్రస్తుతం ఉన్న తయారీ కేంద్రం సంవత్సరానికి 300మిలియన్ డోస్‌ల సామర్థ్యాన్ని కలిగి ఉంది. సోమవారం ఐఐఎల్ ఎండి డా.కె. ఆనంద్‌కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ముకుల్ గౌర్, ఎస్ఎస్ఎన్ భార్గవ్లతో పాటు సంస్థకు చెందిన ఇతర అధికారులు మంత్రి కెటిఆర్‌తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సంస్థ విస్తరణ ప్రణాళికలను వివరించారు.

హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్న మూడవ టీకా తయారీ కేంద్రం వ్యాక్సిన్ ఉత్పత్తిలో భారతదేశ స్వయం సమృద్ధికి నిదర్శనం అని సంస్థ ఎండి ఆనంద్‌కుమార్ తెలిపారు. ఐఐఎల్ సంస్త జినోమ్ వ్యాలిలో మరో వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందని మంత్రి కెటిఆర్ తెలిపారు.

# ప్రైవేట్ కంపెనీల్లో స్థానికులకు 75శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం ద్వారా లబ్ది పొందుతున్న ప్రైవేట్ కంపెనీల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. దేశంలోని అనేర రాష్ట్రాల్లో స్థానికులకు ఉద్యోగ రిజర్వేషన్లు అమలవుతున్నాయని.. కానీ మనరాష్ట్రంలో ఆఊసే లేదన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టు అధ్యయన వేదిక అధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ హర గోపాల్, అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్‌రెడ్డి, ప్రైవేట్ ఉద్యోగ సంఘాల నేత నగేష్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పొన్నంప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోగా మద్యం, గంజాయికి అలవాటు పడి క్రిమినల్స్‌గా తయారయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈసమస్యపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని, లేకుంటే యువత నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ప్రజలు బాగుపడతారని అనుకున్నాం. రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్ లేక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారు.

# స్విస్ బ్యాంకుల నుంచి భారత్‌కు నాలుగో జాబితా


న్యూఢిల్లీ, అక్టోబరు 10: భారత్ ప్రభుత్వానికి స్విస్ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన మరికొన్ని వివరాలను స్విట్జర్లాండ్ ప్రభుత్వం పంపించింది. స్విస్‌బ్యాంకుల్లో భారతీయులకు ఖాతాలున్న వివరాలతో నాలుగవ జాబితాను స్విస్‌బ్యాంకు పంపించింది. రెండుదేశాలమధ్య జరిగిన పరస్పర సమాచార మార్పిడి కింద ఈ జాబితాను అందించింది. స్విట్జర్లాండ్ ప్రభుత్వం ఇప్పటి వరకూ సుమారు 34 లక్షల ఖాతాలను వివరించింది. మొత్తం 101 దేశాలకు సంబంధించి ఈ ఖాతాలను స్విస్‌బ్యాంకు నిర్వహిస్తోంది. భారత్‌కు కూడా వందలాది ఆర్థిక లావాదేవీలు జరిగిన ఖాతాలను స్విస్‌బ్యాంకు వెల్లడించింది. ఇవన్నీ కూడా కొందరు వ్యక్తులు, కార్పొరేట్లు, ట్రస్టులకు చెందిన ఖాతాలున్నట్లు వివరించింది. గోప్యత పాక్షిక ఉద్దేశంతో పూర్తిస్థాయి వివరాలను వెల్లడించలేదు. పన్నుల ఎగవేతకు నిర్వహించే దర్యాప్తుల్లో ఈ ఖాతాల వివరాలపైనా కొంతమేర విచారణ చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. స్విట్జర్లాండ్ ఫెడరల్ టాక్స్ అడ్మినిస్ట్రేషన్ సోమవారం ఇందుకు సంబంధించి కొన్ని వివరాలను జోడించింది. కొత్తగా మరికొన్ని దేశాలు వచ్చి చేరాయి. అల్బేనియా, బ్రూనై దారుస్సలామ్, నైజీరియా, పెరూ, టర్కీ దేశాలకుచెందినవారి ఖాతాలు ఉన్నాయి.



సుమారు లక్షకుపైగా ఈ దేశాలనుంచి ఖాతాలు ఉన్నట్లు తేలింది. ఇప్పటివరకూ 74 దేశాలతో స్విట్జర్లాండ్ ప్రభుత్వం పరస్పర సమాచార మార్పిడి ఒప్పందం చేసుకుంది. 27 దేశాలకు మాత్రం ఎలాంటి సమాచారాన్ని పంపించలేదు. వాటిలో రష్యాకూడా ఉంది. గోప్యతకు సంబంధించి, డేటా భద్రతకు సంబంధించి వారినుంచి ఎలాంటిసమాచారం ఒప్పందాలు లేకపోవడంతో ఆదేశాలకు స్విస్‌బ్యాంకు ఖాతాల వివరాలు వెల్లడించలేదు. ఈ 101దేశాల పేర్లు ఇతర వివరాలను మాత్రం ఎఫ్‌టిఏ వెల్లడించలేదు. ఈజాబితాలో ఉన్న భారత్‌కు మాత్రం వరుసగా నాలుగో ఏడాది కూడా స్విస్‌బ్యాంకు కీలక వివరాలను సాధించింది. ఇక వచ్చే ఏడాదిసెప్టెంబరులో మరోసారి స్విట్జర్లాండ్ స్విస్‌బ్యాంకు ఖాతా వివరాలను అందచేస్తుందని అధికారులు తెలిపారు. మొదటి జాబితాను స్విట్జర్లాండ్ పరస్పర సమాచార మార్పిడి కింద 2019 సెప్టెంబరులో పంపించింది. మొత్తం 75 దేశాలతో ఇలాంటి సమాచార మార్పిడి ఒప్పందం ఉంది. గత ఏడాది కూడా 86దేశాలకు స్విట్జర్లాండ్ ఇలాంటి సమాచారం అందచేసింది. వాటిలోకూడా భారత్ జాబితా ఉంది. లెక్కలుతేలని సంపదను పన్నులు వేసేందుకు వీలుగా స్విస్‌బ్యాంకు ఖాతాల వివరాలు ఐటిశాఖకు ఎంతోమేలుచేస్తాయని భారత భావిస్తోంది. ఈ ఖాతాలన్నీ ఎక్కువగా వాణిజ్యవేత్తలు, ప్రవాసభారతీయులు, ప్రస్తుతం ఆగ్నేయాసియా దేశాల్లో స్థిరపడినవారివే ఉన్నాయి. ఎక్కువగా యుఎస్, యుకె, కొన్ని ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాల్లో స్థిరపడిన భారతీయుల ఖాతాలు ఎక్కువ ఉన్నట్లు భారత ఆదాయపుపన్నుశాఖ అధికారులు చెపుతున్నారు. అందచేసిన జాబితాల్లో వ్యక్తులు, సంస్థలపేర్లతోపాటు ఖాతాలు, వారి ఆర్థిక నిల్వల వివరాలు, పేరు, చిరునామా, నివసిస్తున్న దేశం, పన్ను గుర్తింపునంబరు (టిన్) ఖాతా నిల్వలు మొత్తం వివరాలను భారత్ సాధించిందని తేలింది. సుమారు వందమందికిపైగా భారతీయ పౌరులు,సంస్థలకు చెందిన ఖాతాల్లో పన్నులపరిధిలోకి రాని నిధులు ఉన్నట్లు తేలింది. వీరంతా ఎక్కువ పన్నులు ఎగవేస్తూ స్విస్‌బ్యాంకులకు నిధులు మళ్లించారు. ఈ కేసుల్లో ఎక్కువగా సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నా పాతఖాతాలే ఉన్నాయి. 2018కి ముందునుంచి ఉన్నాయి. భారత అధికారులు పన్నులు ఎగవేస్తున్నారన్న సమాచారం స్పష్టంగా అందచేసిన పేర్లు,సంస్థల వివరాలనే స్విట్జర్లాండ్ అంద చేసింది. 2018 తర్వాతనుంచి ఉన్న ఖాతాలు, ఆపై సంబంధించిన ఖాతాల వివరాలనే ఇప్పటిదాకా స్విస్‌బ్యాంకు కలనుంచి భారత్‌కు అందినట్లు స్పష్టం అవుతోంది. భారత్‌కు ఇప్పటివరకూ తొమ్మిదివేలకుపైగా ఆర్థికసంస్థల వివరాలు వెల్లడించింది. బ్యాంకులు, ట్రస్టులు, బీమా కంపెనీలకు సంబంధించిన డేటాను బదిలీచేసినట్లు స్విస్‌ప్రభుత్వం తెలిపింది. 34 లక్షలవరకూ ఆర్థిక లావాదేవీల ఖాతాలున్నాయని, ఇతర దేశాలనుంచి వచ్చినవాటితో కలిపితే మొత్తం 29లక్షల ఆర్థిక ఖాతాల వివరాలున్నట్లు కూడా తేలింది. 2018 సెప్టెంబరులోనే మొదటిసారి ఈ సమాచారం ఇచ్చింది. 36 దేశాలు ఈ సమాచార మార్పిడి ఒప్పందం చేసుకున్నాయి. ఆస మయంలో భారత్‌పేరు ఆజాబితాలో లేదు.

## అంతరిక్షంలో అద్భుతమైన 'బబుల్ నెబ్యులా'

### చిత్రాన్ని విడుదల చేసిన నాసా



**న్యూయార్క్, అక్టోబరు 10:** ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్షపరిశోధనల్లో ముందున్న అమెరికా నాసా కేంద్రం తాజాగా ఒక అద్భుతమైన బబుల్ నెబ్యులా చిత్రాన్ని విడుదలచేసింది. భూమికి 7100 కాంతి సంవత్సరాల దూరంలో కాసియోపియా నక్షత్ర మండలంలో ఈ చిత్రమైన నెబ్యులా ఉన్నట్లు ప్రకటించింది. అంత రిక్షంలో భారీ ఎత్తున వాయువులు అంతరిక్ష పదార్థాలతోకూడిన ప్రదేశమే నెబ్యులాగా చెబుతారు. భారీ నక్షత్రాలనుంచి వెలువడే పదార్థాలతోకాని, నక్షత్రాలు పేలిపోవడముకాని ఈ నెబ్యులాలు ఏర్పడతాయి. ఈ నెబ్యులాల్లోని పదార్థాలు గురుత్వాకర్షణతో మళ్లీ ఒక్క దగ్గరికి చేరి, నక్షత్రాలు, గ్రహాలుగా కూడా ఏర్పడుతుంటాయి. నీలిరంగులో ప్రకాశవంతంగా మెరిసిపోతున్న బబుల్‌నెబ్యులా మన సూర్యుడికన్నా 45 రెట్లు పెద్దగా ఉన్న ఒకనక్షత్రం చుట్టూ ఆవరించి ఉన్నట్లు నాసా తెలిపింది. ఆ నక్షత్రంలోనుంచి ఉష్ణవాయువులు బయటికి వెలువడి నెబ్యులాగా విస్తరించిందని తెలిపింది. ఇదిఎంతో ఏడు కాంతి సంవత్సరాల విస్తీర్ణంలో ఉంటుందని విశ్లేషించింది. ఒక కాంతి సంవత్సరం అంటే కాంతి ఒక ఏడాదిలో ఎంత దూరం ప్రయాణిస్తుందో అంతదూరం అని అర్థం. కాంతిసెకనుకు మూడు లక్షలకిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. అంటే ఏడాదిలో ఎంతదూరమో ఊహించుకోవడంకూడా కష్టమే. ఆ దూరాన్ని లెక్కల్లో చెప్పలేకనే కాంతి సంవత్సరాల్లో చెపుతారు. ఇన్‌స్టాగ్రామ్‌లో నాసా ఈ ఫోటోను విడుదలచేసింది. ఒక్కరోజులోనే ఏకంగా 15 లక్షలకుపైగా లైక్స్,వ్యూలువచ్చాయి. అద్భుతంగా ఉందంటూ వేలమంది నెటిజన్లు వ్యాఖ్యలు చేసారు. మన విశ్వంఎంతో అందమైనది.అనంతమైనది.ఇప్పటికీ మనకు తెలియనిది ఎంతోఉందని మాత్రం స్పష్టంగా తెలుస్తోందని అనేకమంది తమ తమ ట్వీట్లలో పోస్టులు చేసారు.

## కాశ్మీర్‌సమస్యను విస్మరించిన నాటినేతలు!

### ప్రథమ ప్రధాని నెహ్రూపై ప్రధాని మోడీ ధ్వజం

**అహ్మదాబాద్, అక్టోబరు 10:** దేశ ప్రథమ హోంమంత్రి సర్దార్‌వల్లభ్ భాయ్ పటేల్ ఆనాటి సంస్థానాలను భారత్‌లో విలీనంచేయడంలో విశేషకృషి చేసారని, అయితే ఒకే ఒక్క వ్యక్తి మాత్రం కాశ్మీర్‌సమస్యను పరిష్కరించలేకపోయారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. తాను ఇప్పటికీ ఎప్పటికీ సర్దార్‌పటేల్ అడుగుజాడల్లోనే నడుస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై తన విమర్శల దాడిని పెంచిన మోడీ బిజెపి ప్రభుత్వం 20 ఏళ్లలోనే గుజరాత్‌లో విద్యుత్ ఉత్పత్తిని రెట్టింపుచేసిందని అన్నారు. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుచేసిన ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచారాన్నిషురూచేసారు. కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెడుతూ ప్రత్యేకించి నాటి ప్రథమ ప్రధాని నెహ్రూనే లక్ష్యంగా విమర్శలు సంధించారు. సుదీర్ఘకాలంగా పరిష్కరించలేని కాశ్మీర్ సమస్యను తన హయాంలో పరిష్కరించగలిగానని, మొట్టమొదటి హోంమంత్రి అడుగుజాడల్లో నడవడంవల్లనే ఇది సాధ్యం అయిందన్నారు. కొందరు అర్బన్ నక్సల్స్ సర్దార్‌పటేల్‌కలల ప్రాజెక్టు సర్దార్‌సరోవర్ డ్యామ్‌ను అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నించారని ధ్వజమెత్తారు. సర్దార్ సాహెబ్ దేశంలోని అన్ని సంస్థానాలను భారత్‌లో విలీనంచేసేందుకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని, అయితే మరో వ్యక్తి కాశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో ఘోరంగా విఫలం అయ్యారని నెహ్రూ పేరును ప్రస్తావించకుండా పరోక్ష విమర్శలు చేసారు. ఆనంద్‌జిల్లాలోని వల్లభ్‌విద్యానగర్‌లో బిజెపి ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. కాశ్మీర్‌సమస్యను పరిష్కరించడంద్వారా పటేల్ సాబ్‌కు నిజమైన నివాళి అర్పించగలిగానని అన్నారు.

## న్యాయమూర్తుల నియామకాల సిఫారసులు నిలిపివేత

- కొలీజియం న్యాయమూర్తుల్లో భిన్నాభిప్రాయాలు
- 11మందిలో ఒక్కరికే కొలీజియం సిఫారసు
- పది మంది నియామకాలు కొత్త చీఫ్ జస్టిస్ పరిధిలోనే..

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** న్యాయమూర్తుల నియామకాలపై తదుపరి చర్యలు చేపట్టకూడదని సుప్రీంకోర్టు కొల్లిజియం నిర్ణయించింది. కేంద్ర న్యాయశాఖ ఇప్పటికే తదుపరి చీఫ్‌జస్టిస్ పేర్లను సూచించాలని కోరడంతో ప్రస్తుత చీఫ్‌జస్టిస్ యుయు లలిత్ తన తదుపరి ప్రధాన న్యాయమూర్తిని సూచించాల్సి ఉంది. దీనివల్లనే ప్రస్తుత పదవీవిరమణ తేదీ సమీపించిన ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో కొల్లిజియం తదుపరి చర్యలు చేపట్టకూడదని తీర్మానించారు. ఇప్పటికే పది మంది న్యాయమూర్తుల నియామకాలకుగాను పదిమంది పేర్లను గుర్తించారు. జస్టిస్ డివై చంద్రచూడ్, ఎస్ అబ్దుల్ నజీర్‌లు చీఫ్‌జస్టిస్ ప్రతిపాదనలపై అభ్యంతరం తెలిపారు. సర్క్యులేషన్ విధానంలో సుప్రీం న్యాయమూర్తుల నియామకాలపై వారు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసారు. జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్, కెఎంజోసెఫ్ మాత్రం చీఫ్‌జస్టిస్‌ప్రతిపాదనలతో ఏకీభవించారు. ఈనెల 9వ తేదీ జరిగిన కొల్లిజియం తీర్మానాన్ని సోమవారం ప్రకటించారు. ప్రస్తుత కొల్లిజియం పర్యవేక్షణ ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్నందున పదవీ విరమణ చేయనున్న న్యాయమూర్తి ఎలాంటి సిఫారసులు చేయకూడదన్న కొల్లిజియం తీర్మానాలకు అనుగుణంగానే ఈచర్యలు చేపట్టినట్లు తేలింది. అయితే సమావేశంలో కొంతమేర నియామకాలపై చర్చలు జరిగాయని తేలింది. అంతకుముందు నియామకాలపై గతనెల 26వ తేదీ సమావేశం జరిగింది. 11 మందిపేర్లను న్యాయమూర్తులుగా నియమించేందుకు నిర్ణయించారు. కేవలం ప్రతిభ సీనియారిటీ ఆధారంగా మాత్రమే న్యాయమూర్తుల నియామకాలు జరుగుతున్నాయి. వారి న్యాయపరమైన పనితీరును మదింపు చేసేందుకు వారిచ్చిన తీర్పులను కూడా కొన్నింటిని పరిశీలించారు. వీరిలో జస్టిస్ దీపాంకర్‌దత్తా ప్రస్తుతం బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. ఆయన పేరును కొల్లిజియం సుప్రీం న్యాయమూర్తిగా పంపించింది. మిగిలిన పదిపేర్లను కూడా వాయిదా వేసారు. ఈ పదిమంది న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులను కొల్లిజియం సభ్యులు మరింతగా పరిశీలించాల్సి ఉన్నందున వాయిదా పడింది. తర్వాత 30వ తేదీ జరగాల్సిన సమావేశం జరగలేదు. జస్టిస్ వైవి చంద్రచూడ్ ఈ సమావేశానికి రాలేదు. అయితే సర్క్యులేషన్‌విధానంలో నియామకాలు జరగాలన్న ప్రతిపాదనలు మాత్రం వ్యతిరేకించారు. ఇప్పటికిప్పుడు నలుగురిపేర్లు కూడా ఉన్నట్లు తేలింది. వారిలో ఒక సీనియర్ న్యాయవాదిని కూడా కొల్లిజియం సిఫారసులు చేసింది. చీఫ్ జస్టిస్ ప్రతిపాదనలను ఇద్దరు కొల్లిజియం న్యాయమూర్తులు ఆమోదించారు. సంజయ్‌కిషన్ కౌల్, కెఎంజోసెఫ్‌లు వారి వివరణలను అక్టోబరు ఒకటి, ఏడో తేదీల్లో ఇచ్చారు. అయితే చంద్రచూడ్, అబ్దుల్‌నజీర్ మాత్రం ఈ విధానాన్ని వ్యతిరేకించారు. అయితే సిఫారసు చేసిన న్యాయమూర్తుల పేర్లపై వీరిద్దరూ ఎలాంటి వ్యతిరేకతను మాత్రం తెలియజేయలేదు. రెండో లేఖను ఈనెల 2వ తేదీ పంపించారు. వీరిద్దరినుంచి ప్రత్యామ్నాయ సూచనలు కూడా ఇవ్వాలని ఆహ్వానించారు. అయితే ఈ ఇద్దరు న్యాయమూర్తులనుంచి ఎలాంటి సమాధానం రాలేదు. సర్క్యులేషన్ విధానంలో చేయాలన్న చీఫ్‌జస్టిస్‌ప్రతిపాదనలు కొల్లిజియంను రెండుగా చీల్చినట్లయింది. జస్టిస్ కౌల్, జస్టిస్ జోసెఫ్‌లు ఆమోదిస్తే జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ అబ్దుల్‌నజీర్‌లు మాత్రం అభ్యంతరాలు వ్యక్తంచేసారు. ఈనెల 7వ తేదీనే న్యాయమంత్రిత్వశాఖ కొత్త చీఫ్‌జస్టిస్ నియామకానికి సంబంధించిన నామినేషన్లు పంపించాలని సూచించింది. సీనియారిటీ పరంగా జస్టిస్ చంద్రచూడ్ తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించాల్సి ఉంటుంది.

## శాకాహార మొసలి బబియా మృతి



**తిరువనంతపురం, అక్టోబరు 10:** కేరళలోని కాసరగోడ్ జిల్లాలో అనంత పద్మ నాభ స్వామి ఆలయంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన శాఖాహార బబియా అనే మొసలి మరణించింది. ఈ మొసలి కేరళలోని అనంతపుర గ్రామంలోని దేవాలయంలో ప్రధాన ఆకర్షణగా ఉండేది. కేలవం అన్నం మాత్రమే ఆహారంగా తీసు కుని జీవించేది. ఈ మొసలి అనంత పద్మనాభ స్వామి ఆలయం చెరువు మధ్య లో ఉండేది. ఈ ఆలయ చెరువులోకి ఈ మొసలి ఎలా వచ్చిందనేది ఎవరికి తెలియదు. పైగా దానికి బబియా అనే పేరు ఎవరు పెట్టారో కూడా తెలియదు. కానీ అది ఎప్పుడూ క్రూరంగా ప్రవర్తించలేదని ఆ చెరువులో ఉండే చేపలను కూడా తినలేదని ఆ ఆలయ పూజారి చెబుతున్నాడు. ఆ ఆలయ పూజారికి మొసలికి చాలా అవినాభావ సంబంధంఉంది. రోజు పూజారి ఆ మొసలికి రెం డుసార్లు అన్నాన్ని అందిస్తాడని, ఒక్కోసారి ఆయనే అన్నాన్ని బంతిలా చేసి ఆ మొసలి నోటికి అందిస్తాడని ఆలయ నిర్వాహకులు చెబుతున్నారు. పురాతన ఆలయ సాంప్రదాయానికి అనుగుణంగా పూర్తి శాఖాహార మొసలి అని ఆలయ పూజారి చెబుతున్నాడు.పురాణాల ప్రకారం, తిరువనంతపురంలో ఉన్న అనంతపద్మనాభ స్వామి మూలస్థానం ఇదేనని, ఆయని ఇక్కడే స్థిరపడినట్లు భక్తులు విశ్వసిస్తారు.

## పడవ బోల్తాపడి 76 మంది దుర్మరణం

**లాగోస్, అక్టోబరు 10:** వరదలతో ఉధృతంగా ప్రవహిస్తున్న నదిలో వెళ్తున్న పడవ మునిగి 76మంది దుర్మరణం చెందారు. ఈ విషాదం సంఘటన నైజీరియాలోని అనంబ్రా రాష్ట్రంలోని ఒగుబరూ ప్రాంతంలో జరిగింది. వరద నీటిలో పడవ మునకపై దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు నైజీరియా అధ్యక్షుడు ముహమ్మద్ బుహారీ. నైగెర్ నది వరదలతో ఉప్పొంగి ప్రవహిస్తుండగా, పడవలో దాదాపు 85మంది ప్రయాణించారని, ఓవర్ లోడ్ కారణంగా మునిగిపోయినట్లు అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. ఈ ప్రమాదంలో మొత్తం 76 మంది మరణించినట్లు అత్యవసర సేవల విభాగం ధృవీకరించింది. బాధితులకు అత్యవసర సహాయం అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాం అని అధ్యక్షుడు బుహారి తెలిపారు. భారీ వర్షాల కారణంగా నదిలో నీటిమట్టం పెరిగినట్లు అత్యవసర విభాగం వెల్లడించింది. దీంతో రెస్క్యూ ఆపరేషన్ కఠినంగా మారినట్లు తెలిపింది. సహాయ చర్యల కోసం నౌకాదళ హెలికాప్టర్ సాయం కోరామని పేర్కొంది.

# ప్రారంభమైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి

- వచ్చే యేడాది మార్చి 29తో ముగియ నున్న ఎమ్మెల్సీ పదవీ కాలం
- జనవరిలో నోటిఫికేషన్ వెలువడే అవకాశం!
- మార్చి 29 లోపు ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది
- ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక హడావుడి ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ నియోజకవర్గం నుంచి కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. రెండవసారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం వచ్చే ఏడాది(2023) మార్చి29తో ముగియనుంది. ఈ నేపథ్యంలో మార్చి 29, 2023 నాటికి ఈ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంటుంది. ఈ నియోజకవర్గ ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చే ఏడాది జనవరిలో రానుంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు అని చెప్పుకునే సంఘాలు ఇప్పటికే తమ అభ్యర్థిని ప్రకటించాయి. కొన్ని చిన్న చిన్న సంఘాలు సైతం తాము కూడా పోటీ చేస్తామని ప్రకటి స్తున్నాయి. రెండుసార్లు కూడా ఆయన పీఆర్‌టీయూ టీఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు. అయితే ఈసారి పీఆర్‌టీయూ టీఎస్ కాటేపల్లికి కాకుండా గతంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చెన్న కేశవరెడ్డిని అభ్యర్థిగా ప్రకటిస్తూ ఆదివారం నిర్ణయం తీసుకుంది. 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల్లో మెజారిటీ సభ్యుల ఆమోదంతో నిర్ణయం తీసుకున్నట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు అధికారికంగా ప్రకటించారు. అయితే గత రెండుసార్లు కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచిన సందర్భంలో అధికార టీఆర్‌ఎస్ మద్ధతు ప్రకటించింది. మరీ ఈ సారి టీఆర్‌ఎస్ పార్టీ చెన్నకేశవరెడ్డికి అధికారికంగా మద్ధతు ప్రకటిస్తుందా? లేదా? అనేది ఇప్పటి వరకు తేలలేదు. ఇక ఉపాధ్యాయ సంఘాల్లో మరొక ప్రధాన సంఘం టీఎస్ యూటీఎఫ్. ఈ సంఘం గత రెండు ఎన్నికల్లో తమ అభ్యర్థులను పోటీ పెట్టింది. ఈసారి కూడా టీఎస్ యూటీఎఫ్ తమ అభ్యర్థిని బరిలో నిలిపింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన పి మాణిక్‌రెడ్డిని అభ్యర్థిగా టీఎస్ యూటీఎఫ్ ప్రకటించింది. ఉపాధ్యాయ సంఘాల్లో మొదటగా ఏర్పడిన సంఘంగా పేరున్న ఎస్‌టీయూ టీఎస్ కూడా ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనుంది. ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసి.. 36 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి.. పదవీ విరమణ పొందిన భుజంగరావును ఎస్‌టీయూ టీఎస్ తరపున పోటీ చేయించాలని ఎస్‌టీయూ టీఎస్ ఇప్పటికే నిర్ణయించింది. అయితే ఎస్‌టీయూ టీఎస్ జాక్టో సంఘాలకు నాయకత్వం వహిస్తున్న నేపథ్యంలో జాక్టోలో కొనసాగుతున్న అన్ని సంఘాల మద్ధతు కోరి ఏకాభిప్రాయంతో నిర్ణయాన్ని ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా భుజంగరావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ప్రధాన సంఘాల నుంచి కాకుండా ఇతర సంఘాల నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేయనున్నట్టు తెలుస్తోంది. టీయూటీఎఫ్ నుంచి కూడా ఎమ్మెల్సీగా పోటీ చేయించాలని సంఘం నాయకులు భావిస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి తమ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. టీయూటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లారెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలబెట్టాలని సంఘం భావిస్తున్నట్టు సమాచారం. బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించింది. తాము ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తామని బీటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్వదర్శి చైతన్య మూడు రోజుల క్రితం ప్రకటించారు. సంఘం విస్తృతస్థాయి సమావేశంలో పోటీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో వారం లోపు అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే తానే పోటీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ..**

మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించిన ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే ప్రారంభించింది. ఎన్‌రోల్ చేసుకోవడానికి అక్టోబర్ 1 నుంచే అవకాశం కల్పించింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి నవంబర్ 7 వరకు అవకాశం కల్పించారు. ఆ తరువాత ఓటర్ నమోదు అనంతరం జరిగే ప్రాసెస్‌ను పూర్తి చేసి డిసెంబర్ 30 నాటికి పూర్తిస్థాయి ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ ఇప్పటికే ప్రకటించింది.

**జనవరిలో నోటిఫికేషన్..**

ఓటర్ల నమోదు ప్రక్రియ డిసెంబర్ 30తో పూర్తి కాగానే వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉంది. మార్చిలో పోలింగ్‌ను నిర్వహించనున్నారు.

**గత ఎన్నికల్లో 23,000 మంది ఓటర్లు..**

గత ఎన్నికల్లో మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 23,000 మంది ఓటర్లు ఉన్నట్టు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. అయితే ఈ సారి అవికాస్త సుమారు 27,000 వరకు ఎన్‌రోల్ అయ్యే అవకాశం ఉంటుందని సంఘాలు అంచనా వేస్తున్నాయి. గత ఎన్నికల్లో ఎన్‌రోల్‌మెంట్‌లో కొంత గందరగోళం ఉన్న నేపథ్యంలో ఓటర్లుగా తక్కువ మంది నమోదు చేసుకున్నారని సంఘాల నేతలు చెబుతున్నారు.

కానీ ఈసారి ఓటరుగా నమోదు చేసు కునే వారు నియోజకవర్గంలో బోధన చేయాల్సిన అవ సరం లేదనే విషయం స్పష్టమైనందున ఎక్కువ మంది ఎన్‌రోల్ చేసుకునే అవకాశం ఉంటుందని. అందుకే ఈ సారి 27,000 మంది వరకు ఓటర్లుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి.

## కారు గుర్తును పోలిన 8 గుర్తులను తొలగించండి

### ఎన్నికల ప్రధానాధికారికి టిఆర్‌ఎస్ నేతల వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్10:** మునుగోడు ఉప ఎన్నికల్లో పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తీవ్ర దృష్టి సారించాయి. మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్‌ఎస్ గుర్తు కారును పోలిన 8 గుర్తులు ఉన్నాయని వాటిని తొలగించాలని కోరుతూ అధికార పార్టీ టిఆర్‌ఎస్ సోమవారం ఈసీని కోరింది. ఈమేరకు టిఆర్‌ఎస్ నేతలు దాస్యం వినయ్ భాస్కర్, భానుప్రసాదరావు,భరత్‌కుమార్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధా



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వినతిపత్రం అందజేస్తున్న టిఆర్‌ఎస్ నేతలు

నాధికారి వికాస్ రాజ్‌కు ఓ వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్నికల గుర్తు జాబితా నుంచి కెమెరా,చపాతీ రోలర్, డాలీ,రోడ్ రోలర్,సబ్బు డబ్బా,టీవీ, కుట్టు మిషన్, ఓడను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. టిఆర్‌ఎస్ గుర్తు కారును పోలిన వాటిని ఫ్రీ సింబల్స్ జాబితా నుంచి తొలగించాలని కోరారు. దీనిపై 48 గంటల్లో స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. గతంలో 2018 ఎన్నికల్లో కారును పోలిన గుర్తుల వల్ల టిఆర్‌ఎస్ అభ్యర్థులకు నష్టం జరిగిందని ఈ సందర్భంగా ఈసీకి పార్టీ నేతలు తెలిపారు. పలు నియోజకవర్గాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థుల కన్నా ఈ గుర్తులతో బరిలోకి దిగిన స్వతంత్ర అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు వచ్చాయని పేర్కన్నారు. కారను పోలి ఉన్నందునే వాటికి ఓట్లు పడినట్లు స్పష్టమవుతోందని వివరించారు. మునుగోడు,జహీరాబాద్,సిర్పూర్,డోర్నకల్‌లో 2018 ఎన్నికల్లో రోడ్ రోలర్ గుర్తుకు సిపిఎం,బిఎస్పీ కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. నర్సంపేట, చెన్నూరు, దుబ్బాక, సిద్దిపేట, ఆసిఫాబాద్, బాన్సువాడ, నాగార్జునసాగర్‌లో కెమెరా గుర్తుకు కూడా బిఎస్పీ, సిపిఎం కన్నా ఎక్కువ ఓట్లు పడ్డాయన్నారు. కారును పోలిన గుర్తుల కారణంగా టిఆర్‌ఎస్‌కు ఓటు వేయాలనుకున్న వారు కూడా ఆ గుర్తులకు ఓటేశారని, ఫలితంగా తమ పార్టీ ఖాతాలో పడాల్సిన ఓట్లు కారును పోలిన గుర్తు కలిగిన అభ్యర్థులకు వెళ్లిపోయాయని చెప్పారు. కారును పోలిన గుర్తులను ఇతర అభ్యర్థులకు కేటాయిస్తుండటంతో తమ పార్టీకి నష్టం జరుగుతోందని తెలిపారు. ఈ తరహా పరిస్థితి పునరావృతం కాకుండా ఉండేలా కారును పోలిన గుర్తును ఫ్రీ సింబల్స్ జాబితా నుంచి తొలగించామని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ కెసిఆర్‌పై క్షుద్ర పూజల వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని టిఆర్‌ఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు.

## ఇడి విచారణకు హాజరైన కాంగ్రెస్ నేత సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీని ఇరుకున పెడుతున్న నేషనల్ హెరాల్డ్ కేసులో తెలంగాణ కాంగ్రెస్ నేత,మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డిని సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారించింది. ఈ కేసులో ప్రమేయం ఉందని తెలంగాణకు చెందిన పలువురు నేతలకు ఇప్పటికే ఇడి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మాజీ మంత్రి గీతారెడ్డి సైతం హాజరు అయ్యారు. సోమవారం ఢిల్లీలోని ఇడి ప్రధాన కార్యాలయంలో సుదర్శన్‌రెడ్డి హాజరుఅయ్యారు. ఉదయం 11గంటల నుంచి 4గంటల వరకు ఇడి అధికారులు ప్రశ్నించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు అందించినకారణంపై సుదర్శన్‌రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం.

## శేషన్న కస్టడీ కోసం సిటీ పోలీసుల పిటిషన్

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమైన గ్యాంగ్‌స్టర్ నయీం ముఖ్య అనుచరుడు మద్దూరి శేషన్న అలియాస్ శేషయ్యను విచారించేందుకు సిటీ పోలీసులు సోమవారం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శేషన్న పదిరోజుల ముందు అరెస్టవడం తెలిసిందే. గోల్కొండ పోలీసులు ఇతన్ని అరెస్టు చేయడం విదితమే. దీని తరువాత నిబంధనల ప్రకారం శేషన్నను రిమాండుకు తరలించారు. అయితే నయీం ఎన్‌కౌంటర్ తరువాత శేషన్న ఆరేళ్లుగా పత్తా లే కుండా పోవడం, చివరకు అనూహ్యంగా పోలీసులకు పట్టుబడడం సంచలనం రేపింది. అరెస్టు సమయంలో శేషన్నవద్ద ఒక తుపాకి లభించింది. అయితే నయీం కేసులో శేషన్నను విచారించేందుకు పోలీసులు రెడీ అవుతున్నారు. నయీం హత మైన తరువాత అతని డెన్ తాలూకు వివరాలతో పాటు ముఠా సభ్యుల వివరాలను బయటకు తీసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఈ క్రమం లోనే శేషన్నను వారంరోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలుచేశారు.ఈ పిటిషన్‌ను న్యాయస్థానంవిచారణకు స్వీకరించింది.

## శివసేన వర్గాలకు ఎన్నికల గుర్తులు ఖరారు

### ఉద్ధవ్ వర్గానికి శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే), ఎన్నికల గుర్తు కాగడా..

**ముంబయి:** శివసేన చీలిక వర్గాలకు కేంద్ర ఎన్నికలసంఘం కొత్త పేర్లు, ఎన్నికల గుర్తులు కేటాయిస్తున్నట్లు సోమవారం వెల్లడించింది. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని వర్గానికి 'శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే')గా పార్టీ పేరును ఖరారు చేసింది. పార్టీ గుర్తుగా కాగడాను కేటాయించింది. అదేవిధంగా షిండే నేతృత్వంలోని వర్గానికి 'బాలాసాహెబ్ ఆంచీ శివసేన'గా పార్టీ పేరును ఖరారు చేసింది. షిండే వర్గానికి ఇంకా గుర్తును కేటాయించలేదు. షిండే వర్గం పంపిన గుర్తులు ఇప్పటికే వేరేపార్టీలకు ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయినందున, కొత్త ప్రతి పాదనలు పంపాలని సూచించింది. శివసేన ఉమ్మడిపార్టీ గుర్తు విల్లంబును ఇప్పటికే ఎన్నికల సంఘం ఫ్రీజ్ చేసింది. అంటే ఎవరికీ కేటాయించేది లేదని స్పష్టం చేసింది. దాంతో, ఈ రెండు వర్గాలు సొంత పేర్లతో కొం తకాలంపాటు కొనసాగాల్సి ఉంటుంది. భవిష్యత్ ఎన్నికల్లో ఈ వర్గాలకు లభించే సీట్లు, ఓట్లు ఆధారంగా అధికారిక గుర్తును ఎవరికో ఒకరికి కేటాయించే అవకాశముంది.

## మారేడ్‌పల్లి మాజీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు డిస్మిస్

>> కేసులో నిందితుడుగా వున్న వ్యక్తి భార్యను తుపాకితో బెదిరించి అత్యాచారానికి పాల్పడడం సహించరాని నేరంగా పరిగణించి రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 (2) (బి) కింద ఆయన్ను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తూ ఆదేశాలు జారీచేశారు. కాగా నాగేశ్వరరావుతో పాటు గత ఏడాది డిసెంబర్ నెల నుంచి ఇప్పటి వరకు సిటీ పోలీసు విభాగంలో 81 మంది పోలీసులను ఉద్యోగాలనుంచి వివిధ కారణాలకింద ఉద్యోగాలనుంచి తొలగించారు. ఇందులో డిస్మిస్ అయిన వారిలో కోరట్ల నాగేశ్వరరావుతో పాటు రెండేళ్ల క్రితం లాలాగూడ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన కె.శ్రీనివాస్ రెడ్డి వున్నారు. నాగేశ్వరరావు అత్యాచారం, కిడ్నాప్ కేసులో నిందితుడు కాగా శ్రీనివాస్ రెడ్డి రాత్రివేళ పోలీసు స్టేషన్‌లోనే డ్యూటీలో వున్న మహిళా కానిస్టేబుల్‌పై లైంగిక దాడికి యత్నించిన కేసులో నిందితుడుగా వున్నాడు. వీరితోపాటు సిటీసాయుధ బలగంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా వున్న ఎడ్ల శ్రీనివాస్‌ను భార్యను కట్నంకోసం వేధించిన కేసుతో పాటు ఇద్దరు మహిళలతో అక్రమ సంబంధం కలిగినందుకు సర్వీసు నుంచి పూర్తిగా తొలగించారు. కాగా వీరితో పాటు ప్రొబేషనరీ ఎస్ఐగా ఓయు పిఎస్‌లో పనిచేసిన నరసింహాను అదే పిఎస్‌లో వున్న మహిళా ఏఎస్ఐను వేధించిన కేసులో సర్వీసు నుంచి పూర్తిగా తొలగించారు. దీంతో పాటు సిటీ సాయుధ బలగంలో ప్రొబేషనరీ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా గొల్ల నిరంజన్ హత్య కేసులో నిందితుడుగా వున్నందుకు సర్వీసు నుంచి పూర్తిగా తొలగించారు. వీరితో పాటు సవ్యంగా ఉద్యోగం చేయనందుకు ఇద్దరు కానిస్టేబుళ్లను డిస్మిస్ చేయగా ముగ్గురు ప్రొబేషనరీ కానిస్టేబుళ్లను సర్వీసు నుంచి పూర్తిగా తొలగించారు. వీరితో పాటు మినిస్టీరియల్ స్టాఫ్‌లో ఒకరిని డిస్మిస్ చేయగా మరొకరిని ప్రొబేషనరీ నుంచే తొలగించారు. దీంతో పాటు ఉద్యో గాలకు వరుసగా డుమ్మా కొడుతుననందుకు ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, 22 మంది కానిస్టేబుళ్లను సర్వీసు నుంచి పూర్తిగా తొలగించారు. దీంతో పాటు ఒక కానిస్టేబుల్ ను బలవంతంగా పదవీ విరమణ చేయించగా నలగురిని ప్రొబేషనరీ సమయంలోనే సర్వీసు నుంచి పూర్తిగా తొలగించారు. దీంతో పాటు నేరాలకు పాల్పడినందుకు న లుగురు కానిస్టేబుళ్లను డిస్మిస్ చేయగా ఒకతని సర్వీసు నుంచి తొలగించారు. కాగా అవినీతి ఆరోపణల కింద ఇద్దరు మినిస్టీరియల్ ఉద్యోగులను డిస్మిస్ చేశారు. దీంతో పాటు సీనియర్లతో అమర్యాదగా వ్యవహరించినందుకు, తప్పతాగి ఉద్యోగానికి వచ్చినందుకు శ్యాం అనే ఎస్ఐతో పాటు ఒక కానిస్టేబుల్‌ను డిస్మిస్ చేయగా మరో కాని స్టేబుల్‌ను సర్వీసు నుంచి పూర్తిగా తొలగించారు. వీరితో పాటు మరో నలుగురు కానిస్టేబుళ్లను ప్రొబేషనరీ సమయంలో వుండగానే అడ్డగోలుగా వ్యవహరించినందుకు వారిని కూడా సర్వీసు నుంచి పూర్తిగా తొలగించారు.

## వెనెజులాలో కొండచరియలు విరిగిపడి 22 మంది మృతి, 52 మంది గల్లంతు

**లాస్‌టెజరాయిస్ :** వెనెజులా దేశంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల కొండచరియలు విరిగిపడి 22మంది మరణించారు. అక్కడి నదులు పొంగడంతో మరో 52మంది గల్లంతయ్యారు. లాస్‌టెజరాయిస్ పట్టణంలో భారీ నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. చెట్లు కూలడం వల్ల ఇళ్లు, వాణిజ్య భవనాలు దెబ్బతిన్నాయి. పట్టణజీవితం స్తంభించిపోయింది. వరదనీటితో రహదారులు బురద మేటలు కట్టాయి. వరదల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టామని వెనెజులా మంత్రి రెమిజియో సెబల్లోస్ తెలిపారు. వెనెజులాలో 1999లో పెద్ద సంఖ్యలో కొండచరియలు విరిగి పడ్డాయి. ఆ ఏడాది దాదాపు 10,000 మంది భారీ వర్షాల వల్ల, కొండ చరియలు విరిగిపడటం వల్ల చనిపోయారు.



## బుర్రిపాలెంలో గుర్తుండిపోయేలా...!

సూపర్‌స్టార్ మహేష్‌బాబు మాతృమూర్తి ఇందిరాదేవి మృతి విదితమే..ఇందిరాదేవి మృతికి సంతాపంగా హైదరాబాద్‌లో సంతాప సభ నిర్వహించారుకూడ.. కాగా అమ్మ జ్ఞాపకార్థం, ఎప్పటికీ గుర్తుండేలా మహేష్‌బాబు తమ పెద్దల స్వగ్రామం గుంటూరుజిల్లా బుర్రిపాలెంలో భారీ ఎత్తున సంస్మరణ సభ నిర్వహించబోతున్నారు.. అమ్మగురించి ఎప్పటికీ గుర్తు ఉంచుకునేలా ఎపుడూ మాట్లాడుకునేలా బుర్రిపాలెంలో సంస్మరణ సభ ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఆయన ఆలోచనగా ఉందని తెలిసింది.. ఈనెల 16న బుర్రిపాలెంలో ఇందిరాదేవి సంస్మరణ సభ నిర్వహణకు సన్నాహలుచేస్తున్నారని తెలిసింది.. కృష్ణతోపాటు ఫ్యామిలీ మొత్తం హాజరుకానున్నారు.. ఇదిలా ఉండగా గుంటూరుజిల్లా తెనాలి, స్థానికంగా ఉన్న మహేష్ అభిమానులుమాత్రం ఈ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు..త్వరలో అధికారిక ప్రకటన వెలువడనుంది..

## కృష్ణంరాజు కుటుంబానికి బాలకృష్ణ దంపతుల పరామర్శ

టాలీవుడ్ సీనియర్ నటుడు దివంగత కృష్ణంరాజు కుటుంబాన్ని సోమవారం నంద మూరి బాలకృష్ణ సతీసమేతంగా విచ్చేసి పరామర్శించారు.. తొలుత కృష్ణంరాజు నివాసానికి వచ్చిన వీరు కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.. అనంతరం కృష్ణంరాజు భార్య శ్యామలాదేవి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయాఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్- 'పుష్ప' క్లీన్ స్వీప్



ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలోతెరకెక్కిన చిత్రం 'పుష్ప'.. ఈచిత్రం పాన్‌ఇండియా మూవీగా విడుదలై సంచలనం క్రియేట్ చేసింది.. బన్నీ పాన్ ఇండియాస్టార్‌గా ఎదగటంమాత్రమే కాకుండా , తన క్రేజ్‌ను మరింత పెంచేలా చేసింది..తాజాగా బెంగళూరులో జరిగిన ఫిల్మ్‌ఫేర్ అవార్డుల వేడుక లో ఈచిత్రం చాలా వరకు అన్ని కేటగిరీల్లో అవా ర్డులను సొంతం చేసు కుంది.. ఈ అవార్డులు రావటం పట్ల అల్లు అర్జున్ ఆనందం వ్యక్తంచేస్తూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు.. ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో పుష్ప క్లీన్ స్వీప్ చేసింది.. బెస్ట్ యాక్టర్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ మేల్ సింగర్, బెస్ట్ ఫిమేల్ సింగర్‌తోపాటు బెస్ట్ ఫిల్మ్ కేటగిరీల్లో అవార్డులను సాధించింది.. అంద రికీ థాంక్స్ వినయంగా ఉన్నా..అంటూ పేర్కొన్నా రు. కాగా ఈచిత్రం అవార్డులను పొందటం పట్ల బన్నీ అభి మానులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. కాగా పుష్ప2 త్వరలో పట్టాలెక్కనుందనే సంగతి విదితమే..ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

## సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు ధన్యవాదాలు: బెల్లంకొండ సురేష్

ఫార్చ్యూన్ ఫోర్ సినిమాతోకలిసి ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మించిన చిత్రం స్వాతిముత్యం.. గణేష్, వర్ష బొల్లమ్మ జంటగా నటించారు. ఈచిత్రంతో లక్ష్మణ్ కె. కృష్ణ దర్శకుడిగా పరిచయం అయ్యా రు. ఇటీవల విడుదలైన ఈచిత్రం మంచి హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ యూనిట్‌తోకలిసి




మీడియాతోమాట్లాడారు.. బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ, మూడో రోజుశుక్రవారం నుంచి అనూహ్యంగా కలెక్షన్లు పెరిగాయన్నారు.. చాలా ఆనందంగా ఉందన్నారు. మంచి కథ ఉంటే రపేక్షకులు ఆదరిస్తారనేందుకు ఈచిత్రమే నిదర్శనమన్నారు. ఇలాంటి సినిమాను నిర్మించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వంశీగారికి ధన్యవాదాలు అన్నారు.. మా అబ్బాయి గణేష్ తొలి సినిమా అయినా సీనియర్స్‌తో చేయటం అందులోనూ మంచి కథతో రావటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మా గురువు మోహన్‌బాబు తర్వాత ఈసినిమా నిర్మాతలకు జీవితాంతం రుణపడిఉంటానన్నారు.. దర్శకుడు ఈచిత్రాన్ని హిలేరియస్ కామెడీగా చూపించారన్నారు..ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. చిత్ర దర్శకుడు లక్ష్మణ్, గణేష్, తదితరులు మాట్లాడారు.

## 'నేను స్టూడెంట్ సార్'



హీరో బెల్లంకొండ గణేష్ తన రెండో సినిమాగా 'నేను స్టూడెంట్ సార్'అనే యాక్షన్ థ్రిల్లర్ చేస్తు న్నారు.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం2గా వస్తున్న చిత్రమిది... తొలి చిత్రం నాంది విమర్శకుల ప్రశంసలు అందుకోవటంతో పాటు కమర్షియల్‌గా విజయవంతమైంది... నాంది సతీష్‌వర్మ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. రాఖీ ఉప్పలపాటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు కృష్ణచైతన్య కథను అందించారు. ఇటీవలే ఈచిత్రానికి సంబంధించి విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌లో గణేష్ టెర్రిఫిక్‌గా కన్పించారు.. అవంతిక దస్సానిని ఈచిత్రంలో హీరోయిన్‌గా పరిచయంచేశారు.. ఇందులో ఆమె పాత్ర పేరు శ్రుతివాసుదేవన్. అలనాటి భాగ్యశ్రీ కూతురు అవంతిక దస్సాని. ఈచిత్రంతోపరిచయం అవుతోంది.. ఫస్ట్ లుక్‌లోస్టైలిష్ అండ్ క్యూట్‌గా కాలేజీ స్టూడెంట్‌గా కన్పిస్తోంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రలు పోషిస్తున్నఈచిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. సినిమా షూటింగ్ మొత్తం పూర్తయింది... ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ దశలోఉంది..

## మిస్టర్ అండ్ మిస్సెస్..షో



తెలుగు టివి రంగంలో గత పదేళ్లుగా సేవలందిస్తున్న జ్ఞాపిక ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ, దర్శకుడు అనిల్ కడియాల దర్శకత్వంలో ప్రముఖ ఛానల్‌లో అనే కార్యక్రమాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.. ఈ షోలకు కంటెంట్ పార్ట్‌నుంచి చూసుకుంటూ నిర్మాతగా వ్యవహరిస్తు న్నారు ప్రవీణా కడియాల. నిర్మాత- దర్శకులిద్దరూ భార్యభర్తలుకావటం విశే షం.. ఈ జోరుతో మిస్టర్ అండ్ మిస్సెస్ పేరుతో సరికొత్తగా షోను డిజైన్ చేసి పది ఫేమస్ జంటలతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.. ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేసిన నిర్మాత ప్రవీణా కడియాల మాట్లాడుతూ, ప్రముఖ తెలుగు ఛానల్‌లో అక్టోబర్ 11న ప్రారంభం అవుతుందన్నారు.. ఈ షోకు ప్రముఖ నటి స్నేహ జడ్జిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆమెతో పాటు శివబాలాజీ కూడ జడ్జిగా వ్యవహ రిస్తున్నారని తెలిపారు.. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి స్పెషల్ జడ్జిగా వ్యవహరించటం ఈ షోకు ప్రత్యేక ఆకర్షణ అని అన్నారు. శ్రీముఖి యాంకర్‌గా వ్యవహరిస్తున్నారు.





## కౌశిక్ వర్మ దమయంతి నుంచి 'పదరా పదరా వేటకు వెళ్దాం' సాంగ్



దమయంతి అనే రైటర్ కౌశిక్ వర్మను వశం చేసుకోవటానికి ఆమెచేసిన విశ్వప్రయత్నం విఫలం అవ్వటంతో తనుఇచ్చిన శాపం ఫలితమే ఈ జన్మల అనుభవిస్తున్న కథ కౌశిక వర్మ దమయంతి... వియాన్ జీ అంగారిక సమర్పణలో గురుదాత క్రియేటివ్ వర్క్స్ పతాకంపై విశ్వజిత్, అర్చన్ సింగ్ , ఊర్వశిరాయ్, రఘు దీప్ నటిస్తున్నారు.సుధీర్ , విశ్వజిత్ దర్శకత్వంలో నిర్మించిన ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు రెడీ అయ్యింది. ఈసందర్భంగా ఈచిత్రం నుంచి హేమచంద్ర పాడిన పదరా పదరా వేటకు వెళ్దాం అనే పాటను ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న చిత్రమన్నారు.. ఈసినిమాకు విశ్వజిత్ హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా చాలా కష్టపడి తీశారన్నారు. ఈసినిమాతో ఇండస్ట్రీకి ఎంటర్ అవుతున్న దర్శక, నిర్మాతలకు ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర హీరో, నిర్మాత విశ్వజిత్ మాట్లాడుతూ, సినిమా బాగా నచ్చిందన్నారు.. 200 ఇయర్స్ బ్యాక్‌స్టోరీ అన్నారు. ప్రెజెంట్ స్టోరీలతో తెరకెక్కిన ఈసినిమా చాలా ఆసక్తికంగా ఉంటుందన్నారు. ఈచిత్రానికి ప్రేక్షకులు కచ్చితంగా కనెక్ట్ అవుతారన్నారు.. బ్యాక్‌డ్రాప్‌లో ఉండేపాత సాంగ్ కూడ బాగా వచ్చిందన్నారు.. సెన్సార్ నుంచి యుబైఎ సర్టిఫికెట్ అ ందిందని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు సుధీర్ మాట్లాడుతూ, ఇలాంటి హిస్టారికల్ మూవీకి దర్శకత్వం చేసే అవకాశం కల్పించిన విశ్వజిత్ గారికి ధన్యవాదాలు అన్నారు.. ఈసినిమాకు అందరి సపోర్ట్ కావాలని కోరారు.నటుడు రఘుదీప్, జిన్నా, కోడైరెక్టర్ లక్ష్మణ్, నటుడు అగస్టిన్, మేనేజర్ సాయికిశోర్ తదితరులు మాట్లాడారు.

## ఫస్ట్ పాన్‌ఇండియా పాప్‌సాంగ్



ప్రముఖ సంగీత దర్శకుడు 'రాక్‌స్టార్' దేవిశ్రీ ప్రసాద్ ప్రస్తుతం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో పలు క్రేజీప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.. ఇపుడు ఆయన తాజాగా ఓపిల్లా.. అనే పాన్‌ఇండియా పాప్‌సాంగ్‌తో వచ్చారు.. ఇటీవల ఆయన ఓ పారి. .అనే హిందీ మ్యూజిక్ ఆల్బమ్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. హిందీలో దేవిశ్రీ రూపొందించిన తొలి మ్యూజిక్ ఆల్బమ్ ఇదే కావటం విశేషం.. అఇపుడు అదే పాటను తెలుగు, తమిళ భాషల్లో ఆవిష్కరించారు. తెలుగులో ఓ పిల్లా.. పేరుతో వచ్చిన ఈసాంగ్‌ను బిగ్‌బాస్ రియాల్టీ షో వేదికగా కింగ్ అక్కినేని నాగార్జున లాంచ్ చేశారు. తమిళ వెర్షన్ పాట ఓ పెన్నీ..ని తమిళ బిగ్‌బాస్ హోస్ట్ కమల్‌హాసన్ విడుదల చేసి దేవీశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సాంగ్‌కు కాన్సెప్ట్ డిజైన్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, దర్శకత్వ బాధ్యతలను దేవిశ్రీ నిర్వహించటం విశేషం. టీసిరీస్ అధినేత భూషణ్ కుమార్ ఈపాటను ప్రజెంట్ చేశారు.. స్పెయిన్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో అందమైన లొకేషన్స్‌లో ఈమ్యూజిక్ వీడియోను చిత్రీకరించినట్టు తెలుస్తోంది. ఇందులోదేవిశ్రీ ట్రెండీ కాస్ట్యూమ్స్‌లో తనదైన సింపుల్ స్టెప్పులతో ఆకట్టుకున్నారు.. ఫ్యాన్స్ ఎంజాయ్‌చేస్తున్నారు.

## 'వీరమల్లు..'ప్రాక్టీస్ సెషన్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హీరోగా క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా హరిహర వీరమల్లు.. ఈచిత్రం పవన్‌కల్యాణ్ కెరీర్ లో తొలిపాన్ ఇండియామూవీగా రాబోతోంది.. ఈచిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచారచిత్రాలకు ప్రేక్షకులు, అభిమానులవిశేష స్పందన వస్తోంది..కాగా ఈచిత్రానికి సంబంధించిన వర్క్‌షాప్స్ నుంచి పవన్ లుక్ బయటికి రావటంతో సినిమా మరో లెవల్‌కు వెళ్లనుందని తెలుస్తోంది. తాజాగా ఈచిత్రం ప్రాక్టీస్ సెషన్‌కు సంబంధించిన ఒక స్నేక్ పీస్‌ను యూనిట్ విడుదల చేసింది.. పవన్‌కల్యాణ్ ఇంటెన్స్ లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. ఈ లుక్‌కు సూపర్ స్పందన వస్తోంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. .ఈచిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.


## ఫ్రైడ్ లుక్‌లో సాయికుమార్

అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాసరెడ్డి, చమ్మక్ చంద్ర తదితరులు నటిస్తున్న చిత్రం 'అరి', ఈసినిమాకు పెట్టుకున్న బ్యాడ్ ఈజ్ న్యూ గుడ్ అనేక్యాప్షన్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా ఉంది.. ఈ చిత్రాన్ని ఆర్వీరెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారంరెడ్డి నిర్మిస్తున్నారు.. ప్రతిభగల దర్శకుడిగా పేరొందిన జయశంకర్ ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. ఈసినిమాలో సాయికుమార్‌నటిస్తున్న ఫ్రైడ్ క్యారెక్టర్ లుక్‌ను తాజాగా హీరో ఆది సాయికుమార్ విడుదల చేశారు.. నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ ఇదని పోస్టర్ లుక్ ద్వారా తెలుస్తోంది. మనిషి ఎలా బతకకూడదు అనే విషయాన్నిఈసినిమా ద్వారా ఆసక్తికరంగా చూపిస్తున్నారు.. ప్రస్తుతం అరి సినిమా చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు.




## 'ఊర్వశివో రాక్షసివో' నుంచి సాంగ్

సూపర్‌హిట్ చిత్రాలను నిర్మించిన జిఎ2 పిక్చర్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం 'ఊర్వశివో రాక్షసివో' .అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న ఈచిత్రానికి రాకేష్ శశి దర్శకత వ్ం వహిస్తున్నారు.. ఈ చిత్రంలో శిరీష్ సరసన అను ఇమ్మాన్యుయేల్ నటిస్తోంది.. ఇదివరకే రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. కాగా తాజాగా ఈ చిత్రం నుంచి దీంతననా. అనే మొదటి పాటను రిలీజ్ చేశారు. సిద్ శ్రీరామ్ ఈ పాటను ఆలపించారు.పూర్ణదారి సాహిత్యం అందించారు.. ఈసాంగ్‌లో హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ పర్ఫెక్ట్‌గా వర్కవుట్ అయ్యింది.. అలాగే సిద్ శ్రీరామ్ హిట్ లిస్ట్‌లో మరో క్లాసిక్ మెలోడీ యాడ్ అయ్యింది.. ఈచిత్రానికి అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మక బ్యానర్ జిఎ2 పిక్చర్స్‌పై ధీరజ్ మొగిలినేని నిర్మించారు. విజయ్ ఎం సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రాన్ని నవంబర్ 4న విడుదల చేయనున్నారు.



## శివకార్తికేయన్ ప్రిన్స్ రిలీజ్ డేట్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న శివకార్తికేయన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ అనుదీప్ కెవి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న చిత్రం ప్రిన్స్.. అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. అక్టోబర్ 25 దీపావళితో లాంగ్ వీకెండ్‌ను ప్రిన్స్ క్యాష్ చేసుకోనుంది.. విజయ్ దేవరకొండ ఈసినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఒక



ఇండియన్ కుర్రాడికి, బ్రిటీష్ అమ్మాయి ప్రేమకథ, వారి ప్రేమథలోని సమస్యల హిలేరియస్‌గా ట్రైలర్ ప్రజెంట్ చేసింది. శివకార్తికేయన్, మారియా ర్యాబోషప్క ఇద్దరూ ఒక పాఠశాలలో పనిచేస్తుంటారు. శివకార్తికేయన్ తండ్రిగా సత్యరాజ్ ఒక సంఘ సంస్కర్త.. తను ప్రేమకి ఆమోదాన్ని తెలిపినప్పటికీ ప్రేమకథకు మరికొన్ని అడ్డంకులు ఉన్నాయి. అనుదీప్ కెవి విభిన్నమైన రోమ్-కామ్‌ను ఎంచుకుని , దాన్ని తన శైలిలో ప్రజెంట్ చేశారు. ట్రైలర్‌లో ప్రతి సన్నివేశంలో మంచి హాస్యం ఉంది. శివకార్తికేయన్ తన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. సత్యరాజ్ పాత్ర కూడ చాలా వినోదాన్ని పంచింది.. శివకార్తి కేయన్, మరియా ర్యాబోషప్కల జోడీ ఫ్రెష్‌గా ఉంది.. నారాయణదాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కూర్ రామ్మోహన్ సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి , సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు.

# ఉల్లిలో ఎన్నో సుగుణాలు..



ఇంట్లో ఏ కూరగాయలు ఉన్నా లేకున్నా ఉల్లిపాయలు మాత్రం తప్పకుండా ఉంటాయి. కూర, పప్పుచారు, ప్రతిదాంట్లో వేస్తాం మరి. పచ్చిపులుసు, ఆనియన్ దోశల ఘుమాయింపంతా ఉల్లిలోనే ఉందంటే కాదనగలరా? ఉల్లి వేయడం వల్లే గ్రేవీ వస్తుంది. అంతకు మించి కూరలకు రుచీ పరిమళం. పచ్చి ఉల్లిపాయలతో పచ్చడిచేసి తాలింపు పెడితే 'ఆహా ఏమి రుచీ' అనేస్తారంతా సర్వకాల సర్వావస్థల్లో దొరికే ఉల్లిపాయలో ఎన్ని సుగుణాలున్నాయో, ఎం మేలు చేస్తుందో చూడండి.

- ఉల్లిపాయలో విటమిన్లు, ఖనిజాలు, క్యాల్షియం, పీచు ఉన్నందున శరీరానికి పుష్టినిస్తుంది.
- . జుట్టుకు కండిషనర్‌గా ఉపయోగపడుతుంది. కురులు రాలకుండా నివారిస్తుంది. చుండ్రును తగ్గించడంలోనూ ఉపయోగపడుతుంది. అన్నిటి కంటే ముఖ్యమైంది. త్వరగా తెల్లజుట్టు రాకుండా అడ్డుకుంటుంది. ఇదెంత శుభవార్తో కదా? ఊపిరాడని పనులతో అలసిపోయే మనకి తలకు రంగువేసుకోవడం మరో భారమే మరి.
- ముఖం మీద ఏర్పడే మచ్చలు, కంటి కింద వచ్చే చారలు, పింపుల్స్ తగ్గుతాయి. చర్మం ముడతలు పడటం, పొడిబారడం లాంటి వృద్ధాప్య లక్షణాలను నివారించి ప్రకాశవంతం చేస్తుంది.
- రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకలు, దంతాలు దృఢమవుతాయి. శ్వాస ఇబ్బందులు తొలగుతాయి. తలనొప్పి, అధిక రక్తపోటు నోటిపూత.. లాంటి అనేక అనారోగ్యాలకు ఉల్లపాయ దివ్య ఔషధం. మెనోపాజ్ సమయంలతో వచ్చే సమస్యలను నివారిస్తుంది. ❑

# ఎంతో మంది వృద్ధులకు అమ్మ



**ప్రమీలమ్మా, పురుషోత్తం పెదనాన్న, కల్లూ బాబాయ్.. అక్కడున్న వంద మందినీ వరసలతో పలకరిస్తారామె. ఏ బంధమూ లేకపోయినా రక్తం పంచుకు పుట్టిన పిల్లల్నే మరిపించేలా వారికి ప్రేమను పంచుతారు. అమ్మ నాన్నల్నే భారంగా భావిస్తున్న పరిస్థితుల్లో ఎందరో వృద్ధుల్ని వీళ్లూ నా సొంత పిల్లలే అంటూ కంటికి రెప్పలా చూసుకుంటున్నారు మలినేని అరుణ. ఇదంతా ఎందుకు ఎలా చేస్తున్నారో తెలుసుకుందాం..**

మాది ఖమ్మం. పదో తరగతిలోనే పెళ్లి కావడంతో చదువు ఆపేశా. మావారు శ్యామసుందర్ ఆర్టీసీ కండక్టర్‌గా చేసేవారు. మాకిద్దరబ్బాయిలు.. శివకిశోర్, వంశీకృష్ణ. స్నేహితురాళ్లూ, బంధువుల అమ్మాయిలూ.. ఉద్యోగాల్లో, ఇతర బాధ్యతల్లో ఉండటం చూసి నాకూ సమాజానికి ఏదో ఒకటి చేయాలని ఉండేది. 1991లో ఖమ్మంలో ప్రియదర్శిని సేవా మండలి ఏర్పాటుచేసి రోడ్లపై కనిపించే దిక్కులేని వృద్ధులకు, అనాథలకు అన్నం పెట్టేదాన్ని. అప్పట్లో హెచ్ఐవి తీవ్రత ఎక్కువగా ఉండేది. దానిపైనా, పౌష్టికాహారం పైనా అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దాన్ని హైదరాబాద్ వచ్చినప్పుడల్లా రోడ్లపైన దిక్కూ మొక్కూ లేని వాళ్ల ఎక్కువగా కనిపించేవారు. వాళ్లనలా చూసినా, ఏమీ చేయలేని పరిస్థితి. మా వారితో హైదరాబాద్ వెళ్లి వృద్ధాశ్రమం ప్రారంభిస్తానంటే.. 'పిల్లల చదువులు పూర్తయ్యాక చేద్దామన్నారు. చిన్నబ్బాయి ఇంజినీరింగ్ అవ్వగానే, అంటే 2011 హైదరాబాద్‌లోని అమీన్‌పూర్‌లో 'ది నెస్ట్ హోమ్ ఫర్ ది ఏజ్డ్' స్థాపించా. మాది ఆర్థికంగా కలిగిన కుటుంమేమీకాదు. ఆయన జీతంతోనే ఇల్లుగడవాలి.అందులోనే మిగిల్చి సేవ కోసం కేటాయించేదాన్ని. కానీ ఆశ్రమమంటే చాలా ఖర్చు, ఉన్నతలో చేస్తుంటే.. ఎవరో ఒకరు తోడు వస్తారన్న ధైర్యంతో ముందడుగు వేశా. రోడ్లమీద దయనీయంగా కనిపించే వాల్లంతా అనాథలు కాదు. కొందరు అందరూ ఉన్నా అనాథలుగా బతుకు తున్నారు. మాకు ఎవరు కనిపించినా, అలానే ఎవరూ లేరని ఎవరైనా తీసుకొచ్చినా చేరదీసి వారికో కుటుంబ ఉందన్న ధైర్యం ఇస్తా. పలకరింపు వేళకు భోజనం, అవసరమైన వారికి వైద్యం ఇంతకంటే వారేమీ కోరుకోరు.

ఆశ్రమంలో ప్రస్తుతం 100 మంది ఉన్నారు. వారంతా 60–100 మధ్య వయస్కులు. వీళ్లలో ఒక్కొక్కరిదీ ఒక్కో దీన గాథ. అయినా గతాన్ని మర్చిపోయి ఉన్నన్నాళ్లూ హాయిగా, సంతోషంగా గడిపేలా చూసుకుంటా. అనాథాశ్రమం అంటే.. 24 గంటల పర్యవేక్షణ అవసరం. వారి గాయాలైతే కట్లు కట్టాలి. వేళ్లకు మందులు వేయాలి. సిబ్బంది లేనప్పుడు ఇవన్నీ మనమే చేయాలి. అందుకే రోజంతా ఆశ్రమంలోనే ఉంటా. మా ఇల్లు కూడా పక్కనే. ఏ కారణంతోనైనా నేను అందుబాటులో లేకపోతే అంతే బాధ్యతగా చూసుకునే వ్యక్తి కుటుంబంలో ఉండాలి. అందుకే పిల్లల్నీ చిన్నప్పట్నుంచీ నా కార్యక్రమాల్లో భాగం చేశా. కోడళ్లు నాగ మౌనిక, పద్మ తులసి మా ఇంట్లో అడుగు పెట్టే ముందే సేవా వారసులుగానూ ఉండాలన్న నియమం పెట్టా వారూ అర్థం చేసుకుని పెద్ద మనసుతో అంగీకరించారు. మా వారు ఖమ్మంలో ఉద్యోగం చేస్తుంటే మేమంతా ఆశ్రమంలో ఉండేవాళ్లం.

**ఇంట్లో అందరికీ పాజిటివ్...** కొవిడ్ సమయంలో మా వారూ హైదరాబాద్ వచ్చేశారు. ఇంట్లో అందరికీ కరోనా వచ్చింది. మేమంతా కోలుకున్నాం కానీ, ఆయన మాకు దూరమయ్యారు. ఎందరికో ధైర్యం చెబుతూ వచ్చిన నేను బాగా డీలా పడిపోయా



కుటుంబ ఆశ్రమ సభ్యులు ధైర్యం చెప్పి మామూలు మనిషినయ్యేలా చేశారు. అప్పుడు ఆశ్రమంలోనూ 15 మందికి పాజిటివ్ వచ్చింది. ఎవరికీ ప్రాణహాని లేకుండా కాపాడుకోగలిగాం. ప్రస్తుతం చిన్నబ్బాయి నాతోపాటు ఆశ్రమాన్ని చూసుకుంటున్నాడు. ఆశ్రమంలో ఇప్పటివరకూ 100 మందికి అంతిమ సంస్కారాలూ జరిపా. దీన్ని ప్రస్తుతం అద్దె ఇంట్లో నడుపుతున్నాం. నెలకు రూ.4–5 లక్షలు ఖర్చవుతుంది. వృద్ధుల సేవలో మాకెంతో సంతృప్తి ఉంటుంది. పిల్లలు ఎలా ఇబ్బంది పెట్టేవారో వాళ్లు చెబుతుంటే గుండె తరక్కు పోతుంది. కొందరైతే చివరి చూపులకీ రారు. ఎన్నో కష్టాలు పడి ప్రయోజకుల్ని చేసిన అమ్మానాన్నల్ని పిల్లలు ఎప్పటికీ మర్చిపోకూడదన్నదే ఈ తరానికి నా సూచన. ❑

# ఈ నైపుణ్యాలుంటే విజయం

**కెరియర్ ఎదుగుదలలో నిర్వహణా నైపుణ్యాలు.. చాలా కీలకం. ఇవి సాఫ్ట్‌స్కిల్స్‌లో భాగం సమయం, వనరుల్ని సమర్థంగా వినియోగిస్తూ ప్రయత్నం సఫలమయ్యేలా సాయపడతాయి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి ఇవి.**

**భౌతికపరమైన నిర్వహణ :** కంప్యూటర్‌లో సమాచారాన్నీ, డెస్క్‌లో ఫైల్స్‌ని ఒక పద్ధతిలో పెట్టుకుంటున్నారా అయితే ఈకు



ఈ నైపుణ్యం ఉన్నట్టే, దీనివల్ల అవసరమైనవి సకాలంలో సులభంగా పొందుతారు. దాని వల్ల సమయం వృథా కాదు.

**2. గోల్ సెట్టింగ్ :** ఏదైనా ఒక ఆచరణాత్మక లక్ష్యాన్ని, దాని సాధనకు గడువును నిర్దేశించుకోవడం. దాన్ని చేరేందుకు ఓ ప్రణాళికా వేసుకోవాలి. ఇది మిమ్మల్ని లక్ష్యం దిశగా ప్రేరణ కలిగించేలా, ఆ ప్రయాణాన్నీ అస్వాదించేలా ఉండాలి. దీని కోసం లక్ష్యాన్ని చిన్న చిన్న భాగాలుగా విడగొట్టి కాల పరిమితిని పెట్టుకుని చేయడమే మేలు. దీనివల్ల పనులు సకాలంలో పూర్తి కావడంతోపాటు, మీ సామర్థ్యం మెరగవుతుంది.

**3. ప్రాధాన్యత తెలియాలి:** ఆ వారానికి సంబంధించి మీ చేతిలో మూడు లక్ష్యాలు ఉన్నాయనుకుందాం. వాటిలో ఏది ముఖ్యమో, ఏది ముందు చేయాలో, దేనికి ఎక్కువ సమయం కేటాయించాలో.. ఇవన్నీ తెలుసుకుని ప్రాధాన్యం ఇవ్వాలి. చాలావరకూ లక్ష్యాల్ని స్వల్ప వ్యవధిలోనే పూర్తిచేయాల్సి ఉంటుంది. అలాంటప్పుడు ఈ నైపుణ్యం మిగతావారికంటే మిమ్మల్ని ముందుంచుతుంది.

**4. నిర్ణయ సామర్థ్యం :** ఒక పనిని ఏ విధంగా చేస్తే సకాలంలో, తక్కువ వనరులతో పూర్తి చేయగలమో అంచనా వేయగలరా? అయితే మీకు నిర్ణయ సామర్థ్యం ఉన్నట్టే. ఈ నైపుణ్యం ఉంటే పని టైమ్‌లో పూర్తికాలేదనీ, ఇంకో దారిలో వెళ్లాల్సిందనీ.. ఇలా చింతించాల్సిన అవసరం ఉండదు.

5. బృందంలో ఒకరిగా.. చాలావరకూ పనులు బృందంతో కలిసి చేయాల్సి ఉంటుంది. దీనికి భావవ్యక్తీకరణ నైపుణ్యాలతోపాటు వృత్తి నైపుణ్యాలూ అవసరం. అవసరమైతే బృందానికి అనధికారికంగా నాయకత్వం వహించాలి. నేను అమ్మాయిని, మిగిలిన అబ్బాయిలు ఏమనుకుంటారో అని సంకోచించవద్దు. అప్పుడే భవిష్యత్తులో నాయకులవ్వగలరు.

# గెలవాలా.. నేర్పించండి

**పిల్లలు అన్నింటా ముందుండాలి. ఎన్నో సాధించాలి అని కోరుకోని తల్లుండదు. మీరూ అంతేనా! అయితే అందుకు మన వంతుగా కొన్ని చేయాలంటున్నారు నిపుణులు. అవేంటంటే..**

**చేయన్వివ్వండి..** గారాబం కొద్దో, స్కూల్లో కష్టపడి పోయారనో ఇంట్లో పని చెప్పం. ఇక పెద్దవాళ్లు ఉంటే మనం ఇద్దామనుకున్నా వాళ్లు ఊరుకోరు. ఇది మంచి పద్ధతి కాదు. వారికి చిన్న చిన్న పనులు అప్పగించండి. జ్ఞాపక శక్తితోపాటు పనిలో వచ్చే అడ్డంకులు, వాటిని అధిగమించడం, పనిని విజయవంతంగా పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి నైపుణ్యాలు ఏర్పడతాయట. వాళ్ల సొంత పనులు, పెంపుడు జంతువుకు సంబంధించినవి అప్పగించినా సరే !

**మర్యాద నేర్పనండి..** ఎదగడానికీ మర్యాదకీ సంబంధమేంటీ అంటారా? సాయం పొందినప్పుడు థాంక్స్ చెప్పడం, ఎవరికైనా చేసినప్పుడు కృతజ్ఞతలు అందుకోవడం ఆనందాన్ని పెంచడమే కాదు ఒత్తిడినీ దూరంగా ఉంచుతాయట. ఎదుటి వారి పట్ల కృతజ్ఞతాభావం, బాధ్యతగా ఉండటం అనే లక్షణాలనూ పెంపొందిస్తాయి.

**భావోద్వేగాలు..** వీటినెలా నేర్పించడం?అంటే మన చేయడం ద్వారా ! పిల్లలూ పెద్దల ప్రపంచాల మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. వాళ్లు చేసే చిన్న తప్పులకూ త్వరగా స్పందించి కోప్పడటం.. మనమే తొందర పడ్డామని తెలిసినా చూసీచూడనట్లు వదిలేయడం. మన చాలా చిన్న అంశాలుగా కొట్టిపడేసేవే. కానీ అవి వాళ్లు నేర్చుకునే పాఠాలు.. సందర్భమేదైనా స్పందించే ముందు కొద్దిగా ఆలోచించండి. ఇది సమస్యపైనే కాదు.. తర్వాత ఏం చేయాలన్న దానిపై కొంత స్పష్టతకూ కారణమవు తుంది. మీరు దీన్ని అలవరచుకుంటే మిమ్మల్ని చూసి వాళ్లూ ఆలోచించి నిర్ణయం తీసుకోడం, దుటివారి కోణంలో ఆలోచించడం వంటి లక్షణాలను అలవరచుకుంటారు.



**వీడియో గేమ్స్..** మారాం చేయకుండా ఉంటరనో, ఏడుస్తున్నారనో ఫోన్ చేతిలో పెడుతుంటాం కదా! కార్టూన్‌లకు బదులు వీడియో గేమ్‌లు ఆడేలా ప్రోత్సహించండి. పిల్లల ఐక్యూ పెరగడంలో ఇది సాయపడతాయని యూరప్‌కు చెందిన ఓ సంస్థ అధ్యయనం చెబుతోంది.

**ఎంచుకోనివ్వండి...** మనికి నచ్చింది వాళ్ల సాధించాలనుకోవడం అత్యాశే. వాళ్లకేం కావాలో దాన్ని చేయనివ్వండి. ఆనందంతో ఉరకలు వేస్తూ చేసేస్తారు. విజయానికి అసలు రహస్యమూ అదే! కొత్తగా ఏదైనా ప్రయత్నిస్తామన్నా, చేస్తామన్నా అంగీకరించండి. దాని వల్ల అనుభవం, ఆత్మవిశ్వాసం వస్తాయి. ఇవి వాళ్లకు సాయపడేవే . ❑

# సేవ చేయండి..

**సంఘసేవ చిన్నదో, పెద్దదో** చేయాలంటారు స్వామి వారు. సేతునిర్మాణంలో శ్రీరామునకు ఉడుత చేసిన తనవంతు సాయం చేసిన విషయాన్ని గుర్తుచేసి దీని సేవ వల్ల రామునకేమైనా కలిసి వచ్చిందా? కానీ అది లాభం పొందింది. రాముని దయకు పాత్రమైంది అతని స్వర్శ సుఖాన్ని పొందింది. ఈ ఉడుత మాదిరిగా ఇద్దరు చేసిన ఉపకారం గుర్తుకు వస్తోంది. 1944లో కంచి కామాక్షి ఆలయానికి కుంభాభిషేకం జరిగినపుడు ఒక చిన్న కొట్టుగల ఆసామి ఒక్క రూపాయి పంపి ఇంతకంటె ఈయలేక పోతున్నాని ఒక సుదీర్ఘమైన లేఖ వ్రాసాడు. అట్లాగే 1962లో భారతగ్రామ కళా విద్యుత్ సదస్సు ఇలయత్రం గుడిలో జరిగినప్పుడు ఒక ఆస్వామి మద్రాసు నుండి ఐదు రూపాయలు పంపి పెద్ద మొత్తాలతో పాటు దీనిని స్వీకరించండి అని అర్ధించాడు. పెద్ద మొత్తాలను మరిచి పోయాను కాని పై ఇద్దరూ గుర్తున్నారు. ఈనాడు మానవసేవయే మాధవసేవయని గొంతుచించుకుం టున్నాం. భగవత్ సంబంధాన్ని త్రుంచి వేస్తున్నాం. లక్ష్యాలు పూర్తిగా నెరవేరుతున్నాయా? మానవసేవయే మాధవసేవయని చెప్పిన తిరుమూలర్ ముదుస్వామిని అర్చించి గోవులకు గ్రాసం, బీదలకు అన్నదాని చేయాలన్నాడు. ఇవేమీ చేయలేకపోతే చల్లని మాటలైనా మాట్లాడమన్నాడు. కనుక భగవత్సే వను ప్రక్కన పెట్టి మానవసేవలేదు. అవి రెండూ ఏకకాలంలో జరగాలి. మనమతాన్ని ఏదో కంచె అడ్డంగా పెట్టి రక్షించుకోనవ సరం లేదు. ఇది ఒక పెద్ద మైదానం వంటిది. దానిని మహాత్ములు రక్షిస్తారనే నమ్మకం కలిగియుండండి. చేయవలసింది అందర్నీ కలుపుకుని సేవచేయటమే మనలో నిర్లక్ష్యం, నిర్ణయత్వాన్ని తరుమగలిగితే ఇతరులు వచ్చి మన మతాన్ని మరాలనే చింతరాదు మతాన్ని మారుస్తున్నారని ఇతరులను నిందించకండి.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# మెడపై నెక్లెస్‌లా..

ఎక్కువగా ఫోన్ వాడేవాళ్లు..



మ్యూజిక్ ప్రియులు ఆలోచించేది రెండే రెండు. ఇయర్ ఫోన్ ఏది మంచిది ఏ హెడ్‌సెట్ వాడొచ్చు? అందుకే ఇవి.. బడ్జెట్‌లో మెడపై నెక్లెస్‌లా వాలిపోయి చెవుల్లో చక్కగా బదిగిపోతాయి. హెచ్‌డి క్వాలిటీతో.. ఫోన్ మాట్లాడటంతో పాటు హెచ్‌డి స్టీరియో క్వాలిటీతో మ్యూజిక్ వినొచ్చు. తక్కువ బరువుతో మెడకు చుట్టుకుని ట్రెండీగా కనిపిస్తుంది. వినసొంపైన బాస్, ట్రిబుల్ దీంట్లో ప్రత్యేకం. బిల్ట్‌ఇన్‌గా ఏర్పాటు చేసిన మైక్‌తో మీరు మాటలు అవతలి కాలర్‌కి స్పష్టంగా వినిపిస్తాయి. బ్లూటూత్‌తో ఫోన్‌కి కనెక్టుచేసి 30 అడుగులు పరిధిలో వాడుకో వచ్చు. ఒక్కసారి చార్జ్‌చేస్తే 10 గంటలు పనిచేస్తుంది. ఒకేసారి రెండు ఫోన్‌లకు ఇయర్‌ఫోన్‌ని అనుసంధానం చేయొచ్చు (డ్యుయల్ పెయిరింగ్). అవసరం లేనప్పుడు ఇయర్‌ఫోన్‌లు లోపల ఉన్న అయస్కాంతంతోరెండు అతుక్కుంటాయి. దీంతో మెడపై ఎలాంటి అసౌకర్యం కలగదు. ఒకే ఒక్క బటన్‌ని నొక్కితే చాలా. ఫోన్‌తో జతకట్టేస్తుంది. ❑

## చెలి చిట్కా



చేపలని నూనెలో వేయిసు ంటే అందులో కొద్దిగా పసుపు వేయండి. నూనె చిటపటలాడుతూ చేతి మీద పడకుండా ఉంటుంది.

# పుదీనా పొడి

**కావలసిన పదార్థాలు :** పుదీనా ఆకులు -1 కప్పు, శనగపప్పు-అరకప్పు, మినపప్పు-పావు కప్పు, ఎండు కొబ్బరి తురుము-పావు కప్పు, ఎండుమిర్చి-8, ఉప్పు-రుచికి తగినంత, బెల్లం తురుము-1 టీ స్పూను, చింతపండు -1 రెబ్బ,



**తయారుచేసే విధానం :** పుదీనా ఆకులు, శనగపప్పు, మినపప్పులను విడివిడిగా దోరగా వేగించి పక్కనుంచాలి. ఎండుకొబ్బరి తరుమును 1 నిమిషం వేగించి తీసెయ్యాలి. ఒక స్పూను నూనెలో ఎండుమిర్చి మాడకుండా వేగించాలి. అన్ని పదార్థాలు చల్లారిన తర్వాత ముందుగా పప్పులు బరకగా పొడిచేసుకోవాలి. తర్వాత ఎండుమిర్చి, పుదీనా, ఎండుకొబ్బరి, చింతపండు పొడి చేసి, అన్నీ కలిపి తగినంత ఉప్పు, బెల్లంతో మరోసారి తిప్పాలి. ఈ పొడి వేడి వేడి అన్నంతో బాగుంటుంది. ❑

# మెరిసే చెక్కిళ్ల కోసం

**బీట్‌రూట్‌తో...** బీట్‌రూట్‌ను చిన్నగా తరిగి దాని నుంచి రసం తీసుకోవాలి. అందులో కొద్ది గ్లిజరిన్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకి అప్లై చేసుకోవాలి. తర్వాత మృదువుగా మర్దన చేసుకుంటూ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం సహజసిద్ధంగా మంచి రంగుని సంతరించుకొంటుంది. అలాగే చెక్కిళ్లు కూడా గులాబీలా మెరుస్తాయి.

**అరటితో..** బీడా పండిన అరటిపండు ఒకటి తీసుకుఇ మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసుకుని పూర్తిగా ఆరేవరకు ఉంచుకోవాలి. తర్వాత కాస్త గోరువెచ్చగా ఉన్న నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అరటిపండు చర్మానికి సహజసిద్ధమైన మెరుపును అందిస్తుంది.

**నిమ్మ, కీరాదోస రసంతో...** నిమ్మరసం, కీరాదోస రసం కొద్దికొద్దిగా తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా తేనె,పాలు కూడా కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకుంటే చెక్కిళ్లు కెంపుల్లా మెరుస్తాయి.



**ఫ్రూట్ ప్యాక్స్‌తో...** సాధారణంగా ఫేషియల్ చేసుకొన్నప్పుడు లేదా చర్మం ప్రకాశించడానికి వివిధ ఫేస్‌ప్యాక్స్ వేసుకొంటూ ఉంటారు. అయితే ఇందుకు ఉపయోగించే ఫ్రూట్‌ప్యాక్స్‌లో ఎరుపు రంగులో ఉన్న పండ్లను ఎక్కువగా ఉపయోగిస్తే చెక్కిళ్లను సహజసిద్ధంగా ఎరుపెక్కించవచ్చు.

**టొమాటోలతో..** టొమాటోల సహజసిద్ధంగా చర్మాన్ని ప్రకాశింప జేయడంలో ముందుంటాయి. ఈ క్రమంలో బుగ్గలు కూడా ఎర్రగా మారేలా చేయడంలో ఇవి బాగా ఉపకరిస్తాయి. దీనికోసం 2 టొమాటోలు తీసుకుని గుజ్జులా చేసి రసం తీసుకోవాలి. ఇందులో కొద్దిగా నీళ్లు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల తప్పకుండా మంచి ఫలితం కనిపించే అవకాశాలుంటాయి.

**ఈ జాగ్రత్తలు కూడా..** ● రోజూ రెండు నుంచి మూడు లీటర్ల నీరు తప్పకుండా తాగాలి. దీనివల్ల శరీరంలో పేరుకుపోయిన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. అలాగే చర్మంలో తేమని అధిక సమయం నిలిపిఉంచుతాయి. ● శరీరంలో ప్రతి భాగానికి రక్తప్రసరణ సక్రమంగా సాగడానికి ఉపకరించే వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయాలి. ●. తీసుకొనే ఆహారంలో కెరోటిన్స్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా మొలకలు వంటి పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. పాల ఉత్పత్తులు కూడా ఆహారంలో తప్పనిసరిగా చేర్చుకోవాలి. ● అప్పుడప్పుడు చెక్కిళ్లపై చేతివేళ్లతో సున్నితంగా వృత్తాకారంలో మృదువుగా మర్దన చేసుకోవాలి. ❑



## సూపర్ ఫామ్‌తో చెలరేగిన శ్రేయస్ అయ్యర్

**రాంచి:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ విజయానికి కీలకంగా మారిన శ్రేయస్ అయ్యర్ ఇటీవలి కాలంలో మంచి ఫామ్‌లోకి వచ్చాడు. ఈ మ్యాచ్‌లో ఇషాన్‌కిషన్ 93, శ్రేయస్ అయ్యర్ 113పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. వీరిద్దరే కీలకంగా మారారు. తొలివన్డేలో కూడా అయ్యర్ అర్ధసెంచరీ బాదేసాడు. అయ్యర్ స్ట్రైక్‌రేట్ పడిపోకుండా మరీ చెలరేగాడు. సెంచరీ చేయడం ద్వారా వన్డేల్లో నాలుగోస్థానంలో బ్యాటింగ్‌కు దిగి దక్షిణాఫ్రికాపై సెంచరీ బాదిన తొలి భారత బ్యాటర్‌గా శ్రేయస్ రికార్డుసాధించాడు. ఇటీవలికాలంలో అయ్యర్ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. వన్డే ఫార్మాట్‌లో ఆరు ఇన్నింగ్స్‌లో అయ్యర్ నాలుగు అర్ధసెంచరీలు, ఓసెంచరీ బాదాడు. చివరి ఆరువన్డే ఇన్నింగ్స్‌లో అయ్యర్ స్కోర్లు పెంచి రాణించాడు. భీకరఫామ్‌లో ఉన్నాడని తెలుస్తోంది. ఈ ఏడాది వన్డేల్లో ఆతడి సగటు 57.25. ఇప్పటివరకూ 32 వన్డేలు ఆడిన శ్రేయస్ అయ్యర్‌కు ఇది రెండోసెంచరీ. తొలిశతకాన్ని ఆతడు న్యూజిలాండ్‌పై నమోదుచేసాడు. రెండో మ్యాచ్‌లో అయ్యర్ 98 పరుగులవద్ద ఉండగా బౌలింగ్‌కు దిగిన రబాడ నోబాల్‌వేయడం కలిసివచ్చింది. ఫ్రీహిట్‌గా వచ్చినమరుసటి బంతిని రబాడా షార్ట్‌బాల్ వేస్తాడని ముందే ఊహించిన అయ్యర్ ఫోర్‌కొట్టి సెంచరీ పూర్తిచేసాడు. రెండో వన్డేలో అద్భుతంగా బ్యాటింగ్‌చేసిన అయ్యర్‌పై మాజీ క్రికెటర్లు, నెటిజన్లు ప్రశంసలు గుప్పిస్తున్నారు. వన్డే వరల్డ్‌కప్‌కోసం ఎంపికచేసే జట్టులో తొలి ఆటగాడు శ్రేయస్ అంటున్నారు.

## రొనాల్డో అరుదైన రికార్డ్!

**లండన్:** పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్, ఆల్‌టైమ్‌గ్రేట్ క్రిస్టియానో రొనాల్డో చరిత్ర సృష్టించాడు. ఇంగ్లీష్ ప్రీమియర్‌లీగ్‌లోభాగంగా ఎవర్టన్‌తోజరిగిన మ్యాచ్‌లో గోల్‌చేయడంద్వారా ఫుట్‌బాల్‌చరిత్రలో 700 గోల్స్ క్లబ్‌లో చేరిన తొలి ఆటగాడిగా రికార్డుసాధించాడు. అంతర్జాతీయ స్థాయిలోను అత్యధిక గోల్స్ 117 సాధించిన ఫుట్‌బాలర్‌గా కొనసాగుతున్నరొనాల్డో ఫుట్‌బాల్‌సామ్రాజ్యాన్ని మకుటంలేని మహారాజుగా ఏలుతున్నాడు. ఇప్పటివరకూ ఓవరాల్‌గా క్లబ్‌గోల్స్, ప్లస్ అంతర్జాతీయ గోల్స్ 817 గోల్స్‌సాధించిన రొనాల్డో భవిష్యత్తు తరాల్లో ఎవరికీ అందనంత ఎత్తులోనిలిచాడు. ఓవరాల్‌గా అత్యధికగోల్స్ సాధించిన ఆటగాళ్ల జాబితాలో రొనాల్డో తర్వాత అర్జంటీనా స్టార్ ఆటగాడు లియోనల్‌మెస్సీ ఉన్నాడు. మెస్సీ ఇప్పటివరకూ క్లబ్స్ స్థాయిలో 691 గోల్స్, 90 అంతర్జాతీయ గోల్స్ కొట్టాడు. ఓవరాల్‌గా చూస్తే మెస్సీ రొనాల్డోకంటే 36 గోల్స్ వెనుకబడి ఉన్నాడు. సోషల్‌మీడియా వేదికగా క్రిస్టియానో రొనాల్డోకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. క్లబ్‌స్థాయి ఫుట్‌బాల్‌లో రొనాల్డో 700 గోల్స్‌చేసిన తొలి ఆటగాడు అయితే యువీ 700 గోల్స్ క్లబ్‌లోకి స్వాగతం అంటూ తన ట్వీట్‌లోపేర్కొన్నాడు.

**వాణిజ్యం**

## అదానీ చేతికి జై ప్రకాష్ సిమెంట్ !



**ముంబై, అక్టోబరు 10:** బిలియనీర్, ప్రపంచ మూడో అతిపెద్ద కుబేరుడు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ మరో సిమెంట్ కంపెనీని కొనుగోలు చేసినట్లు సమాచారం. సిమెంట్ పరిశ్రమలో తమ ఆదిపత్యాన్ని చాటుకునేలా తాజా డీల్ చేసు కున్నారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అప్పుల భారం తో ఉన్న జైప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ సిమెంట్ యూనిట్‌ను కొనుగోలుకు ఎడ్వాన్స్‌డ్ చర్చలు జరుపుతోం ది. ఈ డీల్ విలువ దాదాపు రూ.5వేల కోట్లుగా పలు నివేదికల ద్వారా తెలుస్తోంది. ఈ డీల్ చర్చలు సక్సెస్ అయితే త్వరలోనే ఒక అధికారిక ప్రకటన వెలువడనుందని భావిస్తున్నారు. రుణ సంక్షోభంలో ఉన్న జైప్రకాష్ అసోసియేట్స్ అను బంధ సంస్థ జైప్రకాష్ సిమెంట్ గ్రౌండింగ్ ప్లాంట్ ఇతర ఆస్తులను కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. సోమ వారం నాటి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో బోర్డు రుణాన్ని తగ్గిం చుకునే క్రమంలో సిమెంట్ వ్యాపారాన్ని విక్రయించాలని భావిస్తున్నట్లు జైప్రకాష్ అసోసియేట్స్ వెల్లడించిం ది. జై ప్రకాష్ పవర్ వెంచర్స్ సిమెంట్ గ్రైండింగ్ ప్లాంట్, అలాగే ఇతర నాన్-కోర్ ఆస్తులను విక్రయానికి, కొనుగోలుదారులను అన్వేషిస్తోందని ప్రకటించడం ఈ వార్తలు బలాన్నిస్తోంది. అయితే తాజా నివేదికలపై వ్యాఖ్యానించేందుకు అదానీ గ్రూప్, జైప్రకాష్ అసోసియేట్స్ ప్రతినిధులు అందుబాటులో లేరు. సిమెంట్ వ్యాపారంపై దృష్టిపెట్టిన అదానీ గ్రూపు మేలో స్విట్జర్లాండ్‌కు చెందిన హోల్సిమ్ లిమిటెడ్ నుంచి అంబు జా సిమెంట్స్ లిమిటెడ్, ఎసిసి లిమిటెడ్‌లను కొను గోలుచేసిన తర్వాత యేటా 67.5 మిలియన్ టన్నుల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంతో దాదా పు భారతదేశంలో రెండవ అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తిదారుగా అవతరించింది.

## ఐపిఓకు 10 కంపెనీలు రెడీ

**ముంబై, అక్టోబరు 10:** పండుగ సీజన్ లో ఐపిఒల జోరు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. దాదాపు 10 సంస్థలు పబ్లిక్ ఇష్యూకు సిద్ధంగా ఉన్నాయి. ఇవన్నీ వచ్చే 4-6 వారాల్లో తమ ఐపిఒలను ప్రారం భించే అవకాశంఉంది. ఫైవ్-స్టార్ బిజినెస్ ఫైనాన్స్, ప్రిస్టైన్ లాజిస్టిక్స్, ల్యాండ్‌మార్క్ కార్స్ సెంకో గోల్డ్, డిసిఎక్స్ సిస్టమ్స్, కేన్స్ టెక్నాలజీ, యూనీపార్ట్స్ ఇండియా త్వరలో ఐపిఒకి రానున్న కంపెనీల జాబితాలో ఉన్నాయి. అయితే కొన్ని మాత్రం మార్కెట్‌లో ప్రతికూల వాతావరణం ఏర్పడితే వెనక్కి తగ్గే అవకాశం ఉందని పలువురు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాం కర్లు తెలిపారు. 2021లో రికార్డుస్థాయిలో కంపెనీలు ఐపిఒ కి వచ్చిన విషయం విదితమే. పెద్ద ఎత్తున నిధులను సమీకరించాయి కూడా. కానీ 2022లో పరిస్థితులు మారిపోయాయి. ఈక్విటీ మార్కెట్లలోని తీవ్ర ఒడుదుడుకులు, ద్రవ్యోల్బణం, ఆర్థికమాంద్యం వంటి అంశాలు ప్రతికూలంగా మారాయి. సెప్టెంబరు త్రైమాసి కంలోనైతే ఐపిఒల ద్వారా కేవ లం రూ.2,965 కోట్ల సమీకరణ మాత్రమే జరిగింది. కరోనా ప్రభావం తీవ్రంగా ఉన్న 2020 జులై త్రైమాసికం తర్వాత ఇదే అత్యల్పం.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 219 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

## వార్మప్‌మ్యాచ్‌తో టీమిండియా టి20 బోణీ

### 13 పరుగుల తేడాతో వెస్టర్న్ ఆస్ట్రేలియాపై గెలుపు





**పెర్త్:** టి20 ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియాకు చేరిన టీమిండియా విజయంతోనే తన పర్యటన షురూచేసింది. మెగాటోర్నీకోసం పెర్త్‌వేదికగా సిద్ధం అవుతున్న రోహిత్ సేన వెస్టర్న్ ఆస్ట్రేలియాతోజరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో దుమ్మురేపింది. సమిష్టిగా రాణించి ఈ వామప్‌మ్యాచ్‌లో 13 పరుగులతో గెలిచింది. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ తన జోరును కొనసాగించగా బౌలింగ్‌లో అర్ష్‌దీప్‌సింగ్, భువనేశ్వర్‌కుమార్ సత్తాచాటారు. ఈమ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లకు 158 పరుగులుచేసింది. సూర్యకుమార్‌యాదవ్ 35 బంతుల్లో 52 పరుగులుచేసి అర్ధసెంచరీచేస్తే దీపక్‌హుడా 14 బంతుల్లో 22, దినేశ్‌కార్తీక్ 19 పరుగులతో నాటౌట్‌గా నిలిచి రాణించాడు. కోహ్లీ ఈమ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. తర్వాత వెస్టర్న్ ఆస్ట్రేలియా ఎలెవన్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 145 పరుగులుమాత్రమేచేసి ఓటమి చెందింది. జట్టులో సామ్ ఫాన్నింగ్ 59 అర్ధసెంచరీతో చెలరేగాడు. ఇక భారత బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ 3/6తో సత్తాచాటాడు. యుజ్వేంద్రచాహల్ 15పరుగులిచ్చి రెండువికెట్లు, భువీ 26 పరుగులిచ్చి రెండు వికెట్లతో సత్తా చాటారు. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు ఉన్న బౌలర్లు రాణించడం సహకరించింది. బలహీనంగా ఉన్న భారత జట్టు బౌలింగ్ విభాగానికి ఈ మ్యాచ్ ఎంతో విశ్వాసం పెంచింది.

రోహిత్‌మూడు పరుగులకే ఔట్ కాగా హార్ధిక్‌పాండ్యా 20 బంతుల్లో 27 పరుగులుచేసి పర్వాలేనిపించాడు. కోహ్లీతోపాటు రాహుల్‌కూడా ఈమ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. రిషబ్‌పంత్ తొమ్మిదిపరుగులుచేసి ఓపెనర్‌గా వచ్చాడు. వెస్టర్న్ ఆసీస్ బైలర్లలో జాసన్ బెహ్రెండార్ఫ్, మాత్యూకెల్లీ, ఆండ్రూటై వికెట్లు తీసారు. ఇదే జట్టుతో భారత్‌మరో వామప్ మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్ అనంతరం న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ప్రధానజట్లతో భారత్ రెండు వార్మప్‌మ్యాచలు ఆడుతుంది. ఈనెల 23న పాకిస్థాన్‌తోజరిగే తొలిమ్యాచ్‌తో రోహిత్‌సేన తమ ప్రపంచకప్ యాత్రను షురూచేస్తుంది.



## థాయిలాండ్‌పై భారత్ జట్టు విజయం

### ఆసియా కప్‌లో టీమిండియా మహిళలజట్టు జైత్రయాత్ర

**సిల్‌హైటి,(బంగ్లాదేశ్):** మహిళల ఆసియాకప్‌టోర్నీలో గ్రూప్‌దశను భారత్ ఎంతోఘనంగా ముగించింది. థాయిలాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో భారత మహిళాజట్టు విజయం సాధించింది. దీనితో సెమిఫైనల్‌కు చేరింది. సోమవారం థాయిలాండ్‌తోజరిగిన చివరి లీగ్‌మ్యాచ్‌లో ఆజట్టును స్మృతిసేన 37 పరుగులకే కూల్చివేసింది. ఆ తర్వాత ఆరుఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఘనవిజయంతో గ్రూప్‌దశను ముగించింది. ప్రస్తుతం భారత్ 10 పాయింట్లతో అగ్రస్థానంలోకొనసాగుతోంది. నేటిమ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ స్మృతి మంధాన బౌలింగ్‌ను ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన థాయిలాండ్ జట్టును భారత బౌలర్లు బెంబేలెత్తించారు. మూడో ఓవర్‌లోనే థాయ్‌ఓపెనర్ చాంథమ్‌ను దీప్తిశర్మ దెబ్బకొట్టింది. తర్వాత వికెట్ల పతనం కొనసాగింది. భారత బౌలర్లను ఎదుర్కొని థాయ్‌బ్యాటర్లు పరుగులు తీయలేకపోయారు. 16 ఓవర్లలో కేవలం 37 పరుగులుమాత్రమే చేసి ఆలౌట్ అయింది. జట్టులో నన్నపట్ కోంచారో యెంక్రై(12)దే అత్యధిక స్కోరు. మిగతా వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. స్నేహ్‌రాణా మూడు, దీప్తిశర్మ రెండు, రాజేశ్వరి గైక్వాడ్‌రెండు, మేఘనాసింగ్ ఒక వికెట్‌తీసారు. తర్వాత ఛేదనకు దిగిన భారత జట్టు కేవలం ఆరుఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. యువ ఓపెనర్ షెఫాలీవర్మ ఎనిమిదిపరుగులకే ఔట్ అయినా సబ్బినేని మేఘన 20, పూజ12 అలవోకగా పనిపూర్తిచేసారు. తొమ్మిది వికెట్ల తేడాతో స్మృతిసేన విజయం సాధించింది. స్నేహ్‌రాణా ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. గ్రూప్దశలో భారత్‌కు ఇది ఐదో విజయం. ఒక్కపాకిస్థాన్‌మినహా ఆడిన అన్ని మ్యాచ్‌ల్లో నెగ్గి పాయింట్ల పట్టికలోమొదటిస్థానంలో ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.